ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

శుక్రవారం | 19-04- 2024 | సంపుటి: 15 , సంచిక: 17, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada



## లోక్‌సభ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో

# రాజకీయ గందరగోళం

- 104 సీట్లున్న బీఆర్ఎస్‌ను పడగొట్టేందుకు ప్రయత్నం..!
-64 సీట్లున్న కాంగ్రెస్‌ను బీజేపీ బతకనిస్తుందా..?
- ఉద్యమ కాలం నాటి కేసీఆర్‌ను మళ్లీ చూస్తారు..
-పోస్టు కార్డు ఉద్యమం ఉధృతం చేయాలి..
-22 నుంచి రోడ్డు షోలు..
-భారాస అధినేత కేసీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 18(ప్రజాకలం ప్రతినిధి):

కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత బాగా ఉందని భారాస అధినేత కేసీఆర్ అన్నారు. తెలంగాణభవన్‌లో పార్టీ లోక్‌సభ అభ్యర్థులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నాయకులతో ఆయన సమావేశమయ్యారు. కాంగ్రెస్ నేతలు కొందరు తనతో టచ్‌లో ఉన్నారని, అక్కడ అంతా భాజపా పెత్తనమే నడుస్తోందని వారు చెప్పారని కేసీఆర్ వ్యాఖ్యానించారు. ''కాంగ్రెస్‌లోకి వెళ్లిన నేతలు బాధపడుతున్నారు. గతంలో 104 మంది ఎమ్మెల్యేలున్న మన ప్రభుత్వాన్ని కూల్చేందుకే భాజపా ప్రయత్నించింది.. 64 మంది ఎమ్మెల్యేలున్న కాంగ్రెస్‌ను వదిలిపెడుతుందా? లోక్‌సభ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో రాజకీయంగా గందరగోళం తలెత్తుతుంది. ఏం జరిగినా మనకే మేలు. రాష్ట్రంలో భవిష్యత్ భారాసదే" అని కేసీఆర్ అన్నారు. '' కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత ప్రారంభమైంది. రానున్న రోజులు మనవే. కాంగ్రెస్ ప్రభుత్వంలో టీమ్ వర్క్ లేదు.. స్థిరత్వం లేదు. ఉద్యమకాలం నాటి కేసీఆర్‌ను మళ్లీ చూస్తారు. కవితపై ఎలాంటి కేసూ లేదు.. అయినా.. కక్ష కట్టి అరెస్టు చేశారు. భాజపా సీనియర్‌నేత బీఎల్ సంతోష్‌కు నోటీసులు పంపాం. ఆ పార్టీ కేంద్ర కార్యాలయానికి రాష్ట్ర పోలీసులు వెళ్లారు. అందుకే మనపై కక్ష పెంచుకున్నారు. ఇసుక కుంగడం వల్లే మేడిగడ్డ ఆనకట్ట వద్ద సమస్య తలెత్తింది. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు చేసే పరిస్థితిలో మిల్లర్లు లేరు. అన్నింటా ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం మాట అధికారులు వినడం లేదు. కాంగ్రెస్‌ను నమ్మడం లేదని అసదుద్దీన్ ఓవైసీ చెప్పారు" అని కేసీఆర్ తెలిపారు.

తరువాయి 2వ పేజీలో...



3లో

పంద్రాగస్టులోపు రూ.2 లక్షల రుణమాఫీ

# పెద్ద బోగస్

## మాదిగలకు రెండు పార్లమెంట్ స్థానాలు కేటాయించాలి

- మోత్కుపల్లి నర్సింలు.

హైదరాబాద్, ఏప్రిల్ 18(ప్రజాకలం):

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మాదిగలకు రెండు పార్లమెంట్ స్థానాలు కేటాయించాలని కోరుతూ మోత్కుపల్లి నర్సింలు మాజీ మంత్రివర్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాదిగల భారతీయ రాజకీయ నేత మాదిగల ముద్దుబిడ్డ బడుగు బలహీన వర్గాల నిరుపేదల పెన్నిధి మన మోత్కుపల్లి నర్సింలు కి నిరసన దీక్షకు మద్దతుగా ఎం ఆర్ పీ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్ మాదిగ బోడుప్పల్ మున్సిపల్ ఎం ఆర్ పీ ఎస్ తెలుపడం జరిగింది.



## మోదీ ఫోటోతో

# ఓట్లు అడగాలె

## 50 కోట్లు ఇచ్చినందుకే శరత్ కు బెయిల్

### రాముడిపై వ్యాఖ్యలను నిరూపిస్తే సజీవ దహనానికి సిద్ధం

### ఐదేళ్లు కాంగ్రెస్‌దే అధికారం: మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్, ఏప్రిల్ 18 (ప్రజాకలం ప్రతినిధి):

ఎన్నికల్లో రాముని ఫోటోతో కాకుండ మోదీ ఫోటోతో ఓట్లు అడగాలని బీజేపీ నేతలకు మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు. కరీంనగర్ లో ఎస్ఆర్ఆర్ డిగ్రీ కాలేజ్ లో మార్నింగ్ వాకర్స్?ని కలిసి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీజేపీకి యాభై కోట్లు ఇచ్చినందుకే లిక్కర్ స్కాంలో అరెస్టయిన అరబిందో డైరెక్టర్ శరత్ చంద్రారెడ్డికి బెయిల్ మంజూరైందని విమర్శించారు. ఐదేళ్లలో బీజేపీ, బీఆర్ఎస్ ఎంపీలు ఏమి చేశారో చెప్పాలని ప్రశ్నించారు. మెజారిటీ సీట్లలో తమదే గెలుపు అని ధీమా వ్యక్తం చేశారు. బాండ్ల విషయంలో బీజేపీ సమర్థించుకుంటున్న తీరు గర్హనీయమన్నారు. అవినీతి డబ్బు పార్టీలకు వస్తే అది నీతివంతంగా మారిపోతుందా అని ప్రశ్నించారు. కరీంనగర్‌లో కాంగ్రెస్ గెలుపు ఖాయమన్నారు. తెలంగాణ ప్రయోజనాలకు బీజేపీ సహకరించలేదన్నారు. తెలంగాణకు బీజేపీ ఏం ఇచ్చిందో చెప్పాలని మంత్రి పొన్నం ప్రశ్నించారు. ప్రసాదం స్కీం కింద వేములవాడ, కొండగట్టుకు ఒక్క రూపాయి అయినా తీసుకు వచ్చారా

తరువాయి 2వ పేజీలో...



7లో

## పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని

# పాతాళానికి తొక్కాలి..

## భూ బకాసురుడు ఆరూరి రమేష్

- రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిన విషయం మర్చిపోతారా..
- బిజెపి గత పది సంవత్సరాలలో వరంగల్ కు ఏం చేసిందో చెప్పాలి..
- వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య

## కేజ్రీవాల్ హత్యకు

# కుట్ర..

- ఆప్ తీవ్ర ఆరోపణలు



2లో

## యుద్ధం గెలిచేందుకు యువతకు

# ఆయుధమవ్వాలి

## నిజామాబాద్ గడ్డ పై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

- కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి, ప్రత్యర్థి పార్టీ వైఫల్యాలు ఎండగట్టాలి
- యువతకు దిశా నిర్దేశం చేసిన నిజామాబాద్ ఎంపి అభ్యర్థి జీవన్ రెడ్డి

జగిత్యాల ఏప్రిల్ 18( ప్రజాకలం జిల్లా ప్రతినిధి):

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో జగిత్యాల నియోజవర్గం లోని యువకులతో నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి తాటి పర్తి జీవన్ రెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియా ద్వారా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు మరింత ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు బీర్ పూర్, రాయికల్, జగిత్యాల ఫిల్టర్ బెడ్ పునర్నిర్మాణం కోసం రు.15 కోట్లు నిధులు కేటాయించామని, ఊరూరా రోడ్లు వేయించానని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, గృహ అవసరాలకు 200 యూనిట్ల వరకు

2లో



## మాతమ్మ గుడి కూల్చేసిన

# భూమాఫియాలు...?


- నకిలీ పత్రాలు సృష్టించి రిజిస్ట్రేషన్
- సుఫారీ గ్యాంగ్ తో బెదిరింపులు
- కదిలిన జిల్లా గౌడ సంఘాలు



మెదక్ ఏప్రిల్ 18(ప్రజాకలం ప్రతినిధి)

భూమాఫియాల ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. నకిలీ పత్రాలు సృష్టించి ఒకే సర్వే నెంబర్ ను డబ్బుల్ రిజిస్ట్రేషన్ చేయించుకున్న రియల్ వ్యాపారులు. మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం లోని వెంకట్రావ్ పేట కోట ఘోడ పక్కనే ఉన్న పట్టా సర్వేనెంబర్ 338లో గౌడ కులస్తులు 34 గుంటల భూమిని కొనుగోలు చేశారు. అదే సర్వే నంబర్లు గతంలో శౌరీలమ్మ ఎకరా పొలాన్ని కొనుగోలు చేసినట్లు సాదా బాయినామాలు ఉన్నాయి.

తరువాయి 2వ పేజీలో...



## మేము ఎలాంటి

# కబ్జా చేయలేదు

- ప్రైవేట్ ఆస్తిని పైకం పోసి కొన్నం
- స్థానికంగా ఉండే నాయకులే కావాలని చేస్తున్న ఆరోపణలు
- ప్రైవేట్ ఆస్తిని కొని రిజిస్ట్రేషన్ చేయించుకుని మేము షటర్ నిర్మించుకున్నాం
- కబ్జా చేశారని వార్త ఎలా రాస్తారు...?- స్థల యజమాని కృష్ణ

మహేశ్వరం, ఏప్రిల్ 18, (ప్రజా కలం)

మేము చేసింది కబ్జా కాదు పైకం పోసి కొన్న ఆస్తి ప్రైవేట్ ఆస్తిని కబ్జా చేశారని ఆరోపణలు ఎలా చేస్తారు. వివరాల్లోకి వెళితే రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 31 వార్డ్ జనాప్రియ మహానగర్లో 5 వ నెంబర్ బ్లాక్ 856 ఎస్ఎఫ్టీ , కింద ఉన్నటువంటి రూములను జనప్రియ మహానగర్ కాలనీ నిర్మించిన బిల్డర్ దగ్గర కొనుక్కోవడం జరిగింది. అనంతరం వ్యవస్థకు చేరినటువంటి రూములను నూతనంగా షటర్ పాతవి తీసి కొత్తవి నిర్మించుకోవడం జరిగింది.

తరువాయి 2వ పేజీలో...

# వేసవిలో చిన్నారులు జాగ్రత్త



ప్రజా కలం ప్రత్యేకం..

## పిల్లలను నిర్లక్ష్యం చేస్తే అనారోగ్యం తప్పదు

- ఎండా కాలంలో ఆహారంపై శ్రద్ధ తీసుకోవాలి
- ఎక్కువ చల్లటి పదార్థాలు హానికరమే
- మొబైల్ ఫోన్ కు దూరంగా ఉంచాలి


హైదరాబాద్, మెట్ పల్లి, ఏప్రిల్ 18 (ప్రజాకలం ప్రతినిధి) :

పాఠశాలలకు సెలవులు రావడంతో పిల్లల పట్ల తల్లిదండ్రులు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎంత పనిలో ఉన్నా సరే పిల్లలపై ఓ కన్నేసి ఉంచాలి. పిల్లల పట్ల అప్రమత్తంగా లేకుంటే ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. వేసవి వచ్చిందంటే చాలు చిన్నారులు తోటి పిల్లలతో ఆటల్లో పడి ఆకలి, దాహం అన్నీ మర్చిపోతారు. ఎండ వేడిమిని పెద్దగా పట్టించుకోరు. ఇటువంటప్పుడే వారు డీ హైడ్రేషన్‌కు గురయ్యే ప్రమాదముంది. పిల్లలు వేసవిలో పడే కష్టాలు అన్నీ ఇన్నీ కావు. తరచూ అనారోగ్యం పాలవుతారు. బయట వాతావరణం చాలా వేడిగా ఉండడం, తద్వారా పిల్లల శరీర ఉష్ణోగ్రత పెరగడం, ఎక్కువ చెమటతో ఒంట్లో నీరు వేగంగా ఆవిరైపోవడం, ఇవి వడదెబ్బకు దారితీస్తాయి. ఇంట్లో ఉండే చిన్నపిల్లల విషయంలోనూ జాగ్రత్త అవసరం.

తరువాయి 2వ పేజీలో...

# మేము ఎలాంటి కబ్జా చేయలేదు




PHOTOGRAPHS AND FINGERPRINTS AS PER SECTION 32A OF REGISTRATION ACT,1908

| FINGER PRINT IN BLACK INK LEFT THUMB | PASS PORT SIZE PHOTOGRAPH | NAME & ADDRESS OF PRESENTANT/SELLER/BUYER |
|---|---|---|
| | | K. RAVINDER REDDY R/o H.No.8-2-358 (old) & 8-2-293/82/F/A/35/B (New), Film Nagar, Jubilee Hills, Hyderabad. |
| | | N. NANDA NANDAN REDDY R/o H.No. 16-2-141/4, New Malakpet Hyderabad (S.P.A Holder of Vendors) |
| | | M. RAHUL |
| | | R/o H.No.3-6-115, Himayathnagar, Hyderabad-28. (Representative of Purchaser) |

SIGNATURE OF WITNESSES 1. 2. SIGNATURE OF EXECUTANT/S

Note: If the Buyer(s) is/are not present before the sub-registrar, the following request should be singed. I/We send here with my/our photographs(s) and fingerprints in the form prescribed, through my/our Representative. Sri M.RAHUL as I/We cannot appear personally before the Registering Office of Sub-Registrar assurances S.R.O

మొదటి పేజీ తరువాయి...

స్థానికంగా ఉన్న కొందరు నాయకులు మమ్మల్ని చూసి ఓర్వలేక కావాలనే బట్ట కాల్చి మీద వేయడం జరుగుతుందని స్థల యజమాని కృష్ణ అన్నారు. నిజా నిజాలు తెలుసుకోకుండా కొందరు మీడియా మిత్రులకు డబ్బులు ఏరచూపి స్థానిక మహేశ్వరం ఎమ్మెల్యే, స్థానిక కార్పొరేటర్ కి సంబంధం ఉందని ఎమ్మెల్యే అనుచరులు అని వార్త రాయించి వాట్సాప్ గ్రూపులలో సర్కులేట్ చేయించడం జరుగుతుందని నిజం తెలుసుకోకుండా వార్త ఎలా రాస్తారు అని నాపైన ఆబండలు వేసిన వారిపై నేను చట్టపరంగా చర్యలు తీసుకుంటానని మీడియాతో సమావేశం లో హెచ్చరించడం జరిగింది. కార్పొరేటర్ కి ,మున్సిపాలిటీ వారికి గాని ఎలాంటి(ఆర్థిక) సంబంధం లేదు అని మనవి తెలియజేస్తూ మీడియాతో తెలిపారు.

# మోదీ ఫోటోతో ఓట్లు అడగాలె

మొదటి పేజీ తరువాయి...

అని తెలంగాణ బీజేపీ ఎంపీలను నిలదీశారు. రాముడి పేరుతో బీజేపీ నేతలు రాజకీయం చేస్తున్నారని పొన్నం మండిపడ్డారు. రాముడిపై తాను ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదన్నారు. ఒకవేళ తాను రాముడి గురించి తప్పుగా ఏమైనా మాట్లాడినట్టు బీజేపీ ఎంపీ బండి సంజయ్ నిరూపిస్తే తాను సజీవ దహనానికి సైతం సిద్ధమన్నారు. తాము రాముడిని ఆరాధిస్తాం కానీ రాజకీయాలు చేయబోమని తెలిపారు. తెలంగాణలో ఐదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం సుస్థిరంగా ఉంటుందని పొన్నం వ్యాఖ్యానించారు. కేసీఆర్ మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారన్నారు. ట్యాపింగ్ పై కేటీఆర్ రోజుకో మాట మాట్లాడుతున్నారని పొన్నం ఫైర్ అయ్యారు. ఫోన్ ట్యాపింగ్ పై విచారణ సాగుతుందన్నారు. హరీశ్ రావు ఏమి మాట్లాడుతున్నారో ఆయనకే తెలియడం లేదని మండిపడ్డారు.

## లోక్‌సభ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో

# రాజకీయ గందరగోళం

మొదటి పేజీ తరువాయి...

బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆ పార్టీ అధినేత కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. 104 మంది ఎమ్మెల్యేలున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్నే కూల్చేందుకు బీజేపీ యత్నించింది. 64 మందే ఎమ్మెల్యేలున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీజేపీని బతకనిస్తుందా..? అని కేసీఆర్ అన్నారు.

రాష్ట్రంలో భవిష్యత్ బీఆర్ఎస్‌దే.. రాబోయే ఎన్నికల్లో గెలుపు కూడా మనదే అని కేసీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని కేసీఆర్ తెలిపారు. గట్టిగా పోరాడితే లోక్‌సభ ఎన్నికల్లో మంచి ఫలితాలు వస్తాయి. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన నేతలు బాధపడుతున్నారు. అధికారం ఉందని కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తే ఇక్కడంతా బీజేపీ కథ నడుస్తోందని ఓ నాయకుడు తనతో వాపోయాడు. 20 మంది ఎమ్మెల్యేలను తీసుకొని రావాలా సార్ అని ఓ సీనియర్ కీలక నేత తనను సంప్రదించాడు. ఇప్పుడే వద్దని వారించానని కేసీఆర్ తెలిపారు. కాంగ్రెస్‌లో టీమ్ వర్క్ లేదు.. స్థిరత్వం లేదు. ఇప్పటి వరకు 8 లోక్‌సభ సీట్లలో గెలుస్తామని సర్వేలు చెబుతున్నాయి. మరో మూడు స్థానాల్లో విజయావకాశాలు ఉన్నాయని కేసీఆర్ స్పష్టం చేశారు.



**ఉద్యమ కాలం నాటి కేసీఆర్‌ను మళ్లీ చూస్తారు..**

లోక్‌సభ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో రాజకీయం గందరగోళం ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఏ రాజకీయ గందరగోళం జరిగినా బీఆర్ఎస్‌కే మేలు జరుగుతుంది. ఉద్యమకాలం నాటి కేసీఆర్‌ను మళ్లీ చూస్తారు. బస్సు యాత్ర రూట్ మ్యాప్ ఇవాళ ఖరారవుతుంది. కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత ప్రారంభమైంది.. రానున్న రోజులు మనవే. పార్లమెంట్‌లో మన గళం వినిపించాల్సిన అవసరం ఉంది. కొందరు నేతలు పార్టీని వీడి వెళ్లినంత మాత్రానా బీఆర్ఎస్‌కు నష్టం ఏమీ లేదు అని కేసీఆర్ స్పష్టం చేశారు.

**పోస్టు కార్డు ఉద్యమం ఉధృతం చేయాలి..**

రైతు సమస్యలు అజెండాగా ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలి. రైతు సమస్యలపై పోస్టుకార్డు ఉద్యమం ఉధృతం చేయాలి. ఒక్కో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో లక్ష పోస్టుకార్డులు రాయాలి. రైతుల కల్లాల కాడికి వెళ్లి రూ. 500 బోనస్‌పై ప్రభుత్వాన్ని నిలదీయాలి. ప్రభుత్వ హామీలను కాంగ్రెస్ పార్టీకి గుర్తు చేయాలి. ప్రభుత్వంపై వ్యతిరేకత ఉంది. దాన్ని అనుకూలంగా మలుచుకోవాలి అని కేసీఆర్ సూచించారు.

**22 నుంచి రోడ్డు షోలు..**

బస్సు యాత్రం చేద్దాం.. జనం నుంచి మంచి స్పందన వస్తోందని కేసీఆర్ తెలిపారు. ఈ నెల 22 నుంచి రోడ్డు షోలు నిర్వహిస్తామన్నారు. ఒక్కో లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని రెండు, మూడు అసెంబ్లీ ఏరియాల్లో రోడ్‌షోలు ఉంటాయన్నారు. రోజుకు రెండు, మూడు రోడ్‌షోలు ఉంటాయన్నారు. ఉదయం సమయంలో రైతుల వద్దకు వెళ్లాలని నిర్ణయించారు. సాయంత్రం వేళ రోడ్డు షోలు, కార్నర్ మీటింగ్స్ నిర్వహించనున్నారు. వరంగల్, ఖమ్మం, మహబూబ్‌నగర్ సెంటర్లలో భారీ బహిరంగ సభలు నిర్వహించనున్నట్లు కేసీఆర్ పేర్కొన్నారు.

# విధుల్లో అలసత్వం..

## ఆరుగురు పోలీసు అధికారులపై సస్పెన్షన్ వేటు

హైదరాబాద్, ఏప్రిల్ 18 (ప్రజాకలం ప్రతినిధి): మల్టీజోన్ -1 పరిధిలో విధుల్లో అలసత్వం వహించిన ఆరుగురు పోలీసు అధికారులను ఐజీ ఏవీ రంగనాథ్ సస్పెండ్ చేశారు. సస్పెండ్ అయిన వారిలో ఇద్దరు ఇన్‌స్పెక్టర్లు, ఇద్దరు ఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ ఉన్నారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజా భవన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదానికి కారణమైన బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు రాహిల్‌ను తప్పించేందుకే పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్‌తో సంప్రదింపులు జరిపినట్టుగా హైదరాబాద్ సీపీ విచారణలో తేలడంతో అప్పటి బోధన్ ఇన్‌స్పెక్టర్ ప్రేమ్ కుమార్‌ను సస్పెండ్ చేశారు. మద్యం సేవించి పోలీస్‌స్టేషన్‌కు వచ్చి స్టేషన్ సిబ్బందిని ఇబ్బందులకుగురి చేసిన నిజామాబాద్ జిల్లా సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ ఎం.రమేశ్‌ను సస్పెండ్ చేశారు. జగిత్యాల జిల్లా సారంగాపూర్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన గంజాయి కేసులో అలసత్వంగా వ్యవహారించిన ఎస్సైలు మనోహర్ రావు, తిరుపతి, హెడ్ కానిస్టేబుల్ బి. రవీందర్ రెడ్డి, కానిస్టేబుల్ టి.నరేందర్ లను సస్పెండ్ చేస్తూ మల్టీ జోన్-1 ఐజీ రంగనాథ్ ఉత్తర్వులు జారీ చేశారు.




## పెద్ద కోటల్లో ఉండే జగన్.. ఎన్నికల వేళ

# బయటకు వస్తున్నారు

## - ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

మడకశిర: వైఎస్ఆర్ హయాంలో హంద్రీనీవా ప్రాజెక్టు 90 శాతం పూర్తి అయిందని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. అధికారంలోకి వస్తే ప్రాజెక్టు పూర్తి చేసి 127 చెరువులకు నీళ్లు ఇస్తామని చెప్పిన వైకాపా.. ఆ హామీని మరిచిందని విమర్శించారు. ఇండస్ట్రియల్ కారిడార్ తీసుకొస్తామన్నారని.. ఒక్క పరిశ్రమ కూడా రాలేదన్నారు. లెదర్ పార్కు హామీని సైతం మరిచారని ఆరోపించారు. మడకశిర నియోజకవర్గం చుట్టూ రింగ్ రోడ్డు నిర్మిస్తామని చెప్పిన హామీ ఏమైందని ప్రశ్నించారు. అనంతపురం జిల్లా మడకశిరలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె మాట్లాడారు. "ఏపీకి ప్రత్యేక హోదా సంజీవని లాంటిది. దానితో వేల సంఖ్యలో పరిశ్రమలు వచ్చేవి. కానీ ఈ విషయంలో భాజపా మోసం చేసింది. కేంద్రం వద్ద రాష్ట్ర ప్రయోజనాలను సీఎం జగన్ తాకట్టు పెట్టారు. ఒక్క సీటు లేని భాజపా.. రాష్ట్రంలో రాజ్యమేలుతోంది. ఏపీ గురించి పట్టించుకోని జగన్ అవసరమా? హోదా ఇచ్చేది కాంగ్రెస్ మాత్రమే. ఈ హామీని ఏఐసీసీ మేనిఫెస్టోలో కూడా పెట్టింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో వచ్చాక 2.25 లక్షల ఉద్యోగాల భర్తీపై తొలి సంతకం చేస్తాం. ప్రతి మహిళ పేరు మీద రూ.5 లక్షలతో పక్కా ఇళ్లు నిర్మిస్తాం. వృద్ధులకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేల పింఛన్ అందిస్తాం. పెద్ద కోటలు కట్టుకొని అందులో ఉండే జగన్.. ఎన్నికలు ఉన్నాయని 'సిద్ధం' పేరుతో బయటకు వస్తున్నారు. ఏనాడైనా ప్రజల సమస్యలను ఆయన విన్నారా ? వైఎస్ఆర్ హయాంలో ప్రజా దర్బార్ ఉండేది. వారసుడి పాలనలో ఎక్కడికి పోయింది?" అని షర్మిల నిలదీశారు.



## యుద్ధం గెలిచేందుకు యువతకు

# ఆయుధమవుతా

మొదటి పేజీ తరువాయి...

ఉచిత విద్యుత్, రు.500 లకే సిలండర్ అందిస్తున్నామని, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రు.10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నామని ఆరు నెలల్లో యావ ర్ రోడ్డు విస్తరిస్తాని అన్నారు. గల్ఫ్ కార్మికుల పిల్లలకు 5 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని గల్ఫ్ లో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు రు.5 లక్షలు ఆర్థిక సాయం అందిస్తాం అని అన్నారు. ఖరీఫ్ పంట నాటికి 2 లక్షలు రుణమాఫీ ప్రభుత్వం చేస్తుందని బీడీ కార్మికులకు కట్ ఆఫ్ తొలగించి, అందరికీ పెన్షన్ అందిస్తామని అన్నారు. ఎకరానికి రు.15,000 పెట్టుబడి సాయం ఇస్తే, బిజెపి కేవలం రు.6000 మాత్రమే ఇస్తుందని ఎద్దేవా చేశారు. ప్రత్యర్థి పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని యువకులు కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తే అరవింద్ కు డిపాజిట్ కూడా రాదనీ జోస్యం చెప్పారు. నిజామాబాద్ లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని నిజామాబాద్ పార్లమెంట్ స్థానం గెలిస్తే దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తుంది.అరవింద్ పై గెలిచి, కాంగ్రెస్ పరువు నిలబెట్టబోయేది జీవన్ రెడ్డి అని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమంలో సైతం కెసిఆర్ కు వ్యతిరేకంగా కరీంనగర్ పార్లమెంట్ కు పోటీ చేశానని గుర్తు చేశారు.నిజామాబాద్ గడ్డ పై కాంగ్రెస్ జెండా ఎగుర వేసి శాశ్వత గుర్తింపు కావాలని,దేశం కోసం ప్రాణాలు అర్పించింది కాంగ్రెస్ పార్టీ. అని, జగిత్యాల అభివృద్ధి కోసమే నిజామాబాద్ పార్లమెంట్ నియోజక వర్గం నుండి బరిలోకి దిగాను అన్నారు. నాలుగు దశాబ్దాలుగా ప్రభుత్వ భూములు సంరక్షించడం తో జగిత్యాల నడిబొడ్డున కలెక్టరేట్ కార్యాలయం నిర్మించారు. దేవుడి ఆలయాల భూములు కబ్జాకాకుండా కాపాడానని గుర్తు చేశారు.ధరూర్ కోదండ రామాలయం స్థలం అన్యాక్రాంతం కాకుండా జెండా పట్టుకొని జై శ్రీరామ్ అంటూ కోట్లాడి భూమి కాపాడానని అన్నారు. అరవింద్ కు తెలుసా ఈ విషయం అని ప్రశ్నించారు. పాలనలో ప్రజాభిప్రాయానికి గౌరవం ఇచ్చిన శ్రీరామచంద్రమూర్తి ఆదర్శమూర్తి అని,స్వార్థం కోసం, రాజకీయాల కోసం దేవుడి పేరు ఉపయోగించుకుంటున్నారు. నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల యుద్ధం గెలువాలనుకుంటున్న. యువత జీవన్ రెడ్డి వ్యక్తిత్వాన్ని, ప్రజా సేవ గుణాన్ని, ప్రజల కోసం ప్రశ్నించేతత్వాన్ని ప్రజల్లోకి తీసుకెల్లండి.నిజామాబాద్ గడ్డ పై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని, యువత ఆ దిశగా కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు.



# వేసవిలో చిన్నారులు జాగ్రత్త

మొదటి పేజీ తరువాయి...

**వేసవిలో ఆహారంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

వేసవి కాలంలో పిల్లలు తినడానికి ఇష్టపడరు. చల్లని పానీయాలు తాగేందుకే మొగ్గు చూపుతారు. ఉదయం ఎండ తీవ్రం కాక ముందే బ్రేక్‌ఫాస్ట్ పూర్తిచేసేలా చూడాలి. బేకరీ పదార్థాలు కాకుండా ఇంటి వద్ద తయారుచేసిన ఆహారాన్నే అల్పాహారంగా ఇవ్వాలి. దీనిలో నూనెలు లేకుండా ఉంటే మరీ మంచిది. దీంతో పాటు రాగి, సజ్జలు, తదితర తృణధాన్యాల జావాను మజ్జిగలో లేదంటే పాలలో కలిపి ఇస్తే పిల్లలు డీ హైడ్రేషన్‌కు గురికారు. వేసవి కాలంలో పిల్లలు ఆహారం తక్కువ తీసుకోవడం వల్ల ఏర్పడే పోషకాల లోటును ఇవి భర్తీ చేస్తాయి. బ్రేక్‌ఫాస్ట్ తరువాత కొద్ది సమయానికి నిమ్మకాయ రసం, లేదా ఖర్జూర కాయలు పిల్లలకు ఇస్తే జీర్ణశక్తి పెరుగుతుంది. దీంతో మధ్యాహ్న భోజనం చేయడానికి పిల్లలు అయిష్టత చూపరు. మధ్యాహ్న భోజనంలో తేలికగా జీర్ణమయ్యే ఆహారాన్ని పిల్లలకు అందించాలి. ఈ కాలంలో పిల్లలు అన్నం తక్కువ తిని చిరుతిళ్లను ఎక్కువగా ఇష్టపడతారు. శీతల పానీయాలు కావాలని అల్లరి చేస్తారు. పంచదార కలిపిన జ్యూస్‌లు, కంపెనీల కూల్ డ్రింక్‌లు, ఐస్‌క్రీంలు పిల్లలకు ఇవ్వడం వల్ల డీ హైడ్రేషన్ ప్రభావం పెరుగుతుంది. ఆహారంలోనూ, చిరుతిళ్లలోనూ పాలకూర, ఉల్లి, ముల్లంగి, బీట్‌రూట్, అనాస, మామిడి, పుచ్చకాయ, కీర దోసకాయ, మజ్జిగ, కొబ్బరినీళ్లు, నిమ్మరసం ఉండేలా చూడాలి. ఉప్పు, నూనెలు ఎక్కువగా ఉండే ఆహారపదార్థాలను పిల్లలకు తగ్గించి ఇవ్వడం ఆరోగ్యానికి మంచిది. చెమట రూపంలో శరీరం కోల్పోయిన లవణాల్ని అందించడానికి మాత్రం మజ్జిగ, నిమ్మ రసం ద్వారా పిల్లల శరీరానికి ఉప్పు అందేలా చూడాలి. సాధ్యమైనంత వరకు పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

**పిల్లల పట్ల తీసుకోవల్సిన జాగ్రత్తలు**


పిల్లలకు ఎండేముంటుందిలే అని నిర్లక్ష్యం చేయడం అనర్థానికి దారి తీస్తుంది. ఎండ తీవ్రత పెరిగే సమయానికి పిల్లలు ఇంట్లోనే ఉండేలా చూడాలి. పిల్లలను బావుల్లో, చెరువుల్లో ఈత కొట్టేందుకు పంపించొద్దు, ఈత నేర్పించాల్సిన అవసరమైతే మీరే స్వయంగా వారికి తోడుగా వెళ్లండి. బైక్ నడపమని చెప్పొద్దు. పిల్లలు కూడా నడపడానికి సులభంగా ఉండే ద్విచక్రవాహనాలు ఇటీవల మార్కెట్లోకి వచ్చాయి. పిల్లలకు బైక్ తాళాలు కనిపించకుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. అదే విధంగా మొబైల్ ఫోన్లు, ట్యాబ్‌లు వారికి ఇవ్వొద్దు. ఇవ్వాల్సిన అవసరం అయితే మీ కనుచూపు మేరలోనే ఉండే విధంగా ఏర్పాటు చేయాలి. ప్రత్యేక గదిలో ఒంటరిగా ఉండడం వల్ల అనర్థాలకు దారి తీస్తుంది. స్నేహితులతో కలిసి దూరప్రాంతాలకు పంపకండి. మధ్యాహ్న సమయంలో ఆరుబయట ఆడుకోవడానికి అనుమతించొద్దు. ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రమే ఆడుకోవడానికి అనుమతినివ్వాలి. యాత్రలకు వెళ్లినప్పుడు స్వయంగా వండిన ఆహారాన్ని తినడం మంచిది. ఇంట్లో పెద్దలతో పిల్లలు ఎక్కువ సమయం గడిపేలా చూడాలి. వీలైనంత వరకు పిల్లలను ఇంట్లోనే ఉంచుకుని మన సంస్కృతి, సంప్రదాయాలను నేర్పించాలి. పిల్లలకు ఆసక్తి గల అంశాలపై (డ్యాన్సు, సంగీతం) అవసరమైన శిక్షణ ఇప్పించాలి. రెండు పూటలా స్నానం చేయించి చెమటను పీల్చే తెల్లని లేదా లేత రంగు నూలు దుస్తులు వేయాలి. ఇంటి వద్ద ఎండ, వేడి గాలి తగలని చల్లని ప్రదేశంలో నిద్రపోవడం లేదా ఆడుకునేలా చూడాలి.

**వాతావరణంలో అకాల మార్పులు ప్రమాదకరమే**

ప్రస్తుత రోజుల్లో వాతావరణంలో మార్పులు ఏర్పడుతున్నాయి. అకాల వర్షాల వల్ల జలుబు, దగ్గు, జ్వరం, తలనొప్పి వంటి లక్షణాలతో పిల్లలకు ఇబ్బందులు కలుగుతాయి. కాబట్టి పిల్లలను వర్షంలో తడవకుండా చూడాలి. వర్షంలో తడిసి, ఎండకు వెళ్లడం వల్ల వ్యాధులు సంభవించే ప్రమాదం ఉంటుంది. వేసవి కాలంలో పిల్లలకు ఏర్పడే అనారోగ్య సమస్యలను వెంటనే గుర్తించి వైద్యులను సంప్రదించాలి. ఇలాంటి నిర్లక్ష్యం చేసిన భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు.

# కేజ్రీవాల్ హత్యకుకుట్ర.. ఆప్ తీవ్ర ఆరోపణలు

ఢిల్లీ: ప్రస్తుతం తిహాడ్ జైల్లో ఉన్న ఢిల్లీ ముఖ్యమంత్రి, అరవింద్ కేజ్రీవాల్ ఆరోగ్యంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కోర్టు ఎదుట చేసిన ఆరోపణలపై స్పందించిన ఆమ్ ఆద్మీ పార్టీ అగ్గిమీద గుగ్గిలమైంది. ఆరోగ్య కారణాలు చూపి బెయిల్ పొందేందుకు ఆయన ప్రయత్నిస్తున్నారని ఈడీ పేర్కొనడంపై మండిపడింది. కేజ్రీవాల్‌ను చంపేందుకు పెద్ద కుట్ర జరుగుతోందని తీవ్ర ఆరోపణలు చేసింది. "తమకు అనుకూలంగా వ్యవహరిస్తున్న ఈడీ ద్వారా కేంద్రంలోని భాజపా కేజ్రీవాల్ ఆరోగ్యాన్ని పూర్తిగా దెబ్బతీసేందుకు యత్నిస్తోంది. జైల్లో ఉన్న ఆయనకు ఇంటినుంచి వచ్చే భోజనం అందకుండా చేసేందుకు ఈ నాటకమాడుతోంది. ఆయన మామిడి పండ్లు, స్వీట్లు తీసుకుంటున్నారని ఈడీ న్యాయస్థానంలో చెప్పిందంతా అబద్ధం. కేజ్రీవాల్ కేవలం కృత్రిమ తీపి పదార్థం తీసుకుంటున్నారు" అని మీడియా సమావేశంలో ఢిల్లీ మంత్రి ఆతిశీ మోదీ సర్కార్‌పై నిప్పులు చెరిగారు. "శరీరంలో చక్కెర స్థాయిలు పడిపోవడం అత్యంత ప్రమాదకరం. అందుకే మధుమేహం ఉన్న వ్యక్తులు అరటిపండు లేదా చాక్లెట్ వంటి ఏదైనా తీపి పదార్థం వెంట ఉంచుకోవాలని ఏ వైద్యుడైనా చెబుతారు. కేజ్రీవాల్ ఆలూ- పూరీ తింటున్నారని ఈడీ అంటోంది. ఆయన కేవలం నవరాత్రుల ప్రారంభ రోజున మాత్రం పూరీ తిన్నారు. భాజపా కుట్రలో భాగంగా కేజ్రీవాల్‌కు ఇంటి భోజనం అందకుండా చేసి ఆయనను చంపేందుకు ఈడీ అసత్య ప్రచారం చేస్తోంది. ఒకవేళ ఇంటి భోజనం అందకపోతే జైల్లో ఆయనకు ఎలాంటి ఆహారాన్ని అందిస్తారో తెలియదు. గత కొద్దికాలంగా కేజ్రీవాల్ చక్కెర స్థాయిలు 300 mg/dl కంటే ఎక్కువగా ఉన్నాయి. కానీ, జైలు అధికారులు ఆయన ఇన్సులిన్ తీసుకునేందుకు నిరాకరించారు" అని ఆతిశీ ఆరోపించారు. చక్కెర స్థాయిల్లో తీవ్ర హెచ్చుతగ్గులు ఉన్న నేపథ్యంలో తన రెగ్యులర్ డాక్టర్‌ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంప్రదించేందుకు అనుమతించాలని కోరుతూ కేజ్రీవాల్ ఇటీవల ప్రత్యేక కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై న్యాయస్థానంలో విచారణ జరుగుతున్న వేళ.. ఈడీ ఆరోపణలు చేసింది. తాజాగా దీనిపై స్పందించిన ఢిల్లీ మంత్రి ఆతిశీ ఈ వ్యాఖ్యలు చేశారు.



## మాతమ్మ గుడి కూల్చేసిన

# భూమాఫియాలు...?



మొదటి పేజీ తరువాయి...

ధరణి రావడంతో పురాతన కాలంలో ఉన్న వ్యక్తుల పేర్లు బయటకు వచ్చాయి. కొందరు స్థానిక ప్రజాప్రతితులు ఇదే అతనిగా భావించి పాతకాలం నాటి కుటుంబీకుల పేరుతో 338 సర్వే నెంబర్లో ఒక్క ఎకరా పొలం విక్రయించినట్లు అక్రమ రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారు. ఇదిలా ఉండగా వెంకటరావుపేట్ గ్రామానికి చెందిన గౌడ కులస్తులు 34 గుంటల పొలంలో దేవాలయం తో పాటు మాతమ్మ గుడి ని కూడా నిర్మించారు. రియల్ వ్యాపారు సూపర్ గ్యాంగ్ ను తీసుకొచ్చి ఎల్లమ్మ టెంపుల్ కు ఎదురుగా నిర్మించిన మాతమ్మ ఆలయాన్ని ధ్వంసం చేశారు. ఇది వర్గాల మధ్యన ఘర్షణ ఇవ్వడంతో న్యాయం కావాలంటూ గౌడ కులస్తులు పోలీసులను ఆశ్రయించారు. రియల్ వ్యాపారులు డబ్బుతో అధికారులను తమ వైపు తిప్పుకొని మాతమ్మ టెంపుల్ ఆడవాళ్లు లేకుండా చేశారు. జిల్లా నుండి తరలివచ్చిన గౌడ సంఘ నాయకులు ఆలయ నిర్మాణాన్ని యధావిధిగా నిర్మించకపోతే జిల్లా రాష్ట్ర స్థాయిలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. నకిలీలతో డబ్బులు రిజిస్ట్రేషన్ చేసుకున్న పత్రాలు చెల్లవని గౌడ సంఘ నాయకులు పేర్కొన్నారు.

# పొన్నం ప్రభాకర్ కు పిచ్చి పట్టినట్లుంది

- వెంటనే ట్రీట్ మెంట్ చేయించండి
- సుప్రీంకోర్టునే అవమానించేలా పొన్నం మాట్లాడతారా?
- ఎలక్టోరల్ బాండ్స్ కు, బెయిల్ కు సంబంధమేంది?
- పొన్నం వ్యాఖ్యలను న్యాయస్థానం సుమోటోగా తీసుకోవాలి
- పొన్నంను జైలుకు పంపాలి
- బండి సంజయ్ 4 లక్షలకుపైగా బంపర్ మెజారిటీతో గెలవడం ఖాయమైంది
- ఆ భయంతోనే పొన్నం బీజేపీపై మతి తప్పి మాట్లాడుతున్నట్లున్నారు
- బండి సంజయ్ ను ఓడించేందుకు బీఆర్ఎస్ తో కుమ్మక్కైన పొన్నం
- కాంగ్రెస్ నుండి డమ్మీ అభ్యర్థిని బరిలోకి దింపుతుండటం అందులో భాగమే
- మంత్రి పొన్నంపై బీజేపీ నేతలు ఎస్.కుమార్, సంగప్ప, గుగ్గిళ్ల ఫైర్



హైదరాబాద్, ఏప్రిల్ 18 (ప్రజాకలం ప్రతినిధి):

లిక్కర్ స్కాం నిందితుడు వ్యాపారవేత్త శరత్ చంద్రారెడ్డి బీజేపీకి రూ.500 కోట్ల విలువైన ఎలక్ట్రోరల్ బాండ్స్ ఇవ్వగానే బెయిల్ వచ్చిందంటూ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలపై భారతీయ జనతా పార్టీ తీవ్రంగా స్పందించింది. ఎలక్ట్రోరల్ బాండ్స్ కు, బెయిల్ కు సంబంధమేందని ప్రశ్నించింది. పొన్నం వ్యాఖ్యలు న్యాయ స్థానాన్నే అవమానించేలా ఉన్నాయని మండిపడింది. పొన్నం తీరును చూస్తుంటే ఆయనకు పిచ్చి పట్టినట్లుందని అనుమానం వ్యక్తం చేసింది. తక్షణమే ట్రీట్ మెంట్ ఇవ్వాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. గౌరవ న్యాయ స్థానం సైతం పొన్నం వ్యాఖ్యలను సుమోటోగా తీసుకుని ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరింది. ఎవరెన్ని కుట్రలు చేసినా బండి సంజయ్ కుమార్ 4 నుండి 5 లక్షల బంపర్ మెజారిటీతో ఎంపీగా గెలిచి చరిత్ర సృష్టించబోతున్నారని ధీమా వ్యక్తం చేసింది.

కరీంనగర్లోని ఎంపీ కార్యాలయంలో ఎస్.కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్ప, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, కుమ్మరి శంకర్, మధుకర్, రమణారెడ్డి తదితరులు ప్రెస్ మీట్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొలుత ఎస్ కుమార్ మాట్లాడుతూ "కాంగ్రెస్ రాష్ట్ర నేతలు అధికారం ఉంది కదా అని అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. చివరకు సుప్రీంకోర్టుపై కూడా మాట్లాడే పరిస్థితి వచ్చింది. మంత్రి పొన్నం ప్రభాకర్ న్యాయ వ్యవస్థపై కూడా అభాండాలు మోపుతున్నారు.. తన స్థాయికి మించి బీజేపీ నేతలపై మాట్లాడుతున్నారు బూతులు మాట్లాడితే, తిడితే పేరొస్తుందనుకుంటే పొరపాటు. బీఆర్ఎస్ నేతలు కూడా గతంలో ఇట్లనే మాట్లాడితే ప్రజలు ఏ రకమైన తీర్పు ఇచ్చారో తెలుసుకోవాలి. కాంగ్రెస్ నేతలది కూడా బీఆర్ఎస్ యూనివర్శిటీలోనే చదువుకున్నట్లున్నారు.. లిక్కర్ స్కాంలో నిందితుడు శరత్ చంద్రారెడ్డి రూ.500 కోట్ల విలువైన ఎలక్ట్రోరల్ బాండ్స్ ఇచ్చినందుకు ప్రతిఫలంగానే బెయిల్ వచ్చిందని పొన్నం మాట్లాడటం సిగ్గుచేటు. ఎలక్ట్రోరల్ బాండ్స్ కు, బెయిల్ కు సంబంధమేంది? పొన్నం వ్యాఖ్యలను న్యాయం వ్యవస్థ సీరియస్ గా తీసుకోవాలి కరీంనగర్ ఎంపీ ఎన్నికల్లో బండి సంజయ్ 4 నుండి 5 లక్షల మెజారిటీతో గెలవబోతున్నారని తేలడంతో పొన్నంకు భయం పట్టుకుంది. కాంగ్రెస్ నుండి అభ్యర్థే కరువయ్యారు. ఈ ఆందోళనతోనే పొన్నం ఇష్టమొచ్చినట్లుగా మాట్లాడుతున్నరు.దేశంలో ఏ సర్వే చూసినా నరేంద్రమోదీ ప్రభుత్వానికి 400 సీట్లు వస్తాయని తేలడంతో కాంగ్రెస్ నేతలు అడ్డగోలుగా మాట్లా డుతున్నరు."అని వ్యాఖ్యానించారు. అనంతరం సంగప్ప మాట్లాడుతూ.. "ఎవరైనా మంత్రి అయితే వారి గౌరవం పెరిగేలా వ్యవహరిస్తారు.. కానీ పొన్నం ప్రభాకర్ మాత్రం మంత్రి కాగానే తన స్థాయిని తానే తగ్గించుకునేలా మాట్లాడుతున్నరు. బీజేపీపైన, మోదీపైన, ఎంపీపైన అడ్డగోలుగా మాట్లాడుతున్నరు.. పొన్నం ప్రభాకర్ నీ స్థాయి ఏమిటో కరీంనగర్ ప్రజలను అడిగితే తెలుస్తుంది. కరీంనగర్ లో నీకు రాజకీయ భవిష్యత్తు లేదని తెలిసి.. హుస్నాబాద్ పారిపోయినవ్. నువ్వా ప్రధాని గురించి మాట్లాడేది. దేశ సేవ కోసం కుటుంబాన్ని పక్కన పెట్టిన మహానేత. ఆయనపై అవినీతి ఆరోవణలు చేస్తావా? ఎలక్ట్రోరల్ బాండ్స్ కాంగ్రెస్ సహా అన్ని పార్టీలకు వచ్చినయ్. రాజకీయాల్లో నల్లధనం ఉండకూడదనే లక్ష్యంతో మోదీ ప్రభుత్వం దేశ చరిత్రలోనే సంచలనమైన ఎలక్ట్రోరల్ బాండ్స్ విధానాన్ని తీసుకొచ్చారు.. నల్లధనాన్ని అరికట్టేందుకు ఈ విధానం తీసుకొస్తే నల్లధనంపై ఆధారపడ్డ కాంగ్రెస్ అల్లాడిపోయింది. డీజిల్ కు కూడా పైసల్లేవని గగ్గోలు పెడుతోంది. సుప్రీంకోర్టు ద్వారా శరత్ చంద్రారెడ్డికి బెయిల్ వచ్చింది.. కానీ పొన్నం వ్యాఖ్యలు సుప్రీంకోర్టునే అవమానించినట్లున్నాయి. వెంటనే గౌరవ సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలి. సుమోటోగా తీసుకుని పొన్నంపై చర్యలు తీసుకోవాలి. జైల్లో వేయాలి. బండి సంజయ్ గురించి మాట్లాడే అర్హత పొన్నం లేదు. నిజాయితీ రాజకీయాలకు, ప్రజాసేవకు నిదర్శనం బండి సంజయ్. మోదీ, బండి సంజయ్ లను విమర్శించడమంటే ఆకాశంపై ఉమ్మేసినట్లే ఉంటుందని గుర్తుంచుకుని మాట్లాడాలి.ఎలక్ట్రోరల్ బాండ్స్ ఇస్తే బెయిల్ ఎట్లా వస్తది? మీ ఇంట్లో లాయర్లు ఉన్నరు కదా వెంటనే వెళ్లి తెలుసుకో నాకు తెలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ కు మెంటల్ బ్యాలెన్స్ తప్పినట్లుంది. పిచ్చి పట్టినట్లు వ్యవహరిస్తున్నరు. దయచేసి ట్రీట్ మెంట్ ఇవ్వాలని కోరుతున్నా "అని పేర్కొన్నారు.

గుగ్గిళ్ల రమేశ్ మాట్లాడుతూ "బండి సంజయ్ చేసిన పోరాటాలవల్లే ఈరోజు కేసీఆర్ సర్కార్ ను ప్రజలు గద్దె దింపారు. గుడ్డిలో మెల్లగా పొరపాటున కాంగ్రెస్ అధికారంలోకి వచ్చారు.. అంతే తప్ప గత ఐదేళ్లలో ఏనాడూ కాంగ్రెస్ కానీ, పొన్నం కానీ పోరాటాలు చేయలేదు. పైగా పొన్నం బీఆర్ఎస్ తో కుమ్మక్కై చీకటి ఒప్పందాలు చేసుకుని పనిచేస్తున్నారు.. కరీంనగర్ ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం కాంగ్రెస్ నుండి డమ్మీ అభ్యర్థిని నిలబెడుతున్నారు.. ఎవరెన్ని కుట్రలు చేసినా బండి సంజయ్ 4 లక్షల బంపర్ మెజారిటీతో గెలవడం తథ్యం "అని పేర్కొన్నారు.



## రంగారెడ్డి జిల్లాలో మొదటి రోజు మూడు నామినేషన్లు దాఖలు

### జిల్లా రిటర్నింగ్ అధికారి శశాంక

రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, ఏప్రిల్ 18, (ప్రజా కలం)

లోక్ సభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ గురువారం ప్రారంభమైనది. చేవేళ్ళ పార్లమెంట్ నియోజక వర్గానికి సంబంధించి మొదటి రోజు మొత్తం మూడు నామినేషన్లు దాఖలు అయ్యాయని జిల్లా రిటర్నింగ్ అధికారి శశాంక తెలిపారు. సోషలిస్టు పార్టీ ఇండియా పార్టీ అభ్యర్థిగా బి వెంకట్ రమేష్ బాబు, స్వతంత్ర అభ్యర్థిగా మహమ్మద్ ముస్తాఫా రిజ్వాన్, ఇండియా ప్రజా బంధు పార్టీ అభ్యర్థిగా పాలమాకుల మధులు ఒక్కొ సెట్ చొప్పున రాజేందర్ నగర్ తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆర్ఓ కార్యాలయంలో నామినేషన్లు వేశారని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక తెలిపారు.



## నీవే నా రక్షణ -నీవే నా నిరీక్షణ

మధిర ఏప్రిల్ 18 ( ప్రజా కలం ప్రతినిధి )

భూతాపం పెరిగి పోతున్నది, భూగర్భ జలాలు ఎండి పోతున్నాయి, వాతావరణంలో విపరీతంగా మార్పులు సంభవించబోతున్నాయి అని, ఈ సంవత్సరం ఎండలు వడ గాడ్పులు ఎక్కువగా ఉండి జీవ కోటి ప్రాణికి ముప్పు వాటిల్లేటట్లు వుంది అని వాతావరణ శాఖ నిపుణులు సైంటిస్ట్ లు తెలియజేస్తున్నారు. మరీ మనం ఏమి చేద్దాం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి. ఇంటి చుట్టుప్రక్కల మొక్కలు నాటుటకు కొంచెమైనా కాళీస్థలం, సిమెంట్ గచ్చు లేకుండా కనీసం ఎటు చూసిన గజం మందం స్థలం ఉండాలి. మొక్కలు మనకు ఎంతో రక్షణను ఇస్తాయి. ఎండ వేడిమి తట్టుకోవటానికి, మంచి గాలి, చల్లని నీడను



ఇస్తూ మంచి వాతావరణం ఇస్తున్నాయి. అంతేకాక కొన్ని రకాల పండ్లు మనకు అందించటం ద్వారా ఎన్నో రకాలుగా మానవాళి మనుగడకు దోహద పడుతుంటాయి. ఇటీవల తిరుమల నుంచి తిరుపతి వచ్చే ఘాట్ రోడ్ లో ఘోరప్రమా దాన్ని నివారించినది చెట్టే. అక్కడ చెట్టులేక పోతే ఆ బస్సులోయలో పడి అందరికి ప్రమాదం జరిగి ఉండేదే. ఇలా అందరి ప్రాణాలు చెట్టు రూపంలో కాపాడటం జరిగింది. అందుకే చెట్లు నాటుదాం ప్రాణాలను కాపాడు కుందాం నీవు చెట్టు నాటకపోయినా, నీ ప్రక్కన ఉన్న మొక్కలకు చెట్లకు నీరు అందే విధంగా చూడు. అది ఇంకుడు గుంట ఐనా, నీవు వాడుకున్న నీరైనా, ఆఖరికి బట్టలు ఉతికిన నీరైనా మొక్కకు, చెట్టుకు అందేలా చూసినా చాలు. మొక్కలకు కూడా ప్రాణం ఉంటుంది జగదీష్ చంద్ర బోస్ వినరా -వినరా నరుడా. తెలుసుకోర పామరుడా. అన్నాడు సినీ కవి అలానే ఈ కాలంలో నీరు లేక సగం ఎండిపోతున్న చెట్టు దారి వెంట మానవ నాకు కొంచెం నిరు పోయవా. అని ఆత్మను గద్దిస్తున్నట్లు ఉంటుంది. ఒక సారీ ఎండిన మొక్క వైపు చూడండి, చెట్టు మాట్లాడు తున్నట్లు ఉంటుంది అని బోటానికల్ శాస్త్రవేత్త అలా నాడు జగదీష్ చంద్ర బోస్ మాటలు మనకు గుర్తుకు రావాలి. మధిర లో మన ప్రజలు కొంతమంది గృహిణులు తమ ఇండ్లలో టెర్రస్ గార్డెన్ తో పాటు అందమైన పచ్చ ధనం పరి శుభ్రత ఉట్టి పడేలా మొక్క లు పెద్ద చెట్లు పెంచటం అభినందనియం. ప్రతి ఒక్కరు ఇలా చెట్లు నాటి ప్రాణావాయువును పెంచు కోవాలి అని ప్రముఖ వైద్యులు డా. కనకపుడి అనిల్ కుమార్ షేర్ ఎన్ జి ఒ ఆశ్రమంలో మొక్కలు నాటుతూ వృక్షో వృక్షతికి స్ఫూర్తి నిచ్చినారు. మొక్కలతోనే మానవ మనుగడ సాధ్య సోషల్ వర్కర్ సిరాజుద్దిన్ మొక్కలు పెంపకం మానవ మనుగడతో పెన వేసుకొన్నది అని, ప్రతి ఒక్కరు చెట్లు పెంపకంపై శ్రద్ధ చూపాలి అని, చెట్లు లేనిదే మనం ఉండలేము అని, పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని ప్రముఖ సోషల్ వర్కర్ సిరాజుద్దీన్ అన్నారు. అదే విధంగా వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగిని పంతంగి సంధ్య తమ ఇంటి వద్ద వంద మొక్కలతో చెట్లు పెంచుతు మొక్కలు పంచుతూ పచ్చధనం పరిశుభ్రతకు చేయూత అందిస్తున్నారు. అదేవిదంగా లంకా కరుణ లియోనా బి ఎస్ సి నర్సింగ్ చదువుతూ మొక్కలు నాటటం మొక్కలు గురించి తెలియ పరిచటం మొక్కలు పెంపకం గురించి తోటి విద్యార్థులకు అవగాహన పరచటం ప్రజలకు చెట్లు విలవ గురించి తెలియ జేస్తున్నారు. ఏది ఏమైనా జీవ కోటి ప్రాణులు ఆయురారోగ్యాలతో ఉండి ఆయుష్ కాలం పెరగాలి, నీటి కొరత లేకుండా భూగర్భ జలాలు పెరగాలి అంటే నీటిని పొదుపుగా వాడుకుంటూ ప్రతి ఒక్కరు పర్యావరణ ం కాపాడు కోవటం కోసం మొక్కలు నాటాలి అని సమాజ హితం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అని ప్రముఖ సామాజిక సేవకుడు మధిర ఆశ మిత్ర ఆరోగ్య పరివేక్ష కుడు లంకా కొండయ్య సమాజానికి ఈ సందేశం హృదయ పూర్వకంగా తెలియపరిస్తున్నారు.

## పంద్రాగస్టులోపు రూ.2 లక్షల

# రుణమాఫీ పెద్ద బోగస్

- వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వలేనోడు, తాలు, తరుగు లేకుండా వడ్లు కొనలేనోడు
- రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామంటే నమ్మేదెవరు?
- కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులను ఎన్నడైనా చూశారా?
- ఏనాడైనా ప్రజల కోసం ఒక్క పోరాటమైనా చేశారా?
- ఆ రెండు పార్టీలది రెండో స్థానం కోసం ఆరాటమే
- బీజేపీ బంపర్ మెజారిటీతో గెలుపు ఖాయం
- 6 గ్యారంటీల మోసాలపై చర్చ జరుగకుండా దారి మళ్లించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కుట్ర
- ఆ రెండు పార్టీలకు శ్రీరాముడి పేరు వింటేనే వణుకు పుడుతోంది
- మేం శ్రీరాముడి భక్తులం.. వాళ్లకు దమ్ముంటే బాబర్ పేరుతో జనంలోకి వెళ్లాలి
- కొడిమ్యాలలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ హాట్ కామెంట్స్ సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరిన వివిధ పార్టీల నాయకులు



కరీంనగర్ ఏప్రిల్ 18 (ప్రజాకలం ప్రతినిధి):

"వంద రోజుల్లో 6 గ్యారంటీ లను అమలు చేస్తామని హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ మళ్లీ ఎన్నికలు రావడంతో 'ఇప్పుడు ఓటేయండి. ఆగస్టు 15లోపు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పడం పెద్ద బోగస్" అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ అని మండిపడ్డారు. "రైతులు ఆరుగాలం పండించిన వడ్లకు రూ.500 బోనస్ కూడా ఇవ్వలేనోడు తాలు, తరుగు, తేమ లేకుండా వడ్లు కొనలేనోడు.. ఏకంగా రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామంటే నమ్మేదెవరు?" అంటూ మండిపడ్డారు.. ఇండ్లు లేని పేదలకు ఇండ్ల జాగాతోపాటు రూ.5 లక్షల ఆర్థిక సాయం చేస్తామని, మహిళలకు నెలనెలా రూ.2,500లు అకౌంట్లో జమ చేస్తామని, విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు ఇస్తామని, వృద్ధులు, వికలాంగులకు రూ.4 వేల పెన్షన్ ఇస్తామని నమ్మించి మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ అని దుయ్యబట్టారు. 6 గ్యారంటీలపై నిలదీయాల్సిన బీఆర్ఎస్ పార్టీ నేతలు తాము చేసిన అవినీతిని కప్పిపుచ్చుకు నేందుకు కాంగ్రెస్ తో కుమ్మక్కయారని విమర్శించారు. అందులో భాగంగానే 20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తనకు టచ్ లో ఉన్నారని కేసీఆర్ చెబుతుంటే 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు టచ్ లో ఉన్నారని సీఎం చెబుతూ 6 గ్యారంటీలపై ప్రజల్లో జరుగుతున్న చర్చను దారి మళ్లించే కుట్రకు తెరదీశారని మండిపడ్డారు..

చొప్పదండి నియోజకవర్గం కొడిమ్యాలకు విచ్చేసిన బండి సంజయ్ కుమార్ సమక్షంలో గౌరపూర్, దమ్మయ్యపేట, కొడిమ్యాల, నాచుపల్లి, హిమ్మత్ నగర్ లకు చెందిన వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బోడిగె శోభ, స్థానిక నాయకులతో కలిసి బండి సంజయ్ మాట్లాడారు . కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ బీజేపీ బంపర్ మెజారిటీతో గెలవబోతోంది. రాజకీయాలతో సంబంధం లేని యువత సైతం ఇదే చెబుతోంది. ముఖ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణులు కూడా బీజేపీకి ఓటేయాలని భావిస్తున్నారు. మోదీ పాలనలోనే దేశం సురక్షితంగా ఉంటుందని దేశమంతా నమ్ముతోంది. కరీంనగర్ లో రూ.12 వేల కోట్లతో అభివృద్ధి చేసిన. అయినా కొంతమంది అడ్డగోలుగా మొరుగుతున్నరు. వాళ్ల తీరును చూసి ప్రజలు ఛీదరించుకుంటున్నారనే విషయాన్ని గుర్తించకపోవడం వాళ్ల మూర?త్వం.

కాంగ్రెస్ అభ్యర్థిని మీరెప్పుడైనా చూశారా? మీకెప్పుడైనా కలిశారా? బీఆర్ఎస్ అభ్యర్థి ఎన్నడైనా మిమ్ముల్ని కలిశారా?... తనకు తాను స్వయం ప్రకటిత మేధావిగా చెప్పుకుంటారు.. ఆయనను సొంత పార్టీ కార్యకర్తలే పట్టించుకోవడం లేదు కార్యకర్తలు, నాయకులను కూడా గుర్తు పట్టలేని మేధావి ఆయన. ఈ రెండు పార్టీల నేతలు ఒక్కటయ్యారు. వ్యాపారాలు చేసుకుంటారు. ఎన్నికలప్పుడే మీ వద్దకు వస్తారు. పైసలు ఖర్చు పెట్టి గెలవాలనుకుంటారే తప్ప ఏనాడైనా దళితులు, బీసీలు, రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగుల పక్షాన పోరాడారా? ఎన్నడైనా లాఠీ దెబ్బలు తిన్నారా? ప్రజా సమస్యలపై కొట్లాడి జైలుకు పోయారా? ఏనాడైనా పాదయాత్ర, ప్రజాహిత యాత్ర చేసి కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా ఉన్నారా? డబ్బు సంపాదించడమే పనిగా పెట్టుకుని ఆస్తులు సంపాదించుకోవడం, ఎన్నికల్లో డబ్బులు ఖర్చు పెట్టి ప్రజల దృష్టిని మళ్లించుకోవడం తప్ప వీళ్లు చేసిందేమిటి? నేను ప్రజల కోసం అలుపెరగని పోరాటాలు చేసిన. నాపై వందకుపైగా కేసులున్నా జనం కోసం పోరాడుతనే ఉన్నా మరి వాళ్లేం చేశారు.. కాంగ్రెస్ పార్టీ వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని హామీలిచ్చి మోసం చేశారు. ఇప్పుడు ఎన్నికలు రావడంతో ఇప్పుడు ఓటేయండి. ఆగస్టు 15లోపు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామంటూ మరో మోసానికి తెగబడ్డారు.వడ్లకు రూ.500 బోనస్ కూడా ఇవ్వలేనోడు తాలు, తరుగు లేకుండా వడ్లు కొనలేనోడు.. ఏకంగా రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామంటే నమ్మేదెవరు?

ఇండ్లు లేని పేదలకు ఇండ్ల జాగాతోపాటు రూ.5 లక్షల ఆర్థిక సాయం చేస్తామని ప్రజలను మోసం చేసిన పార్టీ కాంగ్రెస్.

ఈ దేశం బాగుపడాలంటే పేదల బతుకులు మారాలంటే, దేశం ప్రపంచంలోనే నెంబర్ వన్ కావాలంటే నరేంద్రమోదీ ప్రధాని కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కరీంనగర్ లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండో స్థానం కోసమే పోటీ పడుతున్నయ్. ప్రభుత్వ, ప్రైవేటు, మీడియా సంస్థలు సహా ఏ సర్వే చూసినా బీజేపీ బంపర్ మెజారిటీతో గెలవబోతోందని చెబుతున్నయ్. బీజేపీకి ఆ రెండు పార్టీలు దరిదాపుల్లో కూడా లేవు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు శ్రీరాముడి పేరు చెబితే భయం పట్టుకుంది. కేటీఆర్ ఏకంగా రాముడిని మొక్కే బీజేపీని తొక్కాలని అంటున్నరు. అంటే రాముడి భక్తులను తొక్కుతాననంటే చూస్తూ ఊరుకుందామా? కాంగ్రెసోళ్ల కూడా రాముడి పేరు వింటే వణికిపోతున్నరు. బీజేపీ బరాబర్ రాముడి పేరుతో ప్రజల్లోకి వెళతాం.. కాంగ్రెస్ కు చేతనైతే బాబర్ పేరుతో జనంలోకి వెళ్లాలి .

## పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జి కి సన్మానం



మెట్ పల్లి, ఏప్రిల్ 18(ప్రజాకలం ప్రతినిధి) :మల్లాపూర్: పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జి గా నియమితులైన వాకిడి సత్యం రెడ్డిని గురువారం పలువురు కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మల చిన్న రెడ్డి తో పాటు ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఫిషేర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి గజ్జి రమేష్ , కూన గోవర్ధన్, ఎన్నెడ్ల రాములు,రాజేష్ ,యండి రఫీ, గోపిడి నరేష్ తదితరులు పాల్గొన్నారు. కాగా తన నియమాకానికి సహకరించిన టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు ను రాష్ట్ర కిసాన్ సెల్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి సన్మానించారు.

## ఘనంగా సీతారాముల పట్టాభిషేకం



మెట్ పల్లి, ఏప్రిల్ 18(ప్రజాకలం ప్రతినిధి) : పట్టణంలోని కోదండ రామాలయంలో బుధవారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అనంతరం గురువారం సీతా రాముల పట్టాభిషేకం ఘనంగా నిర్వహించారు. శ్రీరాముడు పట్టాభిషేక కార్యక్రమానికి పురోహితులు రమాకాంత్ చారి ఆధ్వర్యంలో ఘనంగా పట్టాభిషేక కార్యక్రమం నిర్వహించారు. పట్టాభిషే కార్యక్రమానికి భక్తులు అత్యధిక మంది పాల్గొని పట్టాభిషేక కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మహాజన్ నర్సింలు, ఎస్ ఆర్ ఎస్ పి ఈ ఈ వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ చారి, ఆర్మూర్ పోచయ్య పర్మి నర్సయ్య, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## పేకాట రాయుల అరెస్ట్



మెట్ పల్లి, ఏప్రిల్ 18 (ప్రజాకలం ప్రతినిధి) : ఏఎస్ ఆర్ తాండలో రాత్రి పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు స్థావరం పై దాడి చేసి, పేకాట ఆడుతున్న అయిదుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ. 8000 నగదు, వాహనాలు, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ చిరంజీవి తెలిపారు. ఈ దాడుల్లో కొందరు పారిపోగా వారిపై కేసు నమోదు చేసి గాలిస్తున్నట్లు తెలిపారు. సంత. లింగారెడ్డి, గుగులోతు గంగాదాస్, ఏలేటి రాజేందర్,కాటిపిల్లి. రమేష్ రెడ్డి ,వెల్మ రాజు,లక్ష్మణ్, సుధీర్, నర్సారెడ్డి, కోటగిరి సురేష్ ,కుంచపు రమేష్ , ఏలేటి. గంగారెడ్డి, కిషోర్, మనీషర్ రావు, నీలకంఠం తదితరులు ఉన్నారని ఎస్ఐ వెల్లడించారు

## బకాయిలు ఇప్పించండి

### - కమిషనర్ కు మున్సిపల్ కార్మిక సంఘం నాయకుల విన్నపం



మెట్ పల్లి, ఏప్రిల్ 18 (ప్రజాకలం ప్రతినిధి) : 142 మంది కి రావాల్సిన రూ. 21400 రూపాయల బాకాయిలు వెంటనే ఇప్పించాలని గురువారం మెట్ పల్లి మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు కమిషనర్ కు ఒక వినతి పత్రాన్ని అందజేశారు. అలాగే ఎండలు కూడా చాల విపరితంగా ఉన్నందున కొంత సమయన్ని తగ్గించాలని ఇచ్చిన వినతిపత్రం లో కోరారు. ఉదయం 5 నుండి 12 గంటల వరకు విధులు నిర్వహించేందుకు సహకరించాలన్నారు. ఉదయం 5 నుండి 10 గంటల వరకు చేస్తాం సాయంత్రం 4 నుండి 6 గంటల వరకు చేస్తామన్నారు. ఆటోడ్రైవర్లక్ ఉదయం 5 నుండి 1కి వరకు విధులు నిర్వాహించుకునే అవకాశం కల్పించాలన్నారు. బండ్ల పైవున్న లేబర్స్ ని 10 గంటల వరకు వార్డులోని క్రింద చేత్త ఇండ్లలోని చేత్త తీయుటకు ఉంచి వారిని 26 మందిని 14 వరకు చెట్ల పనికిగాని ఇంకా ఎద్దైన పనికి తీసుకోవలన్నారు. పాత పిఆర్సి బాకాయిల కోసం గత రెండు సంవత్సరాలుగా అడుగుతున్న ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. ఈ నెల 30 తారీఖు లోపు ఇవ్వాలని కోరారు. లేదంటే సమ్మె కి దిగుతమని హెచ్చరించారు.

## నూతన కార్య వర్గం ఎన్నిక

మెట్ పల్లి, ఏప్రిల్ 18 (ప్రజాకలం ప్రతినిధి) :అరపేట అల్ ఇండియా అంబెద్కర్ యువజన సంగం గ్రామ శాఖ సమావేశం ను గురువారం నిర్వహించారు. ఉపాధ్యక్షుడు మేకల సాగర్ బాబు అధ్యక్షతన జరుగగా. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు మేకల హన్మాండ్లు హాజరై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగావెంకట్,ఉపాధ్యక్షునిగా జంగు రంజిత్. కార్యదర్శి గా రితేష్ , సహాయ కార్యదర్శి గా నీరజ్, కోశాధికారిగా రాజు, లీగల్ అడ్వైజర్ గా శేఖర్ తో పాటు 11 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని పలువురు అభినందించారు

## ఉచితాలు కాదు చట్ట సభల్లో

# బీసీలకు రిజర్వేషన్లు కావాలి

### - బీసీ సంక్షేమ సంఘం డిమాండ్..



కరీంనగర్ ఏప్రిల్18 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి): దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ప్రజలకు ఉచితాలు ఇవ్వడం కాదు చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు అమలుకు చట్టం చేస్తామని హామి ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ లు కోరారు. గురువారం కరీంనగర్ లోని జ్యోతి నగర్ లోని బీసీ సంఘం కార్యాలయంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధికార ప్రతినిధి దుంపటపల్లి మురళీ అధ్యక్షతన నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిలుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ దేశంలోని 70 కోట్ల మంది బీసీల ఆకాంక్షలను ప్రతి జాతీయ పార్టీ పరిగణనలోకి తీసుకొని వారి మ్యానిఫెస్టోలో చేర్చాలని కోరారు. బీజేపీ ఎన్నికల మ్యానిఫెస్టోలో బీసీ ల ఊసే ఎత్తక పోవడం ఆ పార్టీకి బిసిలపై ఉన్న వ్యతిరేక వైఖరికి నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తన మ్యానిఫెస్టోలో బీసీలకు చట్ట సభల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించే డిమాండ్ చేర్చక పోతే ఆ పార్టీ కూడా బీసీల వ్యతిరేకమని ఎన్నికల్లో ఆ పార్టీ నీ కూడా బీసీలు బొంద పెట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. కరీంనగర్ జిల్లాలోనీ బీసీ ఆల్ ఇండియా సేవా సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ గా చెప్పుకునే వ్యక్తి బీసీ ఉద్యమకారులను కించపరిచే విధంగా మాట్లాడడం మానుకోవాలని
లేనిపక్షంలో బీసీల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో బీసీ సంక్షేమ సంఘం మహిళా ప్రధాన కార్యదర్శి దేవరకొండ సంతోషిని , సరోజన , మనోజ్ కుమార్, మెరుగు రవి తదితరులు పాల్గొన్నారు.

## మా భూమిని కాపాడండి మహాప్రభో..



రుద్రంగి, ఏప్రిల్ 18, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్లా జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని శివాలయం ఎదురుగా ఉన్న 966/%దీ%, 940 సర్వె నంబర్ల గల భూయాజమానులు పడాల సురేష్, పడాల కవిత, చిలగాని రాజు, మహమ్మద్ చాంద్ పాష, పడాల అరుణ అనే వీరు ఇంటి నిర్మాణం కోసం గతంలో స్థలం ఒకరి వద్ద నుండి కొనుగోలు చేయగా ఇంటిని నిర్మాణం కోసం గ్రామపంచాయితీ పర్మిషన్ తీసుకొని పనులు మొదలు పెట్టగా ఒక స్థానిక నాయకుడు ఇది నా స్థలం అంటూ మీరు ఎలా ఇండ్లు కడుతారంటూ పనులు ఆపారని, ఈ విషయంపై కోర్టుకు అన్ని ఆదారాలతో వెళ్ళామని, కోర్టు మాకు అనుకూలంగా తీర్పునిచ్చిన ఆ నాయకుని ఆగడాలకు అంతులేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంతో కష్టపడి ఈ స్థలం కొనుగోలు చేసామని, ఈ భూమి ఒకరి నుండి ఒకరికి ఇద్దరి తర్వాత మేము కొనుగోలు చేసామని, ఒక వేళా ఆ నాయకునికి ఇక్కడ భూమి ఉండి ఉంటే అప్పుడు ఎందుకు ఆపలేదని మండిపడుతున్నారు. ఎందుకంటే మేము పేదవారమని, మమ్మల్ని ఏం చేసిన ఎవరు పట్టిచ్చుకునే వారు లేరనే ఉద్దేశ్యంతో, రాజకీయ అండదండలతోనే అన్ని ఆదారాలు మా దగ్గర ఉన్నప్పటికిని మాకు అడ్డు వస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని కోరుతున్నారు. ఈ విషయంపై గ్రామపంచాయితీ కార్యదర్శిని ఫోన్ ద్వారా వివరణ కోరగా భూయజమానులు కోర్టుకు పోయిన విషయం వాస్తవమే కాని కోర్టు ఎలాంటి తీర్పును ఇయ్యలేదు, ఈ విషయంపై విచారణ జరుపాలని డిపివో కు కోర్టు తెలుపగా, డిపివో ఆదేశాల మేరకు మోఖ వద్దకు వెళ్ళి భూమి సర్వే చేసి పై అధికారులకు పంపామని, పై అధికారుల నుండి ఆదేశాలు రావల్సి ఉందని అన్నారు.

## అగ్నిప్రమాదాల నియంత్రణపై అవగాహన

### పెట్రోల్ బంక్ ల్లో మాక్ డ్రిల్ - పెద్దపల్లి అగ్ని మాపక అధికారి డి.శ్రీనివాస్



పెద్దపల్లి,ఏప్రిల్ 18:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి పట్టణంలో ఉన్న పలు పెట్రోల్ బంక్ లలో గురువారం ఉదయం అగ్ని ప్రమాదాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందనీ పెద్దపల్లి అగ్ని మాపక అధికారి డి.శ్రీనివాస్ తెలిపారు. పెద్దపల్లి పట్టణంలోని వి.ఎల్.జి మల్లేశం,విజయలక్ష్మి ఫిల్లింగ్ స్టేషన్,శ్రీ రాజరాజేశ్వర ఫిల్లింగ్ స్టేషన్,జకోటియా ఫిల్లింగ్ స్టేషన్ నందు అగ్ని ప్రమాదాల నియంత్రణకు ఏర్పాటు చేసిన ఫైర్ సేఫ్టీ సిస్టమ్ ను పరిశీలించి, అగ్ని ప్రమాదాల నియంత్రణకు అవసరమైన పరికరాలు నిబంధనల మేరకు అందుబాటులో ఉంచుకోవాలని,అగ్ని ప్రమాదాల నేపథ్యంలో వాటిని వినియోగించాల్సిన తీరుపై సిబ్బందికి అవగాహన కల్పించామని ఆయన తెలిపారు. పెట్రోల్,డీజిల్,ఎలక్ట్రికల్ ఫైర్ జరిగినప్పుడు తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై అవగాహన కల్పించడం జరిగిందనీ తెలిపారు. పెట్రోల్ పంపులలో పనిచేసే సిబ్బందికి ఫైర్ ఎక్స్టింగిషర్లు ఎలా వాడాలో పూర్తిగా తెలిసి ఉండాలని,దీనికి సంబంధించి యాజమాన్యం పూర్తి బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్ మాన్ మహేందర్ రెడ్డి,డ్రైవర్ ఆపరేటర్ జి.శ్రీనివాస్,పెద్దపల్లి స్టేషన్ అగ్నిమాపక సిబ్బంది శ్రావణ్ కుమార్,ప్రవీణ్ కుమార్,హెూమ్ గార్డు ఎండి. అజ్జు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు చేరుకున్న ఎన్నికల వ్యయ పరిశీలకులు



పెద్దపల్లి,ఏప్రిల్ 18:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలో అభ్యర్థుల ఎన్నికల ప్రచార ఖర్చులు పరిశీలించేందుకు ఎన్నికల కమీషన్ కేటాయించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు జిల్లాకు చేరుకున్నారు. భారత ఎన్నికల కమీషన్ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి ఎన్నికల వ్యయ పరిశీలకులుగా సమీర్ నైరంతర్యాను ఎన్నికల వ్యయ పరిశీలకులు గా నియమించడం జరిగింది. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి,జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తన చాంబర్ లో అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి ఎన్నికల వ్యయ పరిశీలకులతో ప్రత్యేకంగా సమావేశ మయ్యారు. జిల్లాలో ఎన్నికల ఖర్చుల నమోదు కోసం ఏర్పాటు చేసిన ఫ్లైయింగ్ స్క్వాడ్,స్టాటిక్ సర్వేలెన్సు,వీడియో సర్వేలెన్సు,వీడియో వ్యూయింగ్ బృందాలు వాటి పనితీరు తదితర అంశాలను కలెక్టర్ ఎన్నికల పరిశీకులకులకు వివరించారు. అనంతరం సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రాన్ని ఎన్నికల వ్యయ పరిశీలకులు పరిశీలించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై,1950 టోల్ ఫ్రీ నెంబర్,సి విజల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను కంట్రోల్ రూమ్ ద్వారా క్షేత్రస్థాయి సిబ్బందికి ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ పరిష్కరిస్తున్నామని కంట్రోల్ రూమ్ నోడల్ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి ఎన్నికల వ్యయ పరిశీలకులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డి.సి.ఓ. శ్రీమాల, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి,సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏ.డి శ్రీనివాస్,జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు,సోషల్ మీడియా ఇంచార్జీ నరహరి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రామాజీపేట గ్రామంలో జోరుగా సాగుతున్న బిజెపి ప్రచారం



రాయికల్,ఏప్రిల్ 18(ప్రజాకలం ప్రతినిధి) రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో మోదీ తోనే అభివృద్ధి అనే కార్యక్రమం చేపట్టి గ్రామంలో ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఇందులో భాగంగా గ్రామ అధ్యక్షుడు బోయిని నరేందర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో కేంద్ర నిధులు అనేక సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధికి తోడ్పడుతున్నాయని, మోడీతోనే దేశ అభివృద్ధి జరుగుతుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో,బూతు అధ్యక్షులు ఎనుగంటి నాగరాజు,ఇద్దాం గంగిరెడ్డి ,గ్రామ నాయకులు కోల శంకర్,కంటే భూమేష్ మూడ పెల్లి రమేష్ ,ఇద్దాం స్వామి రెడ్డి,దొంతుల ప్రసాద్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పై దాడి చేసున

# కేసులో నిందితుడి అరెస్టు




రుద్రంగి, ఏప్రిల్ 18, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి ఫారెస్ట్ బీట్ అధికారి అయిన బాలకృష్ణ మరియు ఫారెస్ట్ వాచర్ గడ్డరాని రాజుతో కలిసి మండలంలోని మానాల గ్రామ పరిసర ప్రాంతాలలోని అడ్డబోర్ తండా గ్రామ సమీపంలో అడవిలో గస్తీ తిరుగుతుండగా అడ్డబోర్ తండా గ్రామానికి చెందిన లావుడియా సంతోష్ ( 41) అన్ వ్యక్తి ప్రభుత్వ ఉద్యోగి విధులకు ఆటంక పరుస్తూ ఫారెస్ట్ బీట్ అధికారిని అడ్డగించి, బూతు మాటలు తిట్టి రాళ్లతో దాడి చేయగా ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ బాలకృష్ణకు మరియు అతనితోపాటు ఉన్న రాజుకు గాయాలు అయ్యాయి. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేసి నిందితుడు అయిన లావుడియా సంతోష్ ను అరెస్టు చేసి రిమాండ్ చేసామని ఎస్ఐ సిరిసిల్ల అశోక్ తెలిపారు.

## తొలి రోజు నాలుగు నామినేషన్లు స్వీకరణ

### - పెద్దపల్లి పార్లమెంటు రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్



పెద్దపల్లి,ఏప్రిల్18:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గంలో తొలి రోజు 4 నామినేషన్లు స్వీకరించినట్లు పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 02-పెద్దపల్లి ఎస్సీ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో స్వతంత్ర అభ్యర్థులు దూడ మహిపాల్,దుర్గం రాజ్ కుమార్,నూకల నవీన్,అక్కపాక తిరుపతి లు తలా ఒక సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## భూగర్భ జలాలు పెంపోందించడం మనందరి బాధ్యత

### - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



పెద్దపల్లి,ఏప్రిల్ 18:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) భూ గర్భ జలాలను పెంపోందించడం మనందరి బాధ్యత అని,ఇందులో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇంకుడు గుంతలను నిర్మిస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ తో కలిసి ఇంకుడు గుంతల నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రాబోయే వర్షాకాలంలో కురిసే ప్రతి వర్షపు నీటి చుక్కను ఒడిసి పట్టుకుని భూ గర్భ జలాలను పెంపోందించుకోవడం చాలా ముఖ్యమని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ వద్ద వర్షపు నీటిని ఇంకేలా చేసేందుకు వీలుగా 19 స్పాట్లను గుర్తించి ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టామని, వచ్చే వర్షాకాలం నాటికి ఈ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వాటర్ హార్వెస్టింగ్ లో భాగంగా మనమంతా ఇంకుడుగుంతలను నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆర్.రవీందర్,జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత,కలెక్టరేట్ ఏ.ఓ శ్రీనివాస్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

### - పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్




పెద్దపల్లి,ఏప్రిల్ 18:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) భారత ఎన్నికల కమీషన్ నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం లోక్ సభ ఎన్నికలకు ఏప్రిల్ 18న గురువారం నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని పార్లమెంటరీ స్థానాలకు ఎన్నికల కమీషన్ నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం నాల్గవ విడతలో ఎన్నికలు జరుగుతున్నాయని,ఇందులో భాగంగా పెద్దపల్లి పార్లమెంటరీ స్థానానికి గురువారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేశామని అన్నారు. ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతుందని,ప్రభుత్వ పని దినాలలో ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని రిటర్నింగ్ అధికారి చాంబర్ వద్ద నామినేషన్లు స్వీకరించనున్నట్లు,ఏప్రిల్ 26 న నామినేషన్ల స్క్రూటీని,ఏప్రిల్ 29 వరకు ఉప సంహరణ గడువు ఉంటుందని,మే 13న పోలింగ్, జూన్ 4న ఫలితాలు వెల్లడి కానున్నాయని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

# బీసీ సంక్షేమ సంఘం ఉప అధ్యక్షుడు నియామకం



రాయికల్,ఏప్రిల్ 18(ప్రజాకలం ప్రతినిధి) రాయికల్ మండల బీసీ సంక్షేమ సంఘం ఉప అధ్యకులు గా కుమ్మరి పల్లి గ్రామానికి చెందిన తునికి నాగారాజ్ ను నియమించినట్లు మండల అధ్యకులు బండారి సాయిరాజ్ గౌడ్ తెలిపారు బిసి సంక్షేమం దిశగా సామజిక సేవ రంగాలలో నిరంతరం కృషి చేస్తున్న నాగరాజ్ సేవలు అభినందనీయం అని అన్నారు.

## ధర్మపురి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశానికి బయలుదేరిన
# గుల్లకోట కాంగ్రెస్ కార్యకర్తలు



ఎండపల్లి : ఏప్రిల్ 18 ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామం నుండి 30 మంది కాంగ్రెస్ కార్యకర్తలు ధర్మపురి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశానికి పెద్దపల్లి ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ఎన్నికల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపుమేరకు తరలి వెళ్లినట్లు గుల్లకోట కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బిసగోని సత్యం తెలిపారు ఈ సందర్భంగా గ్రామ శాఖ ఉపాధ్యక్షులు గోనె సంతోష్ ప్రధాన కార్యదర్శి గొల్లపెల్లి శంకరయ్య కాంగ్రెస్ నాయకులు గొల్లపెల్లి మల్లేశం ద్యావ మహిపాల్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి భూసారపు భూమయ్య యూత్ అధ్యక్షులు గోనె సురేష్ గోనె జలంధర్ జంగిలి లక్ష్మణ్ సుంచు లింగయ్య దావుల సాంబయ్య అమరగొండ లచ్చయ్య బిసగోని అంజి బిసగోని మహేష్ ఉప్పులేటి సాయి వనం లక్ష్మణ్ వనం భీమరాజు ఆవునూరి సతీష్ చొప్పరి రాజయ్య బుర్ర అంజయ్య బిసగోని చంద్రయ్య అరిగెల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# కొత్తపేటలో బిజెపి ఇంటింటా ప్రచారం



ఎండపల్లి : ఏప్రిల్ 18 ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామంలో ఈరోజు బిజెపి లాభార్ది సంపర్క్ అభియాన్ కార్యక్రమం చేపట్టడం జరిగిందని బిజెపి మండల శాఖ అధ్యక్షులు రావు హనుమంతరావు తెలిపారు ప్రధానమంత్రి మోడీజీ 10 సంవత్సరాలు చేసిన అభివృద్ధి పనులను బిజెపి కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయడం జరిగింది ఈ ప్రచారంలో భాగంగా మోడీ ప్రభుత్వంలో ఎవరు లబ్ధిదారో వారి ఇంటికి వెళ్లి కలిసి మళ్ళీ మా ప్రభుత్వానికి ఒక అవకాశం ఇవ్వాలని ఈ సందర్భంగా బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు కలిసి ఎండపల్లి మండల బిజెపి అధ్యక్షులు రావు హనుమంతరావు ఆధ్వర్యంలో బిజెపి కార్యకర్తలు నాయకులు మాజీ సర్పంచ్ కొమ్ము రాంబాబు కలిసి ఇంటింటికి తిరుగుతు ప్రచారం చేశారు

# సమాజ్ వాది పార్టీకి రాజీనామా



పెద్దపల్లి,ఏప్రిల్ 18:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) సమాజ్ వాది పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, పదవులకు రాజీనామా చేస్తున్నట్టు మారం తిరుపతి యాదవ్ ప్రకటించారు. పెద్దపల్లిలోని తన నివాసంలో సుల్తానాబాద్ అధ్యక్షులు సదానందం యాదవ్, పెద్దపల్లి అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్,జూలపల్లి అధ్యక్షుడు మారం వెంకటరమణ యాదవ్,ఎలిగేడు అధ్యక్షులు తంగేళ్ల శ్రీనివాస్ యాదవ్, కాల్వశ్రీరాంపూర్ అధ్యక్షులు తాత రాజు యాదవ్, ఓదెల అధ్యక్షులు ఐలయ్య యాదవ్ లతో కలిసి సమావేశమై రాజీనామ చేస్తున్నట్లు ప్రకటన చేశారు. తమ రాజీనామా పత్రాలను పార్టీ జాతీయ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ కు పంపించినట్లు పేర్కోన్నారు.

# అక్రమ మద్యం లభ్యం కేసు నమోదు చేసిన ఎస్ఐ జి. వెంకన్న

ఏప్రిల్ 18, ప్రజాకలం ప్రతినిధి. (వరంగల్/పర్వతగిరి) గురువారం సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో అక్రమంగా మద్యం అమ్ముతున్నారననే సమాచారం మేరకు కొంకపాక క్రాస్ రోడ్ వద్ద సాయి దాబా నందు మూడు రమేష్ తండ్రి బిక్న 36 సంవత్సరాలు వృత్తి వ్యాపారం నివాసం మూడెత్తుల తండా వ్యక్తి యొక్క దాబా నందు తనిఖీ చేయగా 3300 విలువ గల మద్యం లభ్యం కాగా పర్వతగిరి ఎస్సై జి. వెంకన్న కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టనైనది.



# సమస్త మానవాళికి మార్గదర్శకం ఖురాన్

## - ఘనంగా ఈద్ మిలాప్ వేడుకలు

పెద్దపల్లి,ఏప్రిల్ 18: (ప్రజాకలం జిల్లా ప్రతినిధి) మానవ జీవన పరమార్ధం,సర్వ మానవ సోదర్భావం,సౌభ్రాతృత్వం,రంజాన్ నెలలో ఉపవాసాలు,తదితర విషయాల పై జమాత్-ఇ- ఇస్లామీ హింద్ జిల్లా అద్యక్షుడు ముజామిల్ ఇర్ఫాన్ అద్యక్షత న పట్టణ అద్యక్షుడు ఎం.ఎ.హెచ్ జావీద్ ఆద్వర్యంలో స్థానిక ఎంబీ గార్డెన్ అవరణ లో ఈద్ మిలాప్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ,జమాత్-ఇ-ఇస్లామీ హింద్ రాష్ట్ర అసిస్టెంట్ డైరెక్టర్ ఆరీఫ్ ఇర్ఫాన్ హాజరయ్యారు. ముందుగా రంజాన్ మాసంలో ఖురాన్ విశిష్టతపై నిర్వహించిన పోటీల్లో గెలిపొందిన మూస్లీం విద్యార్థినీలకు గడ్డం వంశీకృష్ణ చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం జమాత్-ఇ- ఇస్లామీ హింద్ విద్యాశాఖ రాష్ట్ర అసిస్టెంట్ డైరెక్టర్ ఆరీఫ్ ఇర్ఫాన్ మాట్లాడుతూ భారత దేశము కుల మతాలకు అతీతంగా మానవులు అంతా సమానమేనని,అందరు కరుణ,దయాగుణం,క్షమాగుణంతో మెలగాలని పవిత్ర ఖురాన్ గ్రంధము భోదిస్తున్నదని తెలియపరిచారు. ఈపవిత్ర రంజాన్ మాసంలో రోజూ ఉపవాసం ఉండటం వలన ఆరోగ్యంతో పాటు, దైవభక్తి,ఇతరులపై సమాన భావం కలుగుతుందని పేర్కొన్నారు. పవిత్ర ఖురాన్ గ్రంధము సమస్త మానవాళికి మార్గదర్శకమని వారు తెలిపారు.

**కాకా స్ఫూర్తితో అన్నివర్గాల ప్రజలకు సేవలందిస్తా**

**-పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీకృష్ణ**




భారత దేశంలో మాత్రమే సర్వమత సమ్మేళనం ఉంటుందని,విభిన్న మతాలు మరియు సంస్కృతుల గురించి తెలుసుకోవడానికి మరియు వివిధ రంగాల నుండి కొత్త స్నేహితులను ఏర్పరుచుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. మాజీ కేంద్ర మంత్రి గడ్డం వేంకట స్వామి (కాక) నాలుగు సార్లు పెద్దపల్లి ఎంపీగా,కేంద్ర మంత్రిగా ఈ ప్రాంత ప్రజలకు ఎనలేని సేవలందించారని గుర్తుచేశారు. కాకా స్ఫూర్తితో ఈ ప్రాంత ప్రజలకు విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రజల దాహార్థిని తీర్చేందుకుగాను బోరుబావులను నిర్మించడం తోపాటు అనేక సేవాకార్యక్రమాలను చేపట్టామన్నారు. తాము అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల మద్యే ఉంటూ ప్రజా సేవాచేేసస్తానే ఉంటామన్నారు. అన్నివర్గాల ప్రజలకు సేవలందిచాలనే పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచానని ఈ ప్రాంత ప్రజలు తనను ఆదరించి గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జమాత్-ఇ-ఇస్లామీ హింద్ పట్టణ అధ్యక్షులు ఎం.ఎ.హెచ్.జావీద్,నయ్యద్ అయాజ్,ఇక్బాల్ ఉస్సేన్,మాజీ మున్సిపల్ చైర్మన్ ఎలువాక రాజయ్య,కాంగ్రెస్ నాయకులు మందల సత్యనారాయణ రెడ్డి,తాడూరి శ్రీమన్నారాయ,ఎరుకల రమేష్, డాక్టర్ మల్లేశం,ఘన్ శ్యాం శారదా, సయ్యద్ మస్రత్,బొంకూరి కైలాసం, న్యాయవాది మల్లారెడ్డి,రామచంద్ర మిషన్ శిక్షలు రవిందర్ రెడ్డి,బాలసాని సతీష్ గౌడ్,ఉనుకొండ శ్రీధర్ పటేల్ తోపాటు పెద్ద సంఖ్యలోముస్లీంలు,ముస్లీం మహిళలు, హిందూ సోదరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే సంక్షేమం, అభివృద్ధి

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి - కాంగ్రెస్ పార్టీ లోకి బర్ల సాయన్న
## - పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

మెట్ పల్లి, ఏప్రిల్ 18 (ప్రజాకలం ప్రతినిధి) :: దళిత నాయకుడు బర్ల సాయన్న బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసి గురువారం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా ఎమ్మెల్సీ జీవన్రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీలో క్రియశీలకంగా వ్యవహరించి తెలంగాణ ఉద్యమ సమయంలో టీ ఆర్ ఎస్ లో చేరి ఇప్పుడు ఆ పార్టీకి రాజీనామా చేసిన దళిత నాయకుడు అందరికీ దగ్గరి వ్యక్తి బర్ల సాయన్న కాంగ్రెస్ పార్టీలో చేరడం మంచి పరిణామం అన్నారు. అందరి సహకారంతో నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతు, మహిళా, దళిత పక్షపాతి, భారతీయ జనతా పార్టీ తను నిర్ణయించే మద్దతు ధరకు చట్ట బద్దత కల్పించలేకపోయింది, దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేహా రైతు మద్దతు ధరకు చట్ట బద్దత కల్పిస్తుంది. రాష్ట్రంలో రాబోయే ఖరీఫ్ సీజన్ వరకు పంట రుణమాఫీ చేస్తామని తెలిపారు.



జాతీయ ఉపాధి హామీ పథకన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసింది.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పిస్తాం. చెక్కర కర్మాగారాన్ని కాంగ్రెస్ పార్టీ తెరిపించి తీరుతుందని ముత్యం పేట షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తామని తెలిపారు. ఎంపీ ధర్మపురి అరవింద్హా రైతులను నమ్మించి మోసం చేశాడని, ధర్మపురి అరవింద్ ఇచ్చిన హామీలు ఎక్కడ నెరవేర్చాడో ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ఇందూరు గడ్డ మీద పసుపు బోర్డు ఏర్పాటు చేసి తీరుతాం అన్నారు. అరవింద్ కు కాలం చెల్లిందని. ప్రజలు, రైతులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి (జీవన్ రెడ్డి) ని పార్లమెంట్ ఎన్నికల్లో అధిక మెజారిటీతో గెలిపిస్తారని దీమ వ్యక్తం చేశారు. గల్ఫ్ బాధితులకు ఎన్నారై ఫోరం ఏర్పాటు చేస్తామని తెలిపారు. బీడీ కార్మికులను ఆదుకుంటాం అన్నారు.

ఈ కార్యక్రమంలో టీపిసిసి డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజిత్ రావు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నరసింగరావు, కృష్ణారావు, కొమిరెడ్డి కరమ్ చంద్, ఆకుల లింగారెడ్డి, విజయ్ ఆజాద్, జెట్టి లింగం, మహ్మద్ ఖుతుబొద్దీన్ పాషా, మహ్మద్ శాఖీర్ సిద్ధికి, పూదరి నర్సగౌడ్, నేరేళ్ళ దేవేందర్, అల్లూరి మహేందర్ రెడ్డి, కొంతం రాజం, గోపిడి జీవన్ రెడ్డి, కాటిపల్లి శ్రీనివాస్ రెడ్డి, దేసెట్టి జీవన్, అందే మారుతి, తుమ్మనపెల్లి రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పార్లమెంటు కిసాన్ కాంగ్రెస్ ఇంచార్జిగా యాట మల్లారెడ్డి



పెద్దపల్లి,ఏప్రిల్ 18:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)రాబోవు పార్లమెంటు ఎన్నికల సందర్భంగా తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ సెల్ రాష్ట్రంలో 17 పార్లమెంటు నియోజకవర్గాల ఇంచార్జులను నియమించారు. దీనిలో భాగంగా కరీంనగర్ పార్లమెంటు కిసాన్ కాంగ్రెస్ ఇంచార్జిగా యాట మల్లారెడ్డి ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు గురువారం కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు ఇన్చార్జి మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా యాట మల్లారెడ్డికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యాట మల్లారెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎలాంటి పథకాలను ప్రవేశపెట్టిందో వాటిని వివరిస్తూ కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థిని గెలుపు కొరకై కృషి చేస్తామన్నారు. తన నిమకానికి సహకరించిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీ దుద్దుల బాబు,తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు అన్వేష్ రెడ్డి,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు లకు యాట మల్లారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. మల్లా రెడ్డి నియామకం పట్ల పెద్దపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణవేణి సురేష్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్,పెద్దపల్లి మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నేతట్ల కుమార్ యాదవ్,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ కొండి సతీష్,కాంగ్రెస్ నాయకులు యాట సంగీత్ రెడ్డి లు హర్షం వ్యక్తం చేశారు. అభినందనలు తెలిపారు.

# జిల్లాలో గంజాయి ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి...

## - హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా




హనుమకొండ ఏప్రిల్ 18 ప్రజా కలం ప్రతినిధి : హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో మత్తు పదార్థాల నియంత్రణపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ విద్యాసంస్థల సమీపంలో గంజాయి ఇతర మత్తు పదార్థాల నియంత్రణపై పటిష్టమైన నిఘాను ఉంచాలని, విద్యా సంస్థలలో మత్తు పదార్థాల నియంత్రణపై కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో గంజాయి ఇతర మత్తు పదార్థాలను నియంత్రించడంలో చర్యలు చేపట్టాలన్నారు. మార్చి నెలలో గంజాయి 72 కిలోలను స్వాధీనం చేసుకున్నట్లు ఇందుకు సంబంధించి నాలుగు కేసులను నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి ఎం. ఎ.భారీ, డీఈవో డాక్టర్ అబ్దుల్ హై, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గోపాల్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎస్ఎఫ్ఐ నాయకుల పైన జరిగిన
# దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం..

## - ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్

హనుమకొండ ఏప్రిల్ 18 ప్రజా కలం ప్రతినిధి : హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీలో నిన్న బుధవారం రోజున అర్ధరాత్రి ఎస్ఎఫ్ఐ నాయకుల పైన జరిగిన ఏబీవీపీ మతోన్మాద గుండాలు చేసిన దాడిని ఖండిస్తూ ఈరోజు కాకతీయ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో మొదటి గేటు ముందు నిరసన తెలుపడం జరిగిందన్నారు. ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎస్ఎఫ్ఐ కూటమి విద్యార్థి సంఘం ఎన్నికల్లో విజయం సాధించిందన్నారు. అది తట్టుకోలేక ఏబీవీపీ మతోన్మాద గుండాలు ప్రతిరోజు ఏదో ఒక దాడికి ఎస్ఎఫ్ఐ నాయకుల పైన పాల్పడుతున్నారన్నారని ఎదురుగా నిలబడే దమ్ము లేక అక్రమంగా విద్యార్థి సంఘ నాయకుల పైన దాడులు చేస్తూ యూనివర్సిటీలో ఒక గుండా రాజకీయాలను చేస్తుందని ఈ దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు. అలాగే ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు పురుషోత్తం సాయికిరణ్ ఉపాధ్యక్షులు జస్వంత్ పరిమళ మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థుల విద్యార్థి నాయకుల పైన దాడి చేయడం




సిగ్గుచేటు అన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించే దమ్ము లేని మతోన్మాద సంఘం విద్యార్థుల పైన దాడి చేయడం హేయమైన చర్య అన్నారు మీకు దమ్ముంటే విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలన్నారు. మీ బలం ఏంటిదో మొన్న జరిగిన విద్యార్థి సంఘం ఎన్నికల్లో తెలిసిందన్నారు. ఈ దాడికి పాల్పడిన వారి పైన రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ అధికారులు చట్టబరమైన చర్యలు తీసుకోవాలవాలని లేదంటే రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా అన్ని యూనివర్సిటీల్లో ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనిల్ సందీప్, రాజ్ కుమార్, సాయి, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు నామినేషన్ కార్యక్రమం ను విజయవంతం చేయండి

మధిర ఏప్రిల్ 18 ( ప్రజా కలం ప్రతినిధి ) మధిర రేపు బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు నామినేషన్ కార్యక్రమం లో ప్రతి పోలింగ్ బూత్ నుండి కార్యకర్తలు తరలిరావాలని పిలపునిచ్చినా బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, అసెంబ్లీ ప్రభారీ విష్ణు వరద్ధన్ రెడ్డి ఈరోజు మధిర అసెంబ్లీ పరిధిలో ఉన్న మండల అధ్యక్షులు,జిల్లా స్థాయి నాయకుల సమావేశంలో నాయకులు మాట్లాడుతు రేపటి నామినేషన్ కార్యక్రమం లో పోలింగ్ బూత్ ల నుండి కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని విజవంతం చేయాలనీ పిలపునిచ్చారు ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు అధికారప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరరావు వివిధ మండలాల్ల అధ్యక్షులు, పాపట్ల రమేష్, గుండా చంద్రశేఖర్ రెడ్డి, విరపనేని అప్పారావు, ఆలస్యం వీరప్రసాద్, నూతక్కి నరసింహారావు సీనియర్ నాయకులు మద్దినేని వెంకటేశ్వర్లు




ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి, జంపాల రవి దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కోట సికిందర్ కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి, పుప్పాల చంద్రమౌళి యువమోర్చ జిల్లా కార్యదర్శి కాసిని నాగభూషణం పట్టణ ప్రధాన కార్యదర్శి బియ్యవరపు రామకృష్ణ కొండా గోపి దోర్నాల రవీంద్ర, గరిడేపల్లి వేణుమండల మరియు బూత్ స్థాయి నాయకులు పాల్గొన్నారు,

# గ్రామాలలో వీధి దీపాలు ఆరిపోయాయి

నెక్కొండ ఏప్రిల్ 18 (ప్రజా కలం): కేంద్రరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామాలలో విద్యుత్ దీపాలు కాంట్రాక్ట్ ద్వారా ప్రవేట్ వ్యక్తులకు ఇవ్వడంతో గ్రామాలలో వీధిలైట్లు వెలగడం లేదని గ్రామాలలో ప్రజలు రోడ్లపై నడవాలంటే తీవ్ర ఇబ్బందులకు గురవుతుండడంతో తక్షణమే గ్రామాలలోని వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నెక్కొండ మండలం అప్పల్ రావు పేట గ్రామంలో వీధి దీపాలు అరిపోయి 45 రోజులు కావస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని తక్షణమే సంబంధిత అధికారులు చొరవ తీసుకొని వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. సర్పంచుల పదవీకాలం ముగియడంతోనే వీధి దీపాలు ఆరిపోయాయి ప్రత్యేక అధికారులు చొరవచూపి గ్రామాలలోని వీధిలైట్లు వెలిగేలా చూడాలని పలువురు ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్ రావు కి సన్మానం

మధిర ఏప్రిల్ 18 ( ప్రజా కలం ప్రతినిధి ) మధిర టౌన్ పిఎస్ నందు హెడ్ కానిస్టేబుల్ గా పనిచేయుచున్న రావూరి ప్రకాష్ కూతురు ఇండియన్ సివిల్ సర్వీస్ నందు ర్యాంకు సాధించిన సందర్భంగా శ్రీ గౌరవనీయులైన వైరా ఏసిపి ఆధ్వర్యంలో , మధిర టౌన్ ఎస్సై సమక్షంలో సన్మానించడం జరిగినది.



## సీఎం పర్యటన సభా స్థలాన్ని పరిశీలించిన ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి మరియు ఎమ్మెల్యే..



ఏప్రిల్ 18, హనుమకొండ జిల్లా ప్రజాకలం ఈ నెల 24న రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి హనుమకొండ జిల్లా పర్యటన నేపధ్యంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ,మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తో కలిసి మడికొండలో ( ఈనాడు కార్యాలయం ఎదురుగా ఉన్న గ్రౌండ్ ) బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించిన వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు... ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు సునీత – ఆనంద్, రాష్ట నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## మండలానికి కళ్యాణ లక్ష్మి చెక్కులు మంజూరు

నెక్కొండ ఏప్రిల్ 18 (ప్రజా కలం): నెక్కొండ మండలంలోని గ్రామాలకి కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్( పథకం )ద్వారా దరఖాస్తు చేసుకున్న 110 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు మంజూరు అయినట్టు తాసిల్దార్ వేముల రాజకుమార్ తెలిపారు .ఎన్నికల కోడ్ నిబంధనల దృశ్య ప్రజాప్రతినిధుల ద్వారా చెక్కులు పంపిణీ నిలిపివేయాలని ఎన్నికల సంఘం నిబంధన మేరకు లబ్ధిదారులు తాసిల్దార్ కార్యాలయంలో సంప్రదించి సిబ్బందిచే చెక్కులు తీసుకుని వెళ్లాలని తెలిపారు.

## ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశం

### - ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

ఏప్రిల్ 18, ప్రజాకలం ప్రతినిధి (వరంగల్/పర్వతగిరి) వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తలస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించి, రాబోయే ఎంపి ఎన్నికల్లో కలిసికట్టుగా పని చేసి విజయం సాధించే విధంగా కృషి చేయాలని ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. అనంతరం దయాకర్ రావు మాట్లాడుతూ, మండల ఇంచార్జిలు ప్రతి గ్రామంలో గ్రామ పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తలతో సమావేశములు నిర్వహించి వరంగల్ పార్లమెంట్ ఎంపీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ నిలపెట్టిన అభ్యర్థి జడ్పీ చైర్మన్ డాక్టర్. సుధీర్ కుమార్ గెలుపు కోసం కృషిచేయాలనీ ఇంచార్జిలను కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలనీ, ప్రతి ఒక్క కార్యకర్తని కాపాడుకునే బాధ్యత నాది అని, పార్టీనీ వదిలి వెళ్లిన వాళ్లే ఇబ్బందులు పడుతున్నారు అని, మార్పు మార్పు అని ప్రజలు మోసపోయారు, ప్రజల్లోకి ప్రభత్వ వైఫల్యాలను తీసుకెళ్లాలి. పార్టీకి మండల, గ్రామ కమిటీలే సుప్రీమ్. ఇతర పార్టీలు తెరాస పై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నాయి. కార్యకర్తలు వాటిని తిప్పికొట్టాలె. కార్యకర్తలు అందరూ కలిసి ఉండాలి. ప్రజల్లో మార్పు వస్తుంది మోసపోయాం అని వాళ్ళు తెలుసుకున్నారు. రాబోయే ఎంపీ ఎలక్షన్స్ లో ఈ మార్పు కనపడుతుంది. మన తెరాస పార్టీని చూస్తే ఇతర పార్టీల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. గతంలో కేసీఆర్ నాయకత్వంలో రాష్టం సుభిక్షంగా ఉ ంది. రాష్ట్రం అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం



మీద సిఎం రేవంత్ రెడ్డి బురద చల్లాలని చూస్తున్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలను, రైతులను ముప్పుతిప్పలు పెడుతున్నారు. కాంగ్రెస్ బెదిరింపు రాజకీయాలకు ఎవరు తలవంచక ఎదురు తిరగాలి. వచ్చే ఎంపి ఎన్నికల్లో తెలుస్తది ఎవరి సత్తా ఏంటో అని. కార్యకర్తలు సమన్వయంతో కలిసికట్టుగా ఉండాలి. పార్టీ గెలుపే ధ్యేయంగా అందరు కలిసి పని చేయాలనీ దయాకర్ రావు కార్యకర్తలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల ఇంచార్జి మార్గం బిక్షపతి జడ్పీటీసీ వర్ధన్నపేట, పర్వతగిరి మండల ప్రజా ప్రతినిధులు, ఎండీ సర్వర్ జడ్పీ కో. ఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీ లు, మండల టిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ ఏడుదొడ్ల జితేందర్ రెడ్డి, లునవత్ కమల –పంతులు ఎంపీపీ, మోటాబోతుల మనోజ్ కుమార్ సోసైటీ అధ్యక్షులు, బోయినపల్లి యుగంధర్ రావు మాజీ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్, చిన్నపాక శ్రీనివాస్ మాజీ సర్పంచ్, మాజీ మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీలు మాడుగుల రాజు, కరిమిళ్ల మోహన్ రావు, సూర రమేష్ రమేష్, మండలఎన్నికల గ్రామ ఇంచార్జిలు మట్టపెల్లి మాధవరావు, ఎర్రుల శ్రీనివాస్ మాజీ సర్పంచ్, తౌటి దేవేందర్ మాజీ సర్పంచ్, సూర అశోక్, పంజా మహేష్, గంధం భాస్కర్ మాజీ సొసైటీ చైర్మన్, దర్శోజు దేవేందర్, కరిమిళ్ల దుర్గారావు, గొనె సంపత్ మాజీ సర్పంచ్, ఆమడగాని రాజుయాదవ్, బానోతు వెంకన్న మాజీ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు, కార్యదర్శి, కొల్లూరి వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్, బుర్ర శ్యాం, చింతల శ్రీనివాస్, జూల్లపెల్లి దేవేందర్ రావు, బోట్ల భాస్కర్, బిఆర్ఎస్ మండల గ్రామ కమిటీ నాయకులు మాజీ సర్పంచులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, యువజన సోషల్ మీడియా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మనోధైర్యంతో పరీక్షలను రాసి ఉత్తమ ఫలితాలను సాధించాలి

### - డిస్టిక్ కామన్ ఎగ్జామినేషన్ బోర్డు సెక్రటరీ గారే కృష్ణమూర్తి



ఏప్రిల్ 18 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్ /వర్ధన్నపేట) వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణానికి చెందిన ఇల్లంద గ్రామంలోని వివిధ పాఠశాలలను సందర్శించిన జిల్లా కామన్ ఎగ్జామినేషన్ కో ఆర్డినేటర్ గారే క్రిష్ణ మూర్తి గురువారం రోజున సందర్శించి విద్యార్థులు పరీక్షలను సమర్థవంతంగా రాసి మంచి ఫలితాలను సాధించాలని తెలిపారు. మండల నోడల్ అధికారి ఆర్.సదానందంలు అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి డి వాసంతి ఆదేశాలకు మేరకు 1వ, తరగతి నుండి 9వ తరగతి వరకు నిర్వహించబడుతున్న సమ్మేటివ్ అసెస్మెంట్–2 (ఎస్ ఏ –2)పరీక్షల యొక్క నిర్వహణ పర్యవేక్షణలో భాగంగా గురువారం వర్ధన్నపేట మండలంలోని వివిధ పాఠశాలలను జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు సెక్రటరీ గారే కృష్ణమూర్తి, మండల నోడల్ అధికారి ఆర్.సదానందంతో కలిసే పర్యవేక్షించారు. మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాల, జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, ఇల్లంద గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, కేజీబీవీ పాఠశాల, పుస్కోస్ ప్రైవేటు పాఠశాలలను సందర్శించి నిర్వహించబడుతున్నటువంటి తరగతుల వారి పరీక్షలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు ఒకటి నుంచి 9వ తరగతి విద్యార్థులకు పరీక్షల పట్ల అవగాహన కలిగే విధంగా విద్యార్థుల పరీక్షలను ఉపయోగించుకొని భవిష్యత్తులో రాయబోయే పబ్లిక్ పరీక్షలకు సంసిద్ధులుగా తయారు చేయుటకు ఉపాధ్యాయుల కృషి చేయాలని కోరారు. ప్రతి విద్యార్థి పరీక్షల పట్ల భయం లేకుండా ఆందోళన చెందకుండా ప్రశ్నకు సరిపడినంత జవాబు రాసే విధంగా అవగాహన కలిగి ఉండాలని ఆకాంక్షించారు. విద్యార్థులు రాసేటువంటి సమాధానం అంశాలు జవాబు పత్రాలను మూల్యాంకనం చేసే ఉపాధ్యాయులకు అర్థమయ్యే విధంగా రాయాలని అన్నారు. ఉపాధ్యాయులు ఏరోజు కా రోజు నిర్వహించబడే విషయ వారి తరగతుల వారి జవాబు పత్రాల ను మూల్యాంకనం చేసి విద్యార్థులకు ఫలితాలు వెల్లడించే విధంగా ప్రధానోపాధ్యాయులు చొరవ చూపాలన్నారు. అట్టి ఫలితాల పై అధికారులు సూచించినటువంటి ఆన్లైన్ సబ్మిషన్ పూర్త చేసే విధంగా 23/04/2024 రోజున విద్యార్థులందరికీ ప్రగతి పత్రాలు అందించే విధంగా ఉపాధ్యాయులను సంసిద్ధులను చేసి సరియైన సమయంలో పూర్తి చేయుటకు ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి ఆర్ సదానందం , ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాదు రమేష్, ఇల్లంద ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ కేజీవిబీ ఇల్లంద ఓఎస్ కరుణాశ్రీ, పుష్కోస్ పాఠశాల యాజమాన్యం, పాఠశాల ఉపాధ్యాయులు దేవయ్య , మదన్మోహన్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## కిరాణ షాపు నిర్వాహకుని వద్ద నుండి మద్యం స్వాధీనం



ఏప్రిల్ 18 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్/వర్ధన్నపేట) వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన స్థానిక యస్ ఐ ప్రవీణ్ కుమార్ ఎన్నికల కోడ్ అమలుని దృష్టిలో ఉంచుకుని ఈ రోజు రోజు మాదిరిగానే పెట్రోలింగ్ నిర్వహించారు. స్థానిక యస్ ఐ తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం లోని ఇల్లంద గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహించి ఇల్లంద గ్రామంలో నుండి హైవే పైకి రాగానే రోడ్డు పై వర్ధన్నపేట నుండి వరంగల్ వైపు వెళ్తున్న టవేరా వాహనం డ్రైవర్ వాహనం నడుపుతూ అనుమాన్నాస్పధంగా కనిపించడంతో ఆ యొక్క టవేరాని వెంబదించి ప్రశ్నించగా అతని వాహనం నుండి ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేని మద్యం లభ్యమైనట్లు ఆ యొక్క మధ్యాన్ని నిషేషేదిత మధ్యంగా గుర్తించి సీజ్ చేసినట్లు తెలిపారు. మద్యం తరలిస్తున్న వ్యక్తి పర్వతగిరి మండలం గోపనపెల్లి గ్రామ నివాసి అని అతను కొంత కాలంగా కిరాణం శాపు నిర్వహిస్తున్నాడని తెలిపారు. ఈ యొక్క కిరాణ షాపు నిర్వాహనపై వచ్చే లాభలు సరిపోవడం లేదని భావించి తక్కువ కాల వ్యవధిలో ఎక్కువ డబ్బు సంపాధించాలనే ఆలోచనతో మద్యం అమ్మడానికి నిర్ణయించుకుని మైలారం గ్రామానికి వెళ్లి తిరిగి అతని సొంత గ్రామమానికి వెళుతు మద్యం శాపు వారితో మా ఇంటిలో పెళ్లి కార్యక్రమం ఉ ందని తెలిపి 8 కేసుల బీర్లను కొనుగోలు చెసి (ఒక్కొక్క డబ్బాలలో 12 చొప్పున)తన సొంత గ్రామానికి తరలిస్తున్న క్రమంలో వారి వద్దగల సుమారు 15.600/–రూ “ల విలువగల మధ్యాన్ని స్వాదీన పరుచుకున్నట్లు అతని పేరు బోయిని బొంద్యాలు అని వృత్తి కిరాణా శాపు నిర్వకుడు వయసు 23సం “రాలు, గ్రామం గొపనపెళ్ళి మండలం పర్వతగిరి యాదవ కులానికి చెందిన వ్యక్తిగా గుర్తించి మధ్యాన్ని వాహనాన్ని పోలీస్ స్టేషన్ కి తరలించి విచారిస్తునట్లు తెలిపారు. ఈ యొక్క సర్చ్ ఆపరేషన్లో తనతో సహకరించిన పోలీస్ సిబ్బంది అయిన సురేష్, దామోదర్, యాకుబ్ పాషా,లను అభినంధించిన యస్ ఐ ప్రవీణ్ కుమార్.

## హిందూ ధర్మాన్ని కాపాడుదాం



ఏప్రిల్ 18, ప్రజాకలం నర్సంపేట : నర్సంపేట పట్టణం గురువారం రోజున శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణం నందు ఆలయ కమిటీ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాదవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి మాలధరణ కార్యక్రమం ఏర్పాటులో అఖిలభారత పీఠాధిపత శ్రీ శ్రీ దుర్గాప్రసాద్ స్వామీజీ విజయవాడ పీఠం నుండి పాల్గొనగా ఈరోజు 68 మంది ఆంజనేయ స్వామి భక్తులకి మాల ధరణ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మాట్లాడుతూ అఖిలభారత పీఠాధిపత శ్రీ శ్రీ దుర్గాప్రసాద్ స్వామీజీ విజయవాడ పీఠం నుండి మరియు తాడోవంద్ ఆశ్రమమునకు చివరస్తలో 108 బిట్ల ఆంజ నేయతో ఒక పీఠం ఏర్పరచుకొని ఈ యొక్క తెలంగాణను హనుమత్ వైభవాని హనుమత్ చాలీసాను, హనుమ అనుగ్రహాన్ని పఠింపజేస్తూ సామాన్యులను అందరికీ ఆదరణ చేస్తూ కులమత బేధాల వర్గం లేకుండా అంతా ఏకీకృతం చేసుకుంటే ఆదిశంకల తత్వంలో అంతా ఒకటే అనేక భావన తోటి ఒక మంత్రం చేసి శ్రీరామ జయరామనే మహామంత్రం ఓం శ్రీ రామదూత ఆయన మహామంత్రం గురించి ఉ పయోగించి అందరిని ఏకం చేస్తున్న మహానుభా వుడు దుర్గాప్రసాద్ స్వామీజీ దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ భారతదేశం హిందూ మతానికి ధర్మానికి సూచన జనవరి 22 మరచిపోలేని లీకించబడిన రోజు సనాతన ధర్మాన్ని సూచిస్తూ గత 500 సంవత్సరాల క్రితం కూల్చివేయవడిన శ్రీ రాముల వారి దేవాలయం తిరిగి నిర్మించలేని పరిస్థితులుగా నిలిచిపోయిన చరిత్రలు మన హిందూ ధర్మం చే అయోధ్యలో రామనిలయం నిర్మించబడడం ముందు ముందు భావితరాల భవిష్యత్తుకు గొప్పచరిత్ర కలిగిన రోజు ప్రతి ఒక్కరూ మనము మన పక్క వారు మన గ్రామము మన దేవాలయాలు మన భారతదేశం అంటూ ధర్మ బాటలో ఉండాలని అన్నారు. ఇట్టి కార్యక్రమం లో పాల్గొన్నవారు శింగిరికొండ మాదవశంకర్ గుప్తా, మాదాలపు చంద్రశేఖర్ గుప్తా దొడ్డ రవీందర్ గుప్తా, భూపతి లక్ష్మీనారాయణ శింగిరికొండ వేణుగోపాల్ గుప్తా,బండారుపల్లి చెంచారావు, ఆకుల ప్రభాకర్ మల్యాల రాజు ఆలయ అర్చకులు దేవిష్ మీశ్రా బృందం దేవాలయ కమిటీ మరియు గుమస్తా దేశిరాము సర్వేషం, ఏం మొగులయ్య, పిఆర్వో యన్ కొమురయ్య ఆంజనేయ స్వామి భక్తులు పాల్గొన్నారు.

## విఏకే ఫౌండేషన్ ద్వారా క్యాన్సర్ పేషంట్ కి ఆర్థిక సహాయంఅందజేత

### సామాజిక కార్యక్రమాలలో తమ వంతు సహాయాన్ని అందిస్తున్న ఫౌండేషన్ నిర్వాహకులు



ఏప్రిల్ 18 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్/వర్ధన్నపేట) వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని పోశాల నళిని సురేష్ అనే గృహిని క్యాన్సర్ వల్ల ఇబ్బంది పడుతున్న వీరికి రూ.20000 ఆర్థిక సహాయం అందించిన వి ఏ కే సమాఖ్య ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి డా .వన్నాలా వెంకటరమణ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వి ఏ కే ఫౌండేషన్ సమాఖ్య ఇంట్రెస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ ఆర్థికంగా ఇబ్బందులలో ఉండే నిరుపేద ప్రజలకు విద్య, ఆరోగ్యం మరియు ఆహారం అందించే విషయాలలో తమ వంతు బాధ్యతగా గత 15 సంవత్సరాలుగా వివిధ రకాల సేవ కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగుతోందని అందులో భాగంగా పేద ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థిని విద్యార్థులకు పార్టీ పుస్తకాలు బెల్ట్ లాంటివి అందిస్తూ వారిని ఆదుకోవడం, అనేక సందర్భాలలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న వారికి మెడిసిన్స్ నిమిత్తం ఆర్థిక భారం పడకుండా తమ వంతు ఆర్థిక సహాయం అందించడం, సుమారు వర్ధన్నపేట రాయపర్తి మండలాలలోని కొన్ని గ్రామాలలో పేదలను, వితంతువులను, అంగవైకల్యం కలిగిన వారిని గుర్తించి అండ ఆసరా లేని వారికి సుమారు 650 మందికి ప్రతినెల 10 కిలోల బియ్యాం ఉ చితంగా పంపిణీ చేయడం అలాంటి అనేక కార్యక్రమాలు చేయబడుతూ ఈ సమైక్య ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు స్థానిక మాజీ సర్పంచ్ రాయపురపు కుమారస్వామి, తక్కలపల్లి శ్రీదేవి, కత్తి రాజు, నాంపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జన జాతరకు తరలిరండి...



కొత్తగూడ ఏప్రిల్ 18,ప్రజాకలం : ప్రాణ సమానులైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లారా మన ప్రియతమ నాయకురాలు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ గ్రామీణ అభివృద్ధి శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారి ఆదేశాల మేరకు తేదీ 19 ఏప్రిల్ మధ్యాహ్న 3 గంటలకు ఎన్టీఆర్ స్టేడియం మహబూబాబాద్ లో జరుగు జన జాతర సభకు మన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రథ సారథి ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి వర్యులు మహబాబాద్ పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ పోరిక బలరాం నాయక్ మాజీ కేంద్రమంత్రి వర్యులు వారి నామినేషన్ కార్యక్రమం తదుపరి జన జాతర సభలో పాల్గొంటారు కావున కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు, బూత్ కమిటీ అధ్యక్షులు, పార్టీ ప్రధాన కార్యదర్శిలు, కిసాన్ సెల్ విభాగం, విద్యార్థి విభాగం, మహిళా విభాగం కుల సంఘాల నాయకులు పార్టీ ఎన్ రోలర్స్ సోషల్ మీడియా విభాగం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా జన జాతర సభలో పాల్గొని విజయవంతం చేయగలరని వజ్జ సారయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పిలుపునిచ్చారు.

## తెలంగాణ మధిర మండలం పాస్టర్ అసోసియేషన్ టి యం యం పి ఎ నూతన కార్యవర్గ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు



మధిర ఏప్రిల్ 18( ప్రజాకలం ప్రతినిధి ) మధిర మునిసిపల్ చైర్ పర్సన్ మొండితోక లత జయాకర్ ఫిలదెల్ఫియా హెూలీ చర్చి వారి మధిర మండలం పాస్టర్ అసోసియేషన్ టి ఎమ్ ఎమ్ పి ఎ పాస్టర్ కార్యవర్గ సమావేశం నందు నూతనంగా నియమింతులైన ప్రెసిడెంట్ జాన్ పిటర్, సెక్రటరీ జాషువా, వైస్ ప్రెసిడెంట్ గద్దల యేసు శుభాకాంక్షలు తెలియజేసారు, ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మునిసిపల్ చైర్ పర్సన్ లతజయాకర్ సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో11వ వార్డ్ అధ్యక్షులు గద్దల స్వామి ,పాస్టర్ జాషువా పాస్టర్ ఏసురత్నం ,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలే అజెండగా ప్రజల్లోకి ఎంపీ నామ

### హైదరాబాద్ లో కేసీఆర్ చేతుల మీదుగా బీఫామ్ అందుకున్న ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు




ఖమ్మం ఏప్రిల్ 18(ప్రజా కలం న్యూస్) : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గురువారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్లో పార్టీ నేతలతో కీలక సమీక్ష నిర్వహించారు. ఎంపీ అభ్యర్థులతో పాటు పార్టీ శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, పార్టీ జిల్లా అధ్యక్షులు, జడ్పీచైర్మన్లు, పార్టీ కార్యవర్గ సభ్యులు, ముఖ్యనేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిగతా అభ్యర్థులతో పాటు ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు కు కేసీఆర్ బీఫామ్ అందజేశారు. ఎన్నికల్లో ప్రచారం, అనుసరించాల్సిన వ్యూహంపై నేతలకు, అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు. ప్రధానంగా బస్సు యాత్ర రూట్మ్యాప్పైన, పార్లమెంట్ ఎన్నికల ప్రచార సరళిపై , వారితో విస్తృతంగా చర్చించారు. సరికొత్త పంథా లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించినట్లు నామ తెలిపారు. రైతు సమస్యలు అజెండాగా విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లాలని కేసీఆర్ దిశా నిర్దేశం చేశారని తెలిపారు. ఉ దయం పూట పొలం బాట పట్టి ఎండిన పంట పొలాలను పరిశీలించిన తర్వాత రోడ్డు షోలు నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారని చెప్పారు. పలు చోట్ల భారీ బహిరంగ సభలకుకూడా ప్లాన్ చేసినట్లు నామ వెల్లడించారు. ఈ సందర్భంగా ఎన్నికల ఖర్చు కోసం అభ్యర్థులకు నియమావళి ప్రకారం రూ.95 లక్షల చెక్కులను అందజేశారు.

ఇంకా ఈ సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, జిల్లా కు చెందిన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు,ఖమ్మం జెడ్పీ చైర్మన్ లింగాల కమలరాజు, జిల్లాకు చెందిన మాజీ శాసన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్యస్ పతనం ఖాయం

### - కడియం కావ్య గెలుపు లాంచనం
### - దుష్ట శక్తి పాలకులకి చమర గీతం పాడనున్న ఓటర్లు
### - కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఉప్పుల దివ్య



ఏప్రిల్ 18 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్) పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తుండడంతో బిఆర్ఎస్ కు భారీ షాక్ తగులుతుంది అని కాంగ్రెస్ మహిళా నాయకురాలు ఉప్పుల దివ్య అన్నారు. హంటర్ రోడ్ లోని డి కన్వెన్షన్ హాల్లో జరిగిన కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల సన్నాహా సమావేశంలో పాల్గొని. అంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్టం ఏర్పడ్డాక రెండు పర్యాయాలు ప్రజలు బి ఆర్ ఎస్ పార్టీ ని గెలిపిస్తే ఇచ్చిన హామీలను బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయకపోవడం, బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి మొన్నటి ఎన్నికల వరకు ప్రజలను మోస పూరిత మాటలతో మభ్యపెడుతూ కాలం వెల్లదీశారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ నాయకులు ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే ప్రజాపాలన సాధ్యమని తెలిసి కాంగ్రెస్ పార్టీని అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించారని అన్నారు. కడియం కావ్య గెలుపు కోసం కృషి చేసి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య ని భారీ మెజారితో గెలిపించి వరంగల్ గడ్డ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేయాలి అని ఉప్పుల దివ్య అన్నారు. అంతరం వర్ధన్నపేట శాసనసభ్యుడు కె ఆర్ నాగరాజు ను మర్యాద పూర్వకంగా కలిశారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని

# పాతాళానికి తొక్కాలి..

### భూ బకాసురుడు ఆరూరి రమేష్

- రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిన విషయం మర్చిపోతారా..
- బిజెపి గత పది సంవత్సరాలలో వరంగల్ కు ఏం చేసిందో చెప్పాలి..
- వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య




హనుమకొండ ఏప్రిల్ 18 ప్రజాకలం ప్రతినిధి

బీజేపీ పార్టీని, అరూరి రమేష్ ను పార్లమెంట్ ఎన్నికలలో పాతాళంలోకి తొక్కాలని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య పిలుపునిచ్చారు. హన్మకొండ హంటర్ రోడ్డులోని డి కన్వెన్షన్ హాల్లో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య పాల్గొని మాట్లాడుతూ వర్ధన్నపేట ప్రజలు కొట్టిన దెబ్బ సరిపోలేదు మళ్ళీ ఇప్పుడు కొట్టె దెబ్బతో మళ్ళీ రావాలంటే భయపడాలి అన్నారు.న సొంత ఊరుకి సొంత ప్రజలకు సేవ చేసే అవకాశం దక్కడం తన అదృష్టం అన్నారు.తాను లోకలో నాన్ లోకలో వర్ధన్నపేట ప్రజలకు తెలుసు అన్నారు. ఆరూరి రమేష్ ను పెద్దపులి అంటున్నారు కాని పెద్దపులి కాదు గుంటనక్క అన్నారు. వర్ధన్నపేటలోని భూములు గుట్టలు కబ్జా చేసి ఆరగించిన అది అడగకముందే పార్లమెంటు నియోజకవర్గం మీద పడ్డారని ఎద్దేవ చేశారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని బిజెపి మారుస్తా అంటుంది అలాంటి పార్టీ మనకు అవసరమా అన్నారు. నిత్యం కులాల మధ్య మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ కాలం గడిపే పార్టీలు దేశానికి ప్రమాదకరమన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల ఆడబిడ్డగా అడుగుతున్న అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ తను వర్ధన్నపేట వెంటనే కానీ ఎప్పుడు వర్ధన్నపేట నుండి పోటీ చేయలేదు వద్దన్నపేట అభివృద్ధిలో తన పాత్ర ఉంది అన్నారు. కొంతమంది వ్యక్తులు కడియం కావ్య లోకల్ కాదు అంటున్నారు ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగి ఇక్కడే ఉద్యోగం చేసిన బిడ్డ ఎలా లోకల్ కాకుండా పోతుందని ప్రశ్నించారు. ఆరూరి రమేష్ కు చిన్న మెదడు చితికిపోయింది అందుకే పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నాడు రాజకీయానికి సేవ చేయడానికి రావాలి కానీ ఆరూరి రమేష్ వ్యాపారాలు విస్తరించుకోవడానికి వచ్చాడని అన్నారు.దేశంలో బిజెపి ప్రభుత్వంలో అన్ని వర్గాల పై దాడులు జరుగుతున్నాయి.బీజేపీ అధికారంలోకి వస్తే దేశంలో లౌకిక వాదం లేకుండా చేస్తారు. ఇప్పటికే సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందాలని చేసుస్తున్నారు కానీ ప్రజలు నమ్మే పరిస్థితి లేదు అన్నారు. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ ఎలాంటి మచ్చ లేని కడియం కుటుంబంలోని కడియం కావ్య కు ఓటు వేసి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో వర్ధన్నపేట నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీ ఇవ్వాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, యశస్విని రెడ్డి, గండ్ర సత్యనారాయణ, మాజీ ఎంపీ పసునూరి దయాకర్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు, రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పింగిలి వెంకట రామ్ నర్సింహారెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు, కోఆర్డినేటర్ కుందూరు వెంకటరెడ్డి, రాష్ట్ర గ్రంథాల సంస్థ చైర్మన్ ఎండి రియాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నమిండ్ల శ్రీనివాస్, విసం సురేందర్ రెడ్డి, కనపర్తి రాజు కనపర్తి కిరణ్ రాష్ట్ర అధికార ప్రతినిధి రవళి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఆనంద్ కుమార్, బొడ్డు సునీత, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బంక సరళ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదం అని తెలిసిన పట్టేంపేది..?



మెట్ పల్లి, ఏప్రిల్ 18 (ప్రజాకలం ప్రతినిధి): అసలే జాతీయ రహదారి. నిత్యం వేలాది సంఖ్యలో ఈ దారి గుండా వాహనాలు వస్తూపోతూ ఉంటాయి. ఇదే రోడ్డు పక్కన వాహనాలు నిలుపుతుండడంతో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా తలెత్తుతోందని పట్టణ ప్రజలు పేర్కొంటున్నారు. అయితే గురువారం పట్టణంలోని పాత రాజ్ కళా మందిర్ థియేటర్ సమీపంలో జాతీయ రహదారిపై ఓ మద్యం దుకాణం నిర్వాహకులు దర్జాగా మద్యం లోడు తీసుకువచ్చిన వాహనాన్ని జాతీయ రహదారికి అడ్డంగా పెట్టి అందులోని సరుకును దించుతూ ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయాన్ని కలిగించారు. అసలే జాతీయ రహదారి. అందులోనూ ఈ రహదారి నిత్యం రద్దీగా ఉంటుంది. కానీ ఆ మద్యం దుకాణ నిర్వాహకులకు ఇదేమి పట్టింపు లేదు. తమ పని కోసం మద్యం లోడుతో వచ్చిన వాహనాన్ని రహదారికి అడ్డంగా పెట్టి సాయంత్రం వేళ అందులోను ట్రాఫిక్ సమయంలోనే లోడును ఖాళీ చేస్తున్నారు. ఒకేసారి రెండు వాహనాలు వెళ్లే పరిస్థితి కూడా లేకపోవడంతో ఆ సమయంలో అక్కడ కొంతమేర వాహన రాకపోకులకు అంతరాయం ఏర్పడినట్లు తెలుస్తోంది. ఏదైనా రాత్రి సమయంలో లేదా ట్రాఫిక్ లేని సమయంలో లోడును దించుకోవాల్సి ఉన్నప్పటికీ అవేమి తమకు పట్టనట్లుగా దర్జాగా మద్యం దుకాణ నిర్వాహకులు రహదారికి అడ్డంగా వాహనాన్ని నిలిపి లోడును దించడం పలు విమర్శలకు తాగిస్తోంది. సుమారు గంటన్నరకు పైగా వాహనాన్ని రహదారిపై అడ్డంగా పెట్టి ఉంచడంతో వాహన చోదకులు కొంతమేర అసహనం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. సంబంధిత అధికారులు స్పందించి ఇలా రహదారిపై భారీ వాహనాలు నిలపకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# నామినేషన్ వేసిన ఈటల రాజేందర్

### -ఈ నామినేషన్కు హాజరైన కేంద్ర మంత్రులు హరిదీప్ సింగ్ పూరి, కిషన్ రెడ్డి.



హైదరాబాద్, ఏప్రిల్ 18(ప్రజాకలం ప్రతినిధి):

మల్కాజిగిరి బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ నామినేషన్ అత్యంత కోలాహలంగా..... భారీ కాన్వాయ్ మధ్య.... డప్పు చప్పులతో నామినేషన్ కు బయలుదేరి వెళ్లారు... అంతకుముందు మల్కాజిగిరి బిజెపి లోక్ సభ అభ్యర్థి ఈటల రాజేందర్ నామినేషన్ పత్రాలను శామీర్ పేట్ కట్ట మైసమ్మ ఆలయంలో అమ్మవారి దగ్గర ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించిన వారి సతీమణి ఈటల జమున రాజేందర్. ఈటల రాజేందర్ కి హారతి పట్టిన భార్య జమున, కూతురు నీత దిష్టితీసి పంపిన కుటుంబసభ్యులు. నామినేషన్ కార్యక్రమానికి ఈటల రాజేందర్ తో పాటు హాజరైన కేంద్ర మంత్రులు హరిదీప్ సింగ్ పూరి, కిషన్ రెడ్డి. ఈ సందర్భంగా వీరి సమక్షంలో బీజేపీలో చేరిన ఉప్పల్ బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బేతి శుభాష్ రెడ్డి, ఆయన భార్య మాజీ కార్పొరేటర్ బేతి స్వప్న తదితరులు. బిజెపిలో చేరారు. ఈటల రాజేందర్, లు హరిదీప్ సింగ్, కిషన్ రెడ్డిలు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి ఇంచార్జ్ ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, కంటోన్మెంట్ బిజెపి అభ్యర్థి వంశీ తిలక్, బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కొప్పు భాషా, బీజేపీ రాష్ట్ర మహిళామోర్చా అధ్యక్షురాలు శిల్పా రెడ్డి పాల్గొన్నారు. అందరూ కలిసి ర్యాలీకి బయలుదేరి మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన ఈటల రాజేందర్.

నామినేషన్ వేసినానంతరం మల్కాజ్గిరి అభ్యర్థి ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడుతూ...... నామినేషన్ వేసాను. ఇది ప్రత్యేక ఎన్నిక. ఎక్కడికిపోయిన ఈ సారి మోదీకి ఓటు వేస్తామని చెప్తున్నారు. మళ్ళీ ఆయనే ప్రధాని కావాలని యావత్ దేశ ప్రజలు కోరుకుంటున్నారు. ముస్లిం మహిళలు కూడా ట్రిపుల్ తలాక్ రద్దు చేసినందుకు ఓటు వేస్తామని చెప్తున్నారు. ఇన్నాళ్లు మైనారిటీలను ఓట్ల కోసం వాడుకున్నారు మోదీ గారు మా జీవితాల్లో వెలుగు నింపారు అని చెప్తున్నారు.మత ఘర్షణలు లేవు...,ఉపాది పెరిగింది.దేశ ప్రతిష్ట పెరిగింది.దొంగ సర్వేలతో పెయిడ్ ఆర్టికల్స్ తో ప్రజల అభిప్రాయాన్ని మార్చలేరు.. గెలిచేది బీజేపీనే. నీకు మిగతా అభ్యర్థులకు పోలిక లేదు అని ప్రజలే అంటున్నారు. 70-80సంఘాలకు భవనాలు కట్టించాము. అణగారిన వర్గాలకు అండగా ఉన్నవన్నావని, చైతన్యం నింపడానికి, స్ఫూర్తి నింపడానికి మీ అవసరం ఉందని అంటున్నారు. చైతన్యం అని నేను చేసిన ఉద్యమాలకు వారికి చేసిన సేవకు వారు ఈరోజు నాకు అండగా ఉంటామని చెప్తున్నారు. డబ్బు సంచులతో రేవంత్ సర్కార్ వస్తుంది. ప్రలోభ పెట్టాలని చూస్తున్నారు దీన్ని కాపాడే శక్తి ఒక్క మల్కాజిగిరి ప్రజలకు మాత్రమే ఉంది. చైతన్యానికి మారుపేరు మినీ ఇండియా మల్కాజిగిరి. మోదీ తొలిశంఖారవం ఇక్కడే చేసారు. గెలిచిరండి ఏది అవసరం అయితే అది ఇస్తా అని మోదీ మీకు చెప్పమని చెప్పారు. మల్కాజిగిరి పట్ల నాకో విజన్ ఉంది. మల్కాజిగిరిని సంపూర్ణ అభివృద్ధి చేస్తా. సంపూర్ణ ఆశీర్వాదం అందించండి. 35 సంవత్సరాలుగా అనేక త్యాగాలు చేసింది బీజేపీ పార్టీ కార్యకర్తలు, రెండు పార్టీల డిపాజిట్లు గల్లంతు చేస్తామని.. మా నాయకులు అంటున్నారు. మల్కాజిగిరి బీజేపీ అభ్యర్థి.ఈటల రాజేందర్ డైనమిక్ లీడర్. కరోనా సమయంలో ఆయన చేసిన సేవలకు అభినందనలు. ఆయన సేవలు తెలంగాణకే కాదు దేశానికి అవసరం అని కేంద్ర మంత్రులు హరిదీప్ సింగ్ పూరి, కిషన్ రెడ్డి వారు కొనియాడారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ఏడు నియోజకవర్గాలకు సంబంధించినటువంటి నాయకులు, మహిళా మోర్చా అధ్యక్షులు, కార్యకర్తల పెద్ద ఎత్తున హాజరయ్యారు.


## క్రీడలతో పాటు చదువులోను రాణించాలే - ఎంపీపీ ఏనుగు.

### మాదారం ప్రీమియర్ లీగ్ 5గెలుపొందిన వారికి బహుమతులను అందజేసిన ఎంపీపీ ఏనుగు.

ఘట్కేసర్ ఏప్రిల్ 18: మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ మాదారం గ్రామంలో (ఎంపీఎల్ 5) మాదారం ప్రీమియర్ లీగ్ 5 పూర్తిచేసుకుని గెలుపొందిన వారికి వైయస్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైయస్ రెడ్డి ట్రస్ట్ వ్యవస్థాపకులు,చైర్మన్, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి విచ్చేసి విజేతలకు వారి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మాదారం గ్రామం అంటే తనకు ఎంతో ఇష్టమని ఎ గ్రామని వెళ్లిన మాదారం గురించి చెబుతానన్నారు.యువత ఐక్యమత్యం ఉంది ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తారని హర్షం వ్యక్తం చేశారు. యువత క్రీడల్లోనే కాకుండా చదువులోనూ గొప్పగా రాణించాలని ఉన్నత స్థాయికి ఎదగాలని...వారికి ఎటువంటి సాయం కావాలన్నా వైయస్ రెడ్డి ట్రస్ట్ ఎల్లవేళలా ప్రజలకు తోడుగా నిలుస్తుంది అని అన్నారు. నేను కరోనా సమయంలో మీ గ్రామానికి చేసిన సేవ ఎన్నటికీ మరువలేనని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ సర్పంచ్ నల్లోల్ల యాదగిరి, మాజీ ఉప సర్పంచ్ రవి, మాజీ వార్డు మెంబర్లు, ఎండి ఇక్బాల్,




వైయస్ రెడ్డి ట్రస్ట్ సభ్యులు ప్రేమ్,రవి,నిర్వాకులు ప్రభాకర్,గణేష్, కృష్ణ సాయి,సంతోష్ ,దయాకర్, ఉపేందర్,నరేష్,వేణు, తదితరులు గ్రామ యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు




## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో రెండు కెమెరాలతో నిఘా: సీఈవో మీనా

అమరావతి: సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో రెండు కెమెరాలతో పర్యవేక్షణ ఉంటుందని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేశ్ కుమార్ మీనా తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఇప్పటి వరకు 44,163 మంది వాలంటీర్లు రాజీనామా చేశారని, 1017 మందిని విధుల నుంచి తప్పించామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు రూ.180 కోట్ల మేర నగదు, ఇతర వస్తువులను సీజ్ చేశామని వివరించారు. ముఖ్యమంత్రి జగన్ పై రాయి దాడి ఘటనలో ఒకరిని అరెస్టు చేశారని మీనా తెలిపారు. ఈ వ్యవహారంపై పోలీసు ప్రత్యేక పరిశీలకుడు త్వరలోనే ఈసీకి నివేదిస్తారని, తదుపరి చర్యలు ఉంటాయన్నారు. అరకు, పాడేరు, రంపచోడవరంలో ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు. పాలకొండ, కురుపాం, సాలూరులో ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు. రాష్ట్రంలోని మిగిలిన అన్ని నియోజకవర్గాల్లో ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. "రాష్ట్ర స్థాయిలో ఇప్పటికే ముగ్గురు పర్యవేక్షకులను ఈసీ నియమించింది. ఈనెల 22 వరకు హెూం ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. 85 ఏళ్లు దాటినవారు, దివ్యాంగులకు పోస్టల్ బ్యాలెట్ ఫారాలు ఇస్తాం. పోస్టల్ బ్యాలెట్ ఫారాలపై హెూమ్ ఓటింగ్‌కు అనుమతి ఇవ్వాలి. ప్రభుత్వ ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్‌కు అవకాశం. 67వేల మంది సర్వీసు ఓటర్లకు వచ్చే నెల 5 నుంచి 10 వరకు బైపోస్టు ద్వారా అవకాశం. పోలింగ్ విధుల్లో 3.3లక్షల మంది సిబ్బంది ఉంటారు. రాష్ట్రానికి 300 కంపెనీల బలగాలు వస్తాయి. బలగాలతో కలుపుకొని 5.26లక్షల మంది విధుల్లో పాల్గొంటారు" అని సీఈవో తెలిపారు.

# 'పార్లమెంటు'లోనూ కాంగ్రెస్ పార్టీని గెలిపించండి

- మంత్రి పొన్నం ప్రభాకర్
- హుజురాబాద్ లో లక్ష మెజారిటీ రావాలి
- నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్ చార్జి ప్రణవ్ వొడితల



జమ్మికుంట: మే 13 న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నీ గెలిపించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. హుజురాబాద్ లోని వెంకటసాయి గార్డెన్స్‌లో గురువారం జరిగిన నియోజకవర్గ కార్యకర్తల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తాను ప్రతి మండల సమావేశానికి వస్తానని చెప్పారు. కార్యకర్తలు బూత్ లలో తిరగాలన్నారు. గ్రామాల్లో కార్యకర్తలే శక్తిమంతులని, ధైర్యంగా పోరాడాలి మెజారిటీ తేవాలని అభ్యర్థించారు. 10 సంవత్సరాలుగా కేంద్రంలో బీజేపీ అధికారంలోఉండి ప్రజలకు ఏమీ చేయలేదని విమర్శించారు. ఏ గ్రామంలోకి వెళ్లి అయినా బండి సంజయ్ ఆ గ్రామానికి ఏమైనా చేశారా అని అడగాలని సూచించారు.నరేంద్ర మోడీ కి తెలంగాణ లో ఓట్లు అడిగే హక్కు ఉందా అని ప్రశ్నించారు. పదేండ్లలో ఒక్క విభజన హామీ అయిన అమలు చేశావా? అని ప్రధానిని అడిగారు.ఇల్లందకుంట రామయాలనికి బండి సంజయ్ ఏం చేశారని ప్రశ్నించారు. బూత్ లలో ఓట్లు తెచ్చుకున్న వారికే ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు.

తాను రాముడి భక్తుడినని వెల్లడించారు. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి వొడితల ప్రణవ్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మీ బూత్ లో మీరే ఇన్ చార్జిలు, మీరే ఎమ్మెల్యేలు, మీరే ఎంపీలు అని కార్యకర్తలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ప్రతి బూత్ లో మెజారిటీ తీసుకు రావాలని కోరారు. ప్రస్తుత ఎంపీ హుజూరాబాద్ కి ఏం చేశారు? అని ప్రశ్నించారు. ఓట్లు అడగడానికి బండి సంజయ్ కి అర్హత ఉందా..?అని అడిగారు. కమలాపూర్ బ్రిడ్జి ఇన్ని సంవత్సరాల నుండి ఎందుకు మంజూరు చేయ లేదు? అని నిలదీశారు. ఈ నెల రోజులు కష్టపడి కరీంనగర్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. 7 నియోజకవర్గాల్లో హుజూరాబాద్ లో లక్ష ఓట్ల మెజారిటీ వచ్చేలా కృషి చేయాలని కోరారు.

# రామేశ్వరం నిందితుల వెనుక ఐసిస్




బెంగళూరు : బెంగళూరు రామేశ్వరం కేఫ్ లో జరిగిన బాంబు దాడి జస్ట్ శాంపిల్ మాత్రమేనా? నిందితుల అసలు లక్ష్యం వేరే ఉందా? దీని వెనుక నిషేధిత ఉగ్రవాద సంస్థ ఐసిస్ హస్తం ఉందా? ఈ ప్రశ్నలకు ఔననే సమాధానాలు వినిపిస్తున్నాయి.. రామేశ్వరం దాడిలో కీలక నిందితుడు అబ్దుల్ మతిన్ అహ్మద్ తాహా అని ఇప్పటికే నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ అధికారులు ప్రకటించారు. దేశంలో ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాద సంస్థకు కీలకంగా వ్యవహరించాడని అనుమానిస్తున్నారు. ఈ కేసులో నిందితులను పశ్చిమ బెంగాల్లో అరెస్టు చేశారు. శుక్రవారం బెంగళూరు ప్రాంతానికి తీసుకొచ్చారు. వారిని రామేశ్వరం కేఫ్ లోకి తీసుకెళ్లి విచారణ సాగించారు. కోరమంగళ ప్రాంతంలోని తాహా నివాసానికి వెళ్లి పోలీసులు తనిఖీలు చేశారు.తాహా గతంలో 2022 నవంబర్ లో మంగళూరు ప్రాంతంలో కుక్కర్ బాంబు కేసులో కీలక నిందితుడు. ఇతడికి ఐసిస్ నగదు సమకూర్చినట్టు దర్యాప్తు సంస్థ అధికారులు అనుమానిస్తున్నారు. ఇక ఇదే ఏడాది శివమొగ్గ ప్రాంతంలో జరిగిన పేలుళ్ల కేసు లోనూ ఇతడి హస్తం ఉందని తెలుస్తోంది. అంతకుముందు 2020లో ఆల్ హిందూ మాడ్యూల్ కేసులో కూడా ఇతడు ఉన్నాడు. తాహాకు దక్షిణ మధ్య భారత్ లో జరిగిన అనేక ఉగ్రవాద కేసులతో ఇతడికి సంబంధం ఉన్నట్టు, దక్షిణ మధ్య భారత్ లో జరిగిన అనేక ఉగ్రవాద కేసులతో సంబంధం ఉన్న "కర్నల్" అనే ఉగ్రవాదితో నిత్యం టచ్ లో ఉన్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో తాహాతో కలిపి బాంబర్ షాజిబ్ ను నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ అధికారులు "కర్నల్" వివరాలపై విచారణ సాగించనున్నట్టు తెలుస్తోంది. బెంగళూరులోని రామేశ్వరం కెఫెలో దాడికి ముందు వారం పాటు తాహా రెక్కీ నిర్వహించినట్టు తెలుస్తోంది. ఇక్కడ బ్లైండ్ స్పాట్లు (సీసీ కెమెరాలు చిత్రీకరించలేని ప్రాంతాలు) గుర్తించడమే లక్ష్యంగా అతడు రెక్కీ నిర్వహించాడు. అంతేకాదు కెఫే లోకి బాంబర్ ఎలా వెళ్లాలి? ఎలా వెళ్లి పోవాలి? అనే వాటిని తాహానే నిర్ణయించాడు. పేలుడు తర్వాత తమిళనాడు నుంచి తాహా.. షాజిబ్ బెంగళూరు నుంచి పరారయ్యేందుకు మార్గాలు కూడా ముందుగానే ఎంపిక చేసుకున్నారు. తాహా, షాజిబ్ కు పశ్చిమ బెంగాల్లో ఒక వ్యక్తి సాయం చేసినట్టు తెలుస్తోంది. రామేశ్వరం కేఫ్ ఘటనలో చెన్నైలో అరెస్టయిన ముజమ్మిల్ షరీఫ్ నిందితులకు పలు విధాలుగా సహకారం అందించినట్లు తెలుస్తోంది. కేఫ్ లో పేలుడు అనంతరం నిందితులు ఝార్ఖండ్ రాజధాని రాంచీలో వారం పాటు ఉన్నారు. ఆ తర్వాత కోల్ కతా వెళ్లిపోయారు. అక్కడ షరీఫ్ వారిని కలిశాడు. నగదు అందించాడు. దీంతో వారు హోటళ్లు మారుతూ కోల్ కతా లోనే ఉన్నారు. దాడి అనంతరం కొద్ది రోజులు దర్యాప్తు పేరుతో హడావిడి జరిగినప్పుడు నిందితులు భయపడ్డారు. షరీఫ్ నగదు ఇవ్వడంతో తాహా, షాజిబ్ కోల్ కతా, డార్జిలింగ్, పురులియా ఇతర ప్రాంతాల్లో తిరిగారు. వాటికోసం చెల్లింపులను పూర్తిగా నగదు రూపంలోనే చేశారు. దర్యాప్తు సంస్థల అధికారులు ఒకవేళ వస్తే కోల్ కతా మీదుగా బంగ్లాదేశ్ వెళ్లిపోయేందుకు నిందితులు ప్రణాళిక రూపొందించుకున్నట్టు తెలుస్తోంది.ఇదే సమయంలో 35 సిమ్ లు, తప్పుడు ఆధార్ కార్డులు, డ్రైవింగ్ లైసెన్స్ తో దర్యాప్తు సంస్థల అధికారులను తికమక పెట్టడానికి ప్రయత్నించారు. కోల్ కతా లోని ఎస్ ప్లనేడ్ ప్రాంతంలో కొద్దిరోజుల పాటు ఉన్నారు. ఈ క్రమంలో ఆ ఇద్దరిలో ఓ నిందితుడి ఫోన్ లో సమస్య ఎదురయింది. దీంతో ఆ ఫోన్‌ను చాందిని చౌక్ మార్కెట్ లోని ఓ దుకాణంలో రిపేర్ కు ఇచ్చారు. ఫోన్ లో ఉన్న మైక్రోఫోన్ లో ఏదైనా సమస్య ఉందా? అని తెలుసుకునేం దుకు సెల్ ఫోన్ షాప్ ఓనర్ తన దగ్గరు న్న ఫోన్ లో సిమ్ కార్డు పెట్టి చూసాడు. అప్పటికే ఆ ఫోన్ ను ట్రాక్ చేస్తున్న పోలీసులు.. సిమ్ కార్డ్ నుంచి సిగ్నల్స్ రావడంతో వెంటనే అప్రమత్తమ య్యారు. సిగ్నల్స్ ఆధారంగా మొబైల్ షాప్ నకు చేరుకున్నారు. ఆ షాపు యజమాని నుంచి సమాచారం సేకరించారు. చివరికి కోల్ కతా నగర శివారు ప్రాంతంలోని దిఘా అనే ఏరియాలో హోటల్ లో ఉన్న నిందితులను అరెస్టు చేశారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో స్టార్స్..

హైదరాబాద్ : మనదేశంలో సినీ నటులు రాజకీయాల్లోకి రావడం కొత్తేమీ కాదు. నాటి ఎంజీఆర్, ఎన్టీఆర్ నుంచి నేటి పవన్ కళ్యాణ్ దాకా రాజకీయాలలో రాణిస్తున్న వారే. వెండి తెరపై అశేషమైన ప్రజాభిమానాన్ని సంపాదించుకోవడం.. ఆ తర్వాత రాజకీయాల్లోకి రావడం సర్వసాధారణ అంశంగా మారింది. ఇటీవల తమిళనాడులో విజయ్ అనే నటుడు కూడా రాజకీయాల్లోకి వచ్చారు. కొత్త పార్టీ కూడా ఏర్పాటు చేశారు. త్వరలో ఆ రాష్ట్రంలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన తన పార్టీ తరఫున పోటీ చేయబోతున్నట్టు ఇప్పటికే సంకేతాలు ఇచ్చారు. అయితే ఇలా రాజకీయాల్లోకి వచ్చిన నటులందరూ విజయవంతం కాలేదు. కొందరు మధ్యలోనే రాజకీయాలను వదిలేస్తే.. ఇంకా కొంతమంది తమ పార్టీలను ఇతర పార్టీల్లో విలీనం చేశారు. ఇక ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికలను చూసుకుంటే.. చాలామంది సినీ తారలు ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఇంతకీ ఎవరెవరు పోటీ చేయబోతున్నారో ఈ కథనంలో తెలుసుకుందాం.

హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని మండి పార్లమెంటు స్థానం నుంచి బాలీవుడ్ నటి కంగనా రనౌత్ తొలిసారి భారతీయ జనతా పార్టీ తరఫున పోటీ చేస్తున్నారు.. మొదటినుంచి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరుస్తున్న ఆమె బిజెపిలో చేరకముందే ఆ పార్టీ టికెట్ దక్కించుకోవడం విశేషం.

మీరట్ స్థానం నుంచి టీవీల్లో రాముడి పాత్రలు పోషించిన అరుణ్ గోవిల్ భారతీయ జనతా పార్టీ తరఫున పోటీ చేస్తున్నారు. రేసుగుర్రం సినిమాలో విలన్ గా నటించిన రవి కిషన్ గోరక్ పూర్ ప్రాంతం నుంచి మరోసారి ఎంపీగా పోటీ చేస్తూ, తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.

యమదొంగ సినిమాలో జూనియర్ ఎన్టీఆర్ తో కలిసి నాట్యం చేసిన పంజాబీ మహిళ నవనీత్ కౌర్ కూడా మహారాష్ట్రలోని అమరావతి నుంచి వరుసగా రెండోసారి ఎంపీగా పోటీ చేస్తోంది.

పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని హుబ్లీ నుంచి భారతీయ జనతా పార్టీ తరఫున సినీనటి లాకెట్ చటర్జీ పోటీలో ఉంది. ఆమెకు ప్రత్యర్థిగా టీఎంసీ సినీనటి రచనా బెనర్జీ రంగంలోకి దింపింది. రచన ఇదివరకు తెలుగు సినిమాల్లో నటించింది.

పశ్చిమ బెంగాల్ రాష్ట్రం ఘటల్ పార్లమెంటు స్థానం నుంచి తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దీపక్ అధికారి మూడవసారి బరిలోకి దిగాడు. ఆయనకు పోటీగా భారతీయ జనతా పార్టీ సినీనటుడు హిరణ్మయిచటోపాధ్యాయ ను రంగంలోకి దిగింది.

పశ్చిమ బెంగాల్లోని అసన్ సోల్ నియోజకవర్గం నుంచి బాలీవుడ్ సీనియర్ నటుడు శత్రుఘ్న సిన్హా టీఎంసీ నుంచి పోటీలో ఉన్నారు.

నార్త్ ఈస్ట్ ఢిల్లీ నుంచి భోజ్ పురి నటుడు మనోజ్ తివారి బిజెపి అభ్యర్థిగా మూడోసారి తలపడుతున్నారు.

ఉత్తర ప్రదేశ్ లోని అజం గడ్ స్థానం నుంచి భోజ్ పురి నరుడు దినేష్ లాల్ యాదవ్ వరుసగా రెండవసారి బిజెపి తరఫున పోటీ చేస్తున్నారు

తమిళనాడులోని విరుద్ నగర్ స్థానం నుంచి తెలుగు తమిళ సీనియర్ నటి రాధిక బిజెపి తరఫున పోటీ చేస్తున్నారు. ఈ స్థానంలో దివంగత నటుడు విజయ్ కాంత్ కుమారుడు విజయ్ ప్రభాకర్ ఏఐఏడీఎంకే మద్దతుతో డీఎండీకే తరఫున పోటీ చేస్తున్నారు.

కేరళ రాష్ట్రంలోని త్రిశూర్ నుంచి మలయాళ సీనియర్ నటుడు సురేష్ గోపి బీజేపీ తరఫున పోటీలో ఉన్నారు.

ఒడిశాబొల్లం గిరి నుంచి ప్రముఖ నటుడు మనోజ్ మిశ్రా కాంగ్రెస్ తరఫున పోటీ చేస్తున్నారు.

కడలూరు నుంచి బిజెపి తరఫున సినీ నటుడు తంగర్ బచన్ పోటీ చేస్తున్నాడు.

# కాంగ్రెస్‌లో చేరిన వేణుగోపాలాచారి

అదిలాబాద్ : బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నేతలు కాంగ్రెస్‌లో చేరారు. కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల చారి, మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వర్ రావులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు సీఎం రేవంత్ రెడ్డి. మూడు సార్లు ఎంపీగా పనిచేసిన సముద్రాల వేణుగోపాల చారి... వాజ్‌పెయి హయాంలో కేంద్ర మంత్రిగా పనిచేశారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీలో చేరి కీలక నేతగా ఎదిగారు. ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధిగా వ్యవహరించారు. అసెంబ్లీ లేదా పార్లమెంట్ ఎన్నికల్లో టిక్కెట్ ఇచ్చే అవకాశం లేకపోవడంతో తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఎస్ఐడీసీ) ఛైర్మన్‌గా ఆయనను 2022 డిసెంబర్‌లో నియమించారు. 2023 జనవరి 5న తెలంగాణ నీటి పారుదల అభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. ప్రభుత్వం మారే వరకూ ఆ పదవిలోనే ఉన్నారు. నిర్మల్ జిల్లాకు చెందిన వేణుగోపాలాచారి 1985 నుంచి 1996 వరకు వరుసగా ఎమ్మెల్యేగా కొనసాగారు. 1995లో చంద్రబాబు క్యాబినెట్‌లో మంత్రిగా కొనసాగుతూనే 1996లో ఆదిలాబాద్ ఎంపీగా పోటీచేసి గెలుపొందారు. ప్రధానులు దేవెగౌడ, ఐకే గుజ్రాల్ మంత్రి వర్గంలో సంప్రదాయేతర ఇంధన వనరులశాఖ, వ్యవసాయశాఖల మంత్రిగా సముద్రాల బాధ్యతలు నిర్వర్తించారు. 1998లో మరోసారి ఎంపీగా గెలిచి వాజపేయి ప్రభుత్వంలో కూడా కేంద్ర మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. 1999లో ఎంపీగా హ్యాట్రిక్ విజయం సాధించి 2004 వరకు అదే పదవిలో కొనసాగారు. 2004లో ఆదిలాబాద్ ఎంపీగా పోటీచేసి ఓడిపోయారు. 2009లో కొత్తగా ఏర్పాటైన ముధోల్ నుంచి ఎమ్మెల్యేగా పోటీచేశారు. 2012లో టీడీపీకి రాజీనామా చేసి ఉప ఎన్నికల్లో మరోసారి గెలుపొందారు. 2013లో బీఆర్ఎస్‌లో చేరిన తర్వాత 2014లో పోటీచేసి ఓడిపోయారు. అప్పటి నుంచి ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారుడిగా సముద్రాలను సీఎం కేసీఆర్ నియమించారు. ప్రభుత్వం మారిన తర్వాత బీఆర్ఎస్ పార్టీ నుంచి నేతలు వరుసగా ఒకరి తర్వాత ఒకరు వెళ్లిపోతున్నారు. పార్టీకి భవిష్యత్ ఉంటుందో లేదోన్న ఆందోళనతో ముందుగానే ఇతర పార్టీల్లో చేరిపోతున్నారు. కేంద్ర మంత్రిగా పని చేసిన వేణుగోపాలా చారి చివరికి నామనేటెడ్ పోస్టులకు పరిమితయ్యారు.

# సిటీలో భారత్ రైస్ విక్రయాలు..

హైదరాబాద్ : ప్రస్తుతం మార్కెట్ లో బియ్యం ధరలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. అయితే దేశమంతటా వరి ఉత్పత్తి బాగా పెరిగినప్పటికీ.. బియ్యం ధరలు మాత్రం ఆకాశాన్నంటుతున్నాయి. అందుకోసం కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం భారత్ రైస్ అందిస్తామని ప్రకటించింది.కేవలం రూ. 29కే సన్నబియ్యం అందిస్తామని చెప్పి 50 రోజులు కావొస్తున్నా.. కేంద్రం నుంచి బియ్యం జాడే ఇప్పటి వరకు లేదు. అయితే అతి తక్కువ ధరకు సబ్సిడీ బియ్యం ఎప్పుడూ వస్తాయా.. అని సామన్యులు, నిరుపేద ప్రజలు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం ఎక్కడ చూసిన కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్నా భారత్ రైస్ కోసమే అందరూ మాట్లాడుకుంటున్నారు. అయితే ఈ భారత్ రైస్ అనేది తాజాగా మార్కెట్ లో అందుబాటులోకి వచ్చింది. అలాగే ఈ రైస్ విక్రయాలు అనేవి కొన్ని ప్రైవేట్ సంస్థలు, వ్యాపారుల ద్వారా మొదలయ్యాయి. ఇంతకి ఈ భారత్ రైస్ హైదరాబాద్ లో ఎక్కడ అమ్ముతున్నారంటే.. కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన భారత్ రైస్ మార్కెట్ లో అందుబాటులోకి వచ్చింది. అయితే ఈ రైస్ విక్రయాలు అనేవి కొన్ని ప్రైవేట్ సంస్థలు, వ్యాపారుల ద్వారా మొదలయ్యాయి. కాగా, ఈ రైస్ విక్రయ బాధ్యతలను..నేషనల్ అగ్రికల్చరల్ కో ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, నేషనల్ కో?ఆపరేటివ్ కన్స్యూమర్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌సీసీఎఫ్), కేంద్రీయ భండార్ వంటి సంస్థలకు అప్పగించింది. ప్రస్తుతం భారత్ రైస్ విక్రయాలు అనేవి నాఫెడ్ ద్వా రా గ్రేటర్ పరిధిలోని 24 కేంద్రాల్లో జరుగుతున్నాయి. దాదాపు 15 రోజుల నుంచి ఈ అమ్మకాలు మొదలుపెట్టినట్లు నాఫెడ్ అధికారులు తెలిపారు. ఇక తెలంగాణలో భారత్ రైస్ విక్రయాలను 5 వేల క్వింటాళ్ల వరకు అమ్మకాలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు కూడా తెలిపారు. కానీ, ఎటువంటి ప్రచారం లేకపోవడంతో.. భారత్ రైస్ అమ్మకాలు ఊపందుకోలేదు. ఈ రైస్ మొదటి రకానికి అయి ఉంటాయని చాలా మంది భావించారని, అన్నం వండిన తర్వాత కాస్త దొడ్డుగా ఉంటోందని వినియోగదారులు ఫిర్యాదు చేస్తున్నారని వ్యాపారులు పేర్కొంటున్నారు.ఇక అన్నం రుచిగా ఉంటున్నప్పటికీ.. సన్నగా ఉండకపోవడం వల్ల చాలామంది ఈ రైస్ పై ఆసక్తి చూపడం లేదని చెబుతున్నారు. ఈ క్రమంలోనే.. ఓ ట్రేడర్ తెలిసిన వారికి పది కిలోల బ్యాగ్‌లను విక్రయించానని తెలిపారు. అయితే పది కిలోల బ్యాగ్‌లను 40 వరకు తెచ్చి, అమ్మడానికి నానా తంటాలు పడ్డానని చెప్పారు. కాగా, రెండోసారి ఎవరూ ఈ బియ్యం తీసుకోలేదన్నారు. అలాగే, కాచిగూడలోని ఓ ట్రేడర్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. తాను 15 రోజుల నుంచి అమ్మకాలు చేస్తున్నానని, వినియోగదారులకు ముందుగా నమునా బియ్యం చూపించి విక్రయిస్తున్నానని చెప్పారు. మొదట 10 కిలోల బ్యాగులు 200 తెప్పించి, పూర్తిగా విక్రయించానని, రెండో సారి 100 తీసుకొచ్చినట్లు తెలిపారు. మరి నగరంలో పలు ప్రాంతాల్లో ఈ భారత్ రైస్ ను పంపిణీ చేస్తున్నారు. అయితే ఆ పంపిణీ కేంద్రాలు ఈ కింద విధంగా ఉన్నాయి.

పంపిణీ కేంద్రాలు..

ఏపీ రైస్ స్టోర్స్, మెట్టుగూడ
చంద్రమౌళి ట్రేడర్స్, కార్వాన్
ధనలక్ష్మి ఎంటర్‌ప్రైజెస్, ఎస్ఆర్‌నగర్
డింగ్‌డాంగ్ సూపర్ మార్కెట్
గౌతమ్‌రైస్ డిపో, కాప్రా
జై తుల్జాభవానీ ఏజెన్సీ, లంగర్‌హౌజ్
మాణిక్య ట్రేడర్స్, ఆర్‌కే పురం
మురళీ కిరణ్ అండ్ జనరల్ స్టోర్స్, పటాన్‌చెరువు
ముత్తయ్య గ్రాండ్ బజార్, శేరిలింగంపల్లి
ఖైసర్ కిరాణా అండ్ జనరల్ స్టోర్, హైదరాబాద్
సాయిదీప్ సూపర్ స్టోర్స్, మెదక్
సిర్వి ట్రేడర్స్, బోడుప్పల్
శంకర్ ట్రేడింగ్ కంపెనీ, సికింద్రాబాద్
శ్రీ గోవిందా ట్రేడర్స్, కాచిగూడ
శ్రీ వీరభద్ర ట్రేడర్స్, కవాడిగూడ
శ్రీ అంబ ట్రేడర్స్, హైదరాబాద్
శ్రీ బాలాజీ రైస్ డిపో, రాంనగర్
శ్రీ సాయిబాబా రైస్ డిపో, కార్వాన్
సాయిశివ రైస్ ట్రేడర్స్, కర్మన్‌ఘాట్
శ్రీ సాయి ట్రేడర్స్, కొత్తపేట
శ్రీ ట్రేడర్స్, చందానగర్
ఉజ్వల్ ట్రేడర్స్, మల్లేపల్లి
ఉప్పు రాజయ్య ట్రేడర్స్, షాపూర్‌నగర్
రిలయన్స్, దేవరయంజాల్


# రేవంత్‌కు లిట్మస్ టెస్ట్



హైదరాబాద్ : తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాల జోష్‌ను లోక్‌సభ ఎన్నికల్లోనూ కొనసాగించాలని సీఎం, టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి భావిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో 64 సీట్లు గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. తర్వాత బీఆర్ఎస్‌కు చెందిన ముగ్గురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారు. దీంతో ఆ పార్టీ బలం సీపీఐతో కలిసి 68కి పెరిగింది. ఈ క్రమంలో లోక్‌సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు.ఇక లోక్‌సభ ఎన్నికల్లో కనీసం 14 సీట్లు గెలవాలని రేవంత్‌రెడ్డి టార్గెట్ పెట్టుకున్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్ బలహీన పడిన నేపథ్యంలో బీజేపీ, కాంగ్రెస్ మధ్యనే పోటీ ఉంటుందని భావిస్తున్నారు. తమ వంద రోజుల పాలనలో ప్రవేశపెట్టిన ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శ్రీకారం చుట్టడం తదితర పథకాలు లోక్‌సభ ఎన్నిల్లో మెజారిటీ స్థానాల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తాయని రేవంత్ ధీమాగా ఉన్నారు. కానీ, గ్రౌండ్ లెవల్ మరోలా ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. భారీ టార్గెట్‌తో రేవంత్ ఇబ్బంది పడతారని కొంతమంది పేర్కొంటున్నారు. ఏరకంగా చూసిన కాంగ్రెస్ 10 నుంచి 11 స్థానాలకు మించి గెలవలేదని అంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత క్రమంగా బలహీన పడుతున్న బీఆర్ఎస్.. లోక్‌సభ ఎన్నికల్లో తమకు బలంగా మారుతుందని కాంగ్రెస్ భావిస్తోంది. గత లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు అనుకూలంగా ఉన్న ఓటర్లు.. ఈసారి కాంగ్రెస్‌కు ఓటేస్తారని లెక్కలు వేసుకుంటున్నారు. బీజేపీకి ఓటు బ్యాంకు ఆ పార్టీకి ఉన్నా.. కాంగ్రెస్ + బీఆర్ఎస్ ఓటు బ్యాంకు మెజారిటీ స్థానాల్లో కాంగ్రెస్ గెలుపునకు బాటలు వేస్తుందని అంచనా వేస్తున్నారు.అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన గ్యారంటీలతోపాటు మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ జాప్యం చేస్తోంది. ప్రధానంగా రైతు రుణమాఫీ చేయలేదు. మహిళలకు రూ. 2,500 ఆర్థికసాయం అందలేదు. కొత్త రేషన్‌కార్డులు జారీ చేయలేదు. కల్యాణలక్ష్మి కింద తులం బంగారం ఇవ్వడం లేదు. వ్యవసాయానికి సాగునీటి సమస్య, కరెంటు కష్టాలు, పెన్షన్ల పెంపు జరుగలేదు. దీంతో ఇవి ఎన్నికల్లో ప్రభావం చూసే అవకాశం ఉందిఇక ఈ లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ మరింత పుంజుకుంటుందని తెలుస్తోంది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ 8 స్థానాల్లో గెలిచింది. 13 శాతంపైగా ఓట్లు సాధించింది. ఇక కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉంటేనే దేశం సురక్షితంగా ఉంటుందన్న భావన చాలా మందిలో ఉంది. యువత బీజేపీకి మద్దతుగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో బీజేపీ గతంలో గెలిచిన 4 స్థానాలకు, మరో 4 స్థానాలు జత కలిసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఇక అసెంబ్లీ ఎన్నికల్లో ఘోరంగా దెబ్బతిన్న బీఆర్ఎస్ లోక్‌సభ ఎన్నికల్లో సత్తా చాటాలనుకుంటోంది. ఇది కాంగ్రెస్ వైఫల్యాలనే ప్రచారాస్త్రాలుగా మలుచుకుంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ టార్గెట్ రీచ్ అవడం కష్టంగా కనిపిస్తోంది. ఈ టార్గెట్ మిస్ అయితే? రేవంత్ సెల్ఫ్ గోల్ కొట్టుకున్నట్లే.ఇక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అన్నీ తానై అధికారంలోకి తెచ్చిన రేవంత్‌పైనే లోక్‌సభ ఎన్నికల భారం పడే అవకాశం ఉంది. మంత్రులు సైలెంట్‌గా ఉన్నారు. దీంతో రేవంత్ రెడ్డి ఒంటరి పోరాటం చేయక తప్పని పరిస్థితి. ఇటీవలే అధికారంలోకి వచ్చిన రాష్ట్రం కాబట్టి తెలంగాణపై కాంగ్రెస్ అధిష్టానం భారీగా ఆశలు పెట్టుకుంది. ఆ ఆశలను నిలబెట్టాలంటే రేవంత్‌రెడ్డి మరింత శ్రమించక తప్పదు. ఆ శ్రమకు తగ్గ ఫలితం వస్తే కాంగ్రెస్‌లో ఆయనకు తిరుగుండదు. తేడా వస్తే మాత్రం అన్ని వేళ్లు రేవంత్‌నే చూపిస్తాయి. ప్రతిపక్షాల రేవంత్ పాలననే టార్గెట్ చేస్తాయి.

# జెడ్పీ చైర్మన్ రోడ్ల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉంది

## -మంథని కాంగ్రెస్ పార్టీ నాయకులు





మంథని : ఇన్ని సంవత్సరాలు రోడ్ల గురించి మాట్లాడనీ పెద్దపెల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు ఇప్పుడు వచ్చి రోడ్లు హెవి లోడ్ తో డ్యామేజ్ అవుతున్నాయని మాట్లాడడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మంథని పట్టణ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ముందు మంథని- పెద్దపెల్లి ప్రధాన రహదారి పై రోడ్లను వారు పరిశీలించారు. సోమవారం మంత్రి శ్రీధర్ బాబు పై పుట్ట మధు వ్యాఖ్యలను వారుఏకధాటిగా ఖండించారు. ఈ సందర్భంగా మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలీ ప్రసాద్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎరుకుల ప్రవీణ్, ఎంపీపీ కొండ శంకర్, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ లుపాత్రికేయులతో మాట్లాడుతూదొంగే దొంగ అన్నట్లుంది ఉంది పుట్టమదు తీరు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలు గడిచిన కాలంలో ఇసుక క్వారిలకు అనుమతులు ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వహయాం లో నాణ్యత లేని రోడ్లు వేసి డబ్బులు దండుకున్నది నీవు కాదా, నీ దగ్గర బంధువులే కదా కాంట్రాక్టర్లు అని అన్నారు. 10 సంవత్సరాలుగా మీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అక్రమంగా వసుళ్ళకుపాల్పడి ఇప్పుడు ఆ కమిషన్లు రావడంలేదని రోడ్డు మీదకు వచ్చి నీ అక్కసు వెళ్లగక్కుతున్నావని అన్నారు. మీ బీఆర్ఎస్ ప్రభుత్వమే ఇసుక క్వారీలకు అనుమతులు ఇచ్చిందని, నీ కనుసన్నులనే ఇక్కడున్న ఇసుకక్వారీలు ఓవర్ లోడ్ తో మరియు వే బిల్లులు లేకుండా అక్రమంగా ఇసుక దందాలు చేసి సొమ్ము చేసుకున్నది నువ్వు కదా అని అన్నారు. మా నాయకులు శ్రీధర్ బాబు గారి పైన శ్రీను బాబు గారి పైన అసత్యపుఆరోపణ చేస్తే ఉరుకునేది లేదని ఖబర్దార్ పుట్ట మధు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పోలు శివ, ప్రచార కమిటీ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, పాక్స్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఎంపీటీసీ చైతన్య ప్రభాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు పెంటరి రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి కుడుదల వెంకన్న, జిల్లా కార్యదర్శి జనగామ నరసింగ రావు, ఐఎన్టియుసి జాతీయకార్యదర్శి పేరవేన లింగయ్య యాదవ్, మంథని మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మంథని రాకేష్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఆరేల్ల కిరణ్ గౌడ్, బీసీ సెల్ నాయకులు మంథని సురేష్, పర్షవేణ మోహన్ యాదవ్, మాజీసర్పంచ్లు చెనవేణ సదానందం,నాగులరాజయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎల్లంకి వంశీ, ఆరెల్లి కిరణ్ గౌడ్, మంథని శ్రీనివాస్, పోరెడ్డి తిరుపతి రెడ్డి,పెయ్యాల సురేష్, రెపాక లక్ష్మణ్, ఎండీ జఫర్, సవాయిగట్టయ్య,చట్లపల్లి సంతోష్,ఉట్ల అనిల్ రెడ్డి లతో పాటు ఇతర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 22న భారత్ కు మస్క్..



న్యూఢిల్లీ : భారత్‌లో టెస్లా కార్ల తయారీ ప్లాంటు పెట్టాలన్న ఆ కంపెనీ ఛైర్మన్ ఎలాన్ మస్క్ కల త్వరలోనే నెరవేరబోతోంది. అనేక ప్రయత్నాల తర్వాత టెస్లాను భారత్‌లోకి అనుమతి లభించింది. ఈమేరకు తుది దశ చర్చలు జరిపేందుకు ఆ సంస్థ ఛైర్మన్ మస్క్ ఈనెల 22న భారత్‌కు రాబోతున్నారు. ప్రధాని మోదీతో సమావేశమై చర్చించే అవకాశం ఉంది. ఈ సందరభంగా అధికారికంగా తమ కంపెనీ పెట్టుబడుల ప్రణాళిక ప్రకటించే ఛాన్స్ ఉంది. మస్క్ పర్యటనను కంపెనీ ప్రతినిధులు ఇప్పటికే ధ్రువీకరించారు. దేశీయంగా ఎలక్ట్రిక్ వాహనాల తయారీని ప్రోత్సహించేందుకు భారత్ ఇటీవల కొత్త పాలసీని ప్రకటించింది. పాత పాలసీలో సవరణలు చేసింది. ఈ నేపథ్యంలో మస్క్ భారత్ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. దీని ప్రకారం భారత్‌లో కనీసం 500 మిలియన్ డాలర్లతో టెస్లా కార్ల తయారీ ప్లాంటు నెలకొల్పే కంపెనీలకు తక్కువ సుంకాలతో దిగుమతి చేసుకునే వెసులుబాటు కల్పించింది. ప్రస్తుతం పూర్తిగా తయారైన కారును దిగుమతి చేసుకుంటే 70 శాతం నుంచి 100 శాతం వరకు కస్టమ్స్ సుంకాలు విధిస్తోంది. ఇదే భారత్‌లోకి టెస్లా ఎంట్రీకి అవరోధంగా మారింది.భారత్ కస్టమ్స్ సుంకాలు తగ్గించాలని విదేశీ కంపెనీలు చాలాకాలంగా భారత్‌పై ఒత్తిడి చేస్తున్నాయి. ఇందులో టెస్లా కూడా ఉంది. ఈ క్రమంలోనే భారత్ దేశీయంగా తయారీతో ముడిపెట్టి పాలసీని సవరించింది. దీంతో భారత్‌లో పెట్టుబడి పెట్టే కంపెనీలకే సుంకంలో తగ్గింపు వర్తించనుంది. తాజాగా సవరించిన పాలసీతోనే మస్క్ భారత్‌కు వస్తున్నట్లు తెలుస్తోంది.ఇదిలా ఉండగా ప్రధాని మోదీతో మస్క్ గతేడాది అమెరికాలో చర్చలు జరిపారు. భారత మార్కెట్‌లోకి టెస్లా ఎంట్రీకి సంబంధించి 2024లో తాను వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ క్రమంలో భారత్ పాలసీలో సవరణ చేయడంతో మస్క్ టూర్ ఖరారు అయినట్లు తెలుస్తోంది. 2 లక్షల యూజర్లకు షాక్రపంచంలో అతిపెద్ద సోషల్ మీడియా ప్లాట్‌ఫాంలలో ఒకటైన ఎక్స్ కార్ప్(ట్విట్టర్) 2 లక్షలకు పైగా భారతీయులకు షాక్ ఇచ్చింది. ప్లాట్ ఫాం అధినేత, టెస్లా సీఈవో అయిన ఎలాన్ మస్క్ భారత్ పర్యటనకు రానున్న నేపథ్యంలో పిల్లలపై లైంగిక దాడులు, అశ్లీలతను, ఉద్రిక్తతలను ప్రోత్సహించే కంటెంట్ కట్టడికి ఎక్స్ చర్యలు మొదలు పెట్టింది. ఈ క్రమంలోనే భారత్‌కు చెందిన 2,12,627 ఎక్స్ ఖాతాలను నెల వ్యవధిలో నిషేధించింది.ఫిబ్రవరి 26 నుంచి ఎక్స్ తన సోషల్ మీడియా ఖాతాలపై దృష్టిపెట్టింది. మార్చి 25 వరకు భారతీయ సైబర్‌స్పేస్‌లో ఉగ్రవాదాన్ని ప్రచారం చేసినందుకు 1,235 ఎక్స్ ఖాతాలను తొలగించినట్లు వెల్లడించింది. 2021 కొత్త ఐటీ నిబంధనలకు కట్టుబడి ఎక్స్ కార్ప్ తన నెలవారీ నివేదికలో ఈమేరకు తెలిపింది. మొత్తంగా ఈ రిపోర్టింగ్ ద్వారా దేశవ్యాప్తంగా 2,13,862 ఖాతాలపై నిషేధం విధించినట్లు ఎక్స్ స్పష్టం చేసింది.ఇదిలా ఉండగా ఫిబ్రవరి 26 నుంచి మార్చి 25 వరకు భారతీయ ఎక్స్ వినియోగదారుల నుంచి 5,158 ఫిర్యాదులు అందినట్లు ఎక్స్ కార్ప్ తెలిపింది. తమ గ్రీవెన్స్ రెడ్రెసల్ మెకానిజం ద్వారా వీటిని కంపెనీ పరిష్కరించింది. అంతేకాకుండా, ఖాతా సస్పెన్షన్‌లకు వ్యతిరేకంగా అప్పీళ్లకు సంబంధించిన 86 ఫిర్యాదులను కంపెనీ ప్రాసెస్ చేసింది.



## తారక్ తో ఊర్వశి జిమ్ సెల్ఫీ!

టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్, బాలీవుడ్ స్టార్ నటుడు హృతిక్ రోషన్ లీడ్ రోల్స్ లో యాక్ట్ చేస్తున్న మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్ వార్-2. ఈ సినిమాతో బాలీవుడ్ లోకి గ్రాండ్ ఎంట్రీ ఇస్తున్నారు తారక్. ఇటీవల ఈ మూవీ షూట్ కోసం జూనియర్ ఎన్టీఆర్ ముంబై చేరుకున్నారు. ఆ సమయంలో తన హెయిర్ స్టైల్ ను కవర్ చేస్తూ టోపీ పెట్టుకున్న విజువల్స్ సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొట్టాయి. ఈ సినిమాలో హృతిక్ రోషన్, జూనియర్ ఎన్టీఆర్ కాంబోలో మాస్ సాంగ్ కూడా ఉండనున్నట్లు తెలుస్తోంది. హృతిక్, తారక్ సూపర్ స్టైలిష్ డ్యాన్సర్లని అందరికీ తెలిసిందే. వీరిద్దరి కాంబోలో వరల్డ్ క్లాస్ మెస్మరైజింగ్ సాంగ్ ను మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట. ఆ పాట నెక్స్ట్ లెవెల్ లో ఉంటుందని సినీ వర్గాల్లో టాక్. బాలీవుడ్ బడా నిర్మాణ సంస్థ యశ్ రాజ్ ఫిల్మ్స్ ఈ సినిమాను భారీ బడ్జెట్ తో రూపొందిస్తోంది. ప్రస్తుతం యశ్ రాజ్ ఫిల్మ్స్ స్టూడియోలో ఎన్టీఆర్, హృతిక్ రోషన్ పై కీలక యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు మేకర్స్. 10 రోజుల పాటు ఈ కీలక షెడ్యూల్ జరగనుంది. ఈ మూవీలోని పాత్ర కోసం ఎన్టీఆర్ ఇంటర్నేషనల్ ఫిట్నెస్ ఎక్స్పర్ట్ తో రెండు వారాలపాటు ట్రైనింగ్ సెషన్ లో పాల్గొన్నారని సినీ వర్గాల్లో టాక్ నడుస్తోంది. ముంబై షెడ్యూల్ తర్వాత హైదరాబాద్ చేరుకుని దేవర షూటింగ్ లో పాల్గొనున్నారు తారక్.



## రామ్ చరణ్ అతన్ని పక్కనబెట్టినట్లేనా?

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కొత్త చిత్రాల షెడ్యూల్ ఫిక్సైన సంగతి తెలిసిందే. గేమ్ ఛేంజర్ షూటింగ్ పూర్తికాగానే జూన్ నుంచి ఆర్సీ 16 రెగ్యులర్ షూటింగ్ మొదలవుతుంది. ఇది బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం. ఇది పూర్తవ్వగానే వెంటనే సుకుమార్ దర్శకత్వంలో తన 17వ చిత్రాన్ని సైతం ప్రకటించారు. వచ్చే ఏడాది ఆర్సీ 16 రిలీజ్ అవుతుంది. అటుపై సుకుమార్ సినిమా రిలీజ్ తేదీపై క్లారిటీ వస్తుంది. మరి కన్నడ దర్శకుడు నార్తన్ ప్రాజెక్ట్ ఏమైనట్లు? అంటే దానిపై మళ్లీ ఎలాంటి అప్ డేట్ లేదనే తెలుస్తోంది. దాదాపు ఆ కాంబినేషన్ లో సినిమా ఉండే అవకాశం కూడా దరిదాపుల్లో లేనట్లే కనిపిస్తోంది. వాస్తవానికి గేమ్ ఛేంజర్ తర్వాత చరణ్ ..నార్తన్ తోనే సినిమా చేస్తాడని ఏ రేంజ్ లో ప్రచారం సాగిందో తెలిసిందే. ఇది పాన్ ఇండియా ప్రాజెక్ట్ అని..ఓ యూనిక్ కథాంశంతో యూనివర్శల్ గా కనెక్ట్ అయ్యే పాయింట్ అని గట్టిగానే ప్రచారం సాగింది. ఆ సమయంలో సుకుమార్ పేరుగానీ..బుచ్చిబాబు పేరుగానీ తెరపైకి రాలేదు. దీంతో ఆ కాంబినేషన్ లో సినిమా దాదాపు కన్ఫమ్ అయినట్లే నని అంతా భావించారు. కానీ చివరి నిమిషంలో సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి. నార్తన్ పక్కకు పోయి బుచ్చి...సుక్కులు తెరపైకి రావడం షాకింగ్ అనే చెప్పాలి. మరి నార్తన్ తో మళ్లీ చరణ్ ఛాన్స్ తీసుకునే అవకాశం ఉంటుందా? అంటే చెప్పలేని పరిస్థితి. దర్శకుల ఎంపిక విషయంలో ఎప్పుడెలా సమీకరణాలు మారుతుంటాయో గెస్ చేయడం కష్టం. అప్పట్లో కొరటాల శివతో చరణ్ సినిమా తెంకాయ కొట్టి మరీ ఆపేసాడు ఓసినిమా. ఆ సినిమా ఎందుకు ఆగిపోయిందో? కారణం ఏంటి? అన్నది ఇంతవరకూ క్లారిటీ లేదు. చరణ్ గానీ..కొరటాల గానీ ఎక్కడా ఓపెన్ అయింది లేదు. తాజాగా నార్తన్ విషయంలో కూడా అలాంటి చెప్పకూడని సంఘటన ఏదైనా చోటు చేసుకుందా? అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న.

## కన్నప్ప.. ప్రభాస్ ఎలా కనిపించబోతున్నాడు?

పాన్ ఇండియా లెవల్ లో భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టు కన్నప్ప. మహా శివుడి పరమ భక్తుడు కన్నప్ప జీవితం ఆధారంగా రూపొందుతున్న ఈ సినిమాలో మంచు విష్ణు హీరోగా నటిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని ముఖేష్ కుమార్ సింగ్ తెరకెక్కిస్తుండగా.. కలెక్షన్ కింగ్ మంచు



మోహన్ బాబు నిర్మిస్తున్నారు. గత ఏడాది ఆగస్టులో ఈ సినిమా షూటింగ్ మొదలవ్వగా ఇప్పటికే న్యూజిలాండ్ లో రెండు కీలక షెడ్యూళ్లను పూర్తి చేసుకుంది. ప్రస్తుతం రామోజీ ఫిల్మ్ సిటీలో వేసిన ప్రత్యేకమైన సెట్ లో షూటింగ్ జరుగుతోంది. ఈ మధ్య మహా శివరాత్రి కానుకగా మంచు విష్ణు ఫస్ట్ లుక్ ను విడుదల చేశారు మేకర్స్. చేతిలో విల్లు పట్టుకుని జలపాతం నుంచి బయటకు వస్తూ విష్ణు ఇంటెన్స్ లుక్ లో కనిపిస్తున్నారు. ఇక ఈ మూవీలో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఓ రోల్ పోషిస్తున్న విషయం తెలిసిందే. ఈ విషయాన్ని మంచు విష్ణు ఇప్పటికే ధ్రువీకరించగా.. రోల్ వివరాలు మాత్రం వెల్లడించలేదు. అయితే ప్రభాస్ మహా శివుడిగా కనిపించనున్నారని ఎప్పటి నుంచో వార్తలు వస్తున్నాయి. ఈ మధ్య షూటింగ్ లో కూడా ప్రభాస్ పాల్గొంటున్నట్లు టాక్ వినిపిస్తోంది. చేతి నిండా సినిమాలతో బిజీగా ఉన్న ప్రభాస్.. ఐదు రోజుల కాల్ షీట్స్ ఇచ్చారని తెలిసింది. అయితే మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన ఈ సినిమాలో ప్రభాస్ నందీశ్వరుడిగా కనిపించబోతున్నట్లు లేటెస్ట్ టాక్. శివుడి పాత్ర చేయాలని విష్ణు ఒత్తిడి తెచ్చినా.. అందుకు ప్రభాస్ రిజెక్ట్ చేశారట. నందీశ్వరుడు రోల్ కు మాత్రమే ఓకే చెప్పినట్లు టాలీవుడ్ ఇండస్ట్రీలో వార్తలు వినిపిస్తున్నాయి. శివుడి పాత్రను బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ పోషించనున్నారని తాజా సమాచారం. ఈ సినిమాలో వీరితోపాటు నయనతార, మోహన్ బాబు, మోహన్ లాల్, శివరాజ్ కుమార్, మధుబాల లాంటి ఎందరో స్టార్ నటీనటులు కనిపించనున్నారు. ఇప్పటికే భారీ అంచనాలు క్రియేట్ చేసుకున్న ఈ సినిమాకు మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. ఈ మూవీకి రచయితగా వ్యవహరించిన మంచు విష్ణు.. కన్నప్ప ప్రాజెక్టుపై భారీ ఆశలే పెట్టుకున్నారు. తన కెరీర్ లో ఓ మైలురాయిగా నిలిచిపోతుందని భావిస్తున్నారు.

## వామ్మోవ్! జాన్వీ ప్రియుడి ఆస్తి విలువ?

టాలీవుడ్ లో దేవర సినిమాతో అడుగుపెడుతోంది జాన్వీకపూర్. తదుపరి చరణ్ సరసనా నటించేస్తోంది. కానీ ఇప్పుడు జాన్వీ కెరీర్ కంటే వ్యక్తిగత జీవితం ఎక్కువగా ఆకర్షిస్తోంది. జాన్వీ కపూర్ భవిష్యత్‌లో ఒక ముఖ్యమంత్రి మనవడిని పెళ్లాడబోతోందా? అంటూ ఒకటే గుసగుస వేడెక్కించేస్తోంది. జాన్వీ కపూర్ ప్రియుడు శిఖర్ పహారియా మాజీ ముఖ్యమంత్రి సుశీల్ కుమార్ షిండే మనవడు. ఇంతకుముందు కాఫీ విత్ కరణ్ లో శిఖర్ స్వయంగా జాన్వీతో సంబంధం గురించి వెల్లడించినప్పటి నుండి హెడ్‌లైన్స్‌లోకొచ్చాడు. ఈ జంట అనేక సందర్భాల్లో కలిసి షికార్లు చేస్తూ కనిపించారు. పలుమార్లు తిరుమలేశుని కలిసి సందర్శించారు. ఇది వారి సంబంధం గురించి ఊహాగానాలకు మరింత ఆజ్యం పోసింది. ఇటీవల జాన్వీ, బోనీ కూడా శిఖర్ తో తమ అనుబంధం గురించి ఓపెనవ్వడంతో దీనిపై ఒక క్లారిటీ అయితే వచ్చేసింది. శిఖర్ గురించి బయటి ప్రపంచానికి తెలిసింది చాలా తక్కువ. అతడి కుటుంబ నేపథ్యం, లైఫ్ స్టైల్, నికర ఆస్తుల విలువ



గురించి తెలిస్తే షాక్ తింటారు. శిఖర్ పహారియా సుప్రసిద్ధ రాజకీయ కుటుంబం నుండి వచ్చారు. అతడి తండ్రి సుశీల్ కుమార్ షిండే, గతంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా సేవలందించారు. అతడి తండ్రి సంజయ్ పహారియా విజయవంతమైన వ్యాపారవేత్త. శిఖర్ తన కుటుంబ రాజకీయ సంబంధాల నుండి వేరుగా తనకంటూ ఒక పేరు సంపాదించుకోగలిగాడు. అతడు ధీరూభాయ్ అంబానీ ఇంటర్నేషనల్ స్కూల్‌కు వెళ్లడానికి ముందు ముంబైలోని బాంబే స్కాటిష్ స్కూల్ , సంస్కృతీ స్కూల్‌లో చదివాడు. అంతేకాదు అతడు జాన్వి పాఠశాల స్నేహితులు. శిఖర్ పోలో క్రీడాకారుడు. నిజానికి అతను రాయల్ జైపూర్ పోలో స్క్వాడ్‌లో భాగంగా ఉన్నాడు. 2013లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించాడు. గుర్రాలపై అతడి ప్రేమ పోలో మైదానానికి మించినది. అతడు గుర్రపు స్వారీ లో నిష్ణాతుడు. శిఖర్ 13 సంవత్సరాల వయస్సు నుండి వ్యాపార ప్రపంచంలో నిమగ్నమై ఉన్నాడు. అతడు తన స్వంత కన్సల్టింగ్ సంస్థను ప్రారంభించాడు. ఇది కొత్త పెంపుడు జంతువుల యజమానులకు సలహాలు ఇస్తుంది. అతడు వాధావన్ గ్లోబల్ క్యాపిటల్ లండన్‌లో పెట్టుబడి విశ్లేషకుడిగా కూడా పనిచేశాడు.

## దెయ్యం ముందు కూడా తమన్నా రా..రా..రా!

మిల్కీబ్యూటీ తమన్నా ఐటం భామగా ఎంతగా ఫేమస్ అయిందన్నది చెప్పాల్సిన పనిలేదు. తొలి ఇన్నింగ్స్ లో హీరోయిన్ గా దూసుకుపోతే సెకెండ్ ఇన్నింగ్స్ లో ఐటం భామగా మార్కెట్ ని షేక్ చేస్తోంది. జైలర్ లో 'రారారా' పాటతో ఆటం బాంబ్ గా అమ్మడి రెట్టింపు క్రేజ్ తో దూసుకుపోతుంది. ఐటం భామ కావాలంటే? తమన్నా ఎంట్రీతో దర్శకులకు



కొత్తగా మరో నాయికని వెతుక్కునే పని తగ్గింది. సౌత్ లో ఎలాగూ ఫేమస్ కావడం...అంతా తెలిసిన వారే కావడంతో! ఆమె తో సంప్రదింపులు సులభం అవుతున్నాయి. తమన్నా ఐటం భామగా బిజీ అవ్వడానికి అదీ కూడా కారణం. తాజాగా అమ్మడు బాలీవుడ్ లో నూ ఐటం పాటలకి ఒకే చెప్పేసింది. ఏకంగా దెయ్యం ముందే చిందులేయడానికి రెడీ అవుతోంది. ప్రస్తుతం శ్రద్దాకపూర్..రాజ్ కుమార్ రావు ప్రధాన పాత్రల్లో ' స్త్రీ'కి సీక్వెల్ తెరకెక్కుతోంది. అమర్ కౌశిక్ దర్శకత్వం వహిస్తోన్న చిత్రంలో మిల్కీబ్యూటీని ఐటం భామగా ఎంపిక చేసినట్లు సమాచారం. ఈ సినిమా కోసం అమర్ ఓ ప్రత్యేక ప్రపంచాన్ని సృష్టించారు. స్త్రీని మించి మరింత ఎంటర్ టైనింగ్ ఉంటుందని చిత్ర వర్గాలంటున్నాయి. దీనిలో భాగంగా ఓ ఐటం పాట కూడా ఉంటే కమర్శియల్ గా మరింత వర్కౌట్ అవుతుందని భావించి తమన్నా తో స్పెషల్ సాంగ్ చేయిస్తున్నారుట. బాలీవుడ్ లో కొంత మంది భామల పేర్లు పరిశీలన అనంతరం తమన్నాని ఫైనల్ చేసినట్లు చిత్ర వర్గాల నుంచి లీకులందుతున్నాయి. దీంతో ఈ చిత్రాన్ని సౌత్ లోనూ పక్కా రిలీజ్ అనే సమాచారం బలంగా వినిపిస్తుంది. ఈ సినిమాని పాన్ ఇండియాలో రిలీజ్ చేసే ఆలోచనలో ఉన్నట్లు కొన్ని నెలల క్రితం వెలుగులోకి వచ్చింది. ఇప్పటికే సౌత్ ఆడియన్స్ కి శ్రద్దా కపూర్ సుపరిచిమతే. అలాగే శ్రీకాంత్ బొల్లా బయోపిక్ తో రాజ్ కుమార్ రావు తెలుగు ఆడియన్స్ కి మరింత దగ్గరవుతున్నాడు. తాజాగా తమన్నా ఎంట్రీతో స్త్రీ-2పై మరింత బజ్ క్రియేట్ అవుతుంది. త్వరలోనే ఆమెపై పాట చిత్రీకరణ ఉంటుందని సమాచారం.

## ఇండియన్ 2.. శంకర్ సెంటిమెంట్ మారట్లే..

సౌత్ ఇండియాలో కమర్షియల్ డైరెక్టర్ గా టాప్ చైర్ లో ప్రస్తుతం రాజమౌళి పేరు గట్టిగా వినిపిస్తోంది. కానీ ఒకప్పుడు శంకర్ పేరు చెప్పేవారు. సోషల్ ఎలిమెంట్ ని కమర్షియల్ అంశాలు జోడించి స్టార్ హీరోలతో సినిమాలు చేసి శంకర్ సక్సెస్ అయ్యారు. అతని ప్రతి సినిమా తమిళంతో పాటు ఇతర భాషలలో కూడా రిలీజ్ అయ్యి సూపర్ హిట్ అయ్యేవి. ముఖ్యంగా శంకర్ సినిమాలు అన్ని తమిళ్, తెలుగు భాషలలో రిలీజ్ అయ్యేవి. తమిళం తరహాలోనే తెలుగులో కూడా శంకర్ సినిమాలకి విశేషమైన ఆదరణ లభించింది. ఆయన సినిమాలలో కమల్ హాసన్ తో 1996లో చేసిన ఇండియన్ మూవీ సెన్సేషనల్ హిట్ అయ్యింది. దానిని తెలుగులో



భారతీయుడు టైటిల్ తో రిలీజ్ చేస్తే ఇక్కడ కూడా సూపర్ హిట్ అయ్యింది. హిందీలో హిందుస్తానీ అనే టైటిల్ తో రిలీజ్ చేసి సక్సెస్ అందుకున్నారు. ఆ సినిమాతోనే డిస్ట్రిబ్యూటర్ గా దిల్ రాజు రేంజ్ పెరిగింది. గతంలో ఇతర భాషలలో తెరకెక్కే సినిమాలు ఏవైనా డబ్బింగ్ చేసేటపుడు ఆయా భాషలకి తగ్గట్లు పేర్లు పెట్టేవారు. హిందీ సినిమాలు తెలుగులో డబ్బింగ్ అయ్యి హిట్ అందుకున్నవి ఉన్నాయి. వాటికి తెలుగు పేర్లే పెట్టారు. అలాగే తమిళ సినిమాలని తెలుగులో రీజనల్ టైటిల్స్ తోనే రిలీజ్ చేశారు. అయితే బాహుబలి తర్వాత ట్రెండ్ మారింది. పాన్ ఇండియా లెవల్ లో రిలీజ్ అవుతోన్న అన్ని సినిమాలకి ఒకే టైటిల్ ని పెడుతున్నారు. అన్ని భాషలకి కనెక్ట్ అయ్యే విధంగా కామన్ టైటిల్స్ ని ఎంచుకుంటున్నారు. కానీ డైరెక్టర్ శంకర్ మాత్రం ప్రస్తుతం కమల్ హాసన్ తో చేస్తోన్న ఇండియన్ మూవీ సీక్వెల్ విషయంలో తన పాత పద్ధతిని ఫాలో అవుతున్నారు. ఈ సినిమాకి తమిళంలో ఇండియన్ 2, తెలుగులో భారతీయుడు 2, హిందీలో హిందుస్తానీ 2 అనే పేర్లు ఖరారు చేస్తూ తాజాగా పోస్టర్స్ రిలీజ్ చేశారు. ఈ పద్దతిలోనే గతంలో ఇండియన్ మూవీ వచ్చి సక్సెస్ అయ్యింది. ఈ కారణంగా ఆయా భాషల ఆడియన్స్ కి ఏ టైటిల్స్ అయితే రీచ్ అయ్యాయో అదే టైటిల్స్ సీక్వెల్స్ కి కూడా ఉంటే ఎక్కువ రీచ్ ఉంటుందని శంకర్ తన ఓల్డ్ ఫార్మాట్ ని ఫాలో అయ్యినట్లు తెలుస్తోంది. ఇండియన్ మూవీ సీక్వెల్ 28 ఏళ్ళ తర్వాత రాబోతోంది కాబట్టి పాత పద్దతిలోనే టైటిల్ ఉండటం బెటర్ అనే మాట కూడా వినిపిస్తోంది. మరి ఈ పద్దతిలో ఇండియన్ మూవీ సీక్వెల్ తో శంకర్ ఏ రేంజ్ సక్సెస్ అందుకుంటాడు అనేది వేచి చూడాలి.



## 'వార్ 2'లో యానిమల్ బ్యూటీ!

త్రిప్తి దిమ్రి పరిచయం అవసరం లేదు. తనదైన అందం, ప్రతిభతో యువహృదయాలను గెలుచుకున్న ఈ బ్యూటీకి 'యానిమల్' బిగ్ బ్రేకింగ్ పాయింట్. బ్లాక్ బస్టర్ యానిమల్ లో రణబీర్ ప్రేయసిగా వేడెక్కించే సన్నివేశాల్లో జీవించింది. త్రిప్తి కి ఈ చిత్రం ఓవర్ నైట్ గేమ్ ఛేంజర్ గా మారింది. నిజానికి త్రిప్తి కెరీర్ పరంగా చాలా స్ట్రగుల్ ని ఫేస్ చేసింది. చాలా సింగిల్ ఆల్బమ్స్ లో నటించి, కొన్ని సినిమాల్లో నటించినా రాని గుర్తింపు త్రిప్తికి ఓవర్ నైట్ లో యానిమల్ పాత్రతో వచ్చింది. ఈ సినిమా రిలీజయ్యాక ఆఫర్లు క్యూ కట్టాయి. ఇప్పటికిప్పుడు భారీ పాన్ ఇండియా సినిమాలకు త్రిప్తి కమిటవుతోంది. తాజా సమాచారం మేరకు త్రిప్తి మోస్ట్ అవైటెడ్ వార్ 2లో నటించనుందని కథనాలొస్తున్నాయి. ఇటీవలే యంగ్ టైగర్ ఎన్టీఆర్ ముంబైలో వార్ 2 టీమ్ తో చేరాడు. హృతిక్-ఎన్టీఆర్ జోడీపై అదిరిపోయే సాంగ్ ని తెరకెక్కించనున్నారని, భారీ యాక్షన్ ఎపిసోడ్స్ ని తెరకెక్కిస్తారని కథనాలొచ్చాయి. ఇప్పుడు త్రిప్తి గురించి కథనాలు వైరల్ అవుతున్నాయి. ఒకవేళ త్రిప్తి ఈ టీమ్ లో చేరినా కానీ, ఎవరి సరసన నటిస్తుంది? అన్నదానిపై క్లారిటీ రాలేదు. త్రిప్తి మరోవైపు ప్రభాస్- సందీప్ వంగా కాంబినేషన్ సినిమా స్పిరిట్ లోను నటించే అవకాశం ఉందని కథనాలొచ్చాయి. త్రిప్తి కోసం టాలీవుడ్ దర్శకనిర్మాతలు పలువురు క్యూలో ఉన్నారు. ఇతర పరిశ్రమల నుంచి ఆఫర్లు వెల్లువెత్తుతున్నాయని ఇంతకుముందు కథనాలొచ్చాయి. మరోవైపు వార్ 2 చిత్రాన్ని యష్ రాజ్ ఫిలింస్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిస్తోంది. ఈ చిత్రంలో ఇద్దరు మించి అందగత్తెలతో అదిరిపోయే విన్యాసాలను వీక్షించే సౌలభ్యం ఉందని కథనాలొస్తున్నాయి.



## అదే నిజమైతే నిధి నిరాశకు బ్రేక్!

నటసింహ బాలకృష్ణ కథానాయకుడిగా 109వ చిత్రం బాబి దర్శకత్వంలో శర వేగంగా జరుగుతోన్న సంగతి తెలిసిందే. బాలయ్య మాస్ ఇమేజ్ ని రెట్టింపు చేస్తూ భారీ అంచనాల మధ్య మాస్ కా బాప్ అనిపించేలా బాబి తెరకెక్కిస్తోన్న చిత్రమిది. దీంతో అంచనాలు సినిమాపై అంతకంతకు రెట్టింపు అవుతున్నాయి. బాలయ్య ని ఎంతటి మాస్ రోల్ లో చూపిస్తున్నాడు? అతడి లుక్ ఎలా ఉండబోతుంది? అన్న ఎగ్జైట్ మెంట్ అభిమానుల్లో అంతకంతకు రెట్టింపు అవుతుంది. ఈ నేపథ్యంలో సినిమా గురించి ఇంట్రెస్టింగ్ అప్ డేట్ బయటకొచ్చింది. ఇందులో అందాల తార నిధి అగర్వాల్ ని ఎంపిక చేసినట్లు సమాచారం. అయితే నిధి బాలయ్యకి జోడీగా రొమాన్స్ చేస్తుందా? కీలక పాత్ర అన్నది మాత్రం క్లారిటీ లేదు. ఇంతవరకూ బాలయ్య సరసన హీరోయిన్ ఎవరు? అన్నది క్లారిటీ లేదు. వాళ్లు ..వీళ్లు నటిస్తున్నారనే ప్రచారం తప్ప సరైన సమాచారం లేదు. తాజాగా నిధి ఎంట్రీతో! ఆ ఛాన్స్ ఆమె తీసుకుంటుందా? అన్నది చూడాలి. ఇదే నిజమైతే నిధి పంట పండినట్లే. అమ్మడు రెండేళ్లగా అవకాశాల కోసం కళ్లు కాయలు కాచేలా ఎదురు చూస్తోంది. పీకే సరసన హరిహర వీరమల్లు లో ఛాన్స్ అందుకున్నా? అది మధ్యలో ఆగిపోయింది. అది తిరిగి మొద లవుతుందా? లేదా? అన్నది కూడా తెలియదు. దీంతో నిధి అగర్వాల్ మరింత నిరుత్సాహ పడింది. సరిగ్గా ఇదే సమయంలో బాలయ్య ఛాన్స్ నిజమైతే బూస్టింగ్ లాంటిందని చెప్పొచ్చు. ప్రస్తుతం బాలయ్య ఎన్నికల ప్రచారం పనుల్లో బిజీగా ఉన్నారు. అవి పూర్తికాగానే మళ్లీ షూట్ లో బిజీ అవుతారు. అంతవరకూ బాలయ్య లేని సన్నివేశాలు చిత్రీకరిస్తారు. దీనిలో భాగంగా నిధి అగర్వాల్ పై కొన్ని సన్నివేశాలు చిత్రీకరించే అవకాశం ఉంది. ఇటీవలే విరామానికి ముందు వచ్చే సన్నివేశాల్ని హైదరాబాద్ లో చిత్రీకరించారు. దీనిలో భాగంగా బాలయ్యపై కొన్ని భారీ యాక్షన్ సన్నివేశాలు తెరకెక్కించారు. సినిమాలో ఈ సన్నివేశాలు బాలయ్యని ఓ రేంజ్ లో హైలైట్ చేస్తాయని ప్రచారం సాగింది.



# కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి - బండి రమేష్

**కూకట్ పల్లి, ఏప్రిల్ 18, ప్రజా కలం ప్రతినిధి:**

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బూత్ కమిటీ సభ్యుల నుంచి ఎంపి స్థాయి వరకు ప్రతి కార్యకర్త పార్టీ విజయానికి తప్పనిసరిగా కృషి చేయాలని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. ఈనెల 19న జరిగనున్న విస్తృత స్థాయి సమావేశం సందర్భంగా బుధవారం రోజున కెపిహెచ్బి కాలనీ రోడ్ నెంబర్ వన్ లోనీ సితార హొటల్లో ముఖ్య నాయకులతో కూకట్ పల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ వినయ్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ బూత్ స్థాయిలో వీలైనంత త్వరగా కమిటీలు నియమించాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి రెండు డివిజన్లకు కలిపి ఒక దగ్గర త్వరలో సమావేశం ఏర్పాటు చేయనున్నట్టు ఆయన పేర్కొన్నారు. కోఆర్డినేటర్ వినయ్ రెడ్డి మాట్లాడుతూ మతపరంగా జనాభాను విడదీయడం అవసరం లేదని అది కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం కాదన్నారు. ఏఐసిసి ఆదేశాల మేరకు పార్టీ ప్రయోజనాల కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పోరాడాలని సూచించారు. ఈ సమావేశంలో టీపిసిసి కార్యదర్శి సత్యం శ్రీరంగం, ఏ బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, కూకట్ పల్లి మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, కొప్పిశెట్టి దినేష్ కుమార్ మరియు 9 డివిజన్ల అధ్యక్షులు, మహిళ నాయకురాళ్లు పాల్గొన్నారు.

# నీలం మధు గెలుపుకు కృషి చేయండి

## - టిపిసిసి ప్రచార కమిటీ కన్వీనర్ తీన్మార్ మల్లన్న



**గజ్వేల్ 18 ఏప్రిల్ ( ప్రజా కలం ప్రతినిధి )**

మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి, బహుజన బిడ్డ నీలం మధు గెలుపుకు సైనికులా పనిచేయాలని టిపిసిసి ప్రచార కమిటీ కన్వీనర్ తీన్మార్ మల్లన్న కోరారు.

గురువారం జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ యూత్ నాయకులు ఉప్పల ప్రవీణ్ గుప్త, నితీష్ రెడ్డి, మహేందర్ రెడ్డి, ప్రవీణ్, కరుణకర్ రెడ్డి లు హైదరాబాదులో తీన్మార్ మల్లన్నను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించారు.

ఈ సందర్భంగా మల్లన్న మాట్లాడుతూ లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ భారీ విజయం సాధించడం ఖాయమని, యూత్ నాయకులంతా కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని సూచించారు. బహుజన బిడ్డ నీలం మధు ముదిరాజ్ గెలుపుకు సైనికులా పనిచేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకపోవాలని సూచించారు.

# అధిక లోడు టిప్పర్లలో కంకర్

## సరఫరా పట్టించుకోని పోలీసులు ఆర్టిఏ అధికారులు






మెదక్ ఏప్రిల్ 18(ప్రజాకలం ప్రతినిధి)మెదక్ జిల్లా అల్లాదుర్గం పోలీస్ సర్కిల్ పరిధిలోని పెద్ద శంకరంపేట్ రేగోడు మీదుగా అధిక లోడుతో టిప్పర్లలో పర్మిట్ మించి అధిక బరువుతో ఆర్టిఏ పర్మిట్ కి మించి కంకర తీసుకు వెళ్తుండడంతో రోడ్లపై కంకర రోడ్డుపై కిందపడి ద్విచక్ర వాహనదారులు స్లిప్పయి పడిపోయి గాయాల పాలవుతున్నారు ఇట్టి విషయంపై పోలీసులకు రవాణా శాఖ అధికారులకు తెలియజేసిన పట్టించుకోవడం లేదు ఇట్టి విషయమై సంబంధిత పోలీసు అధికారులకు వివరణ కోరగా ఇతర జిల్లాల్లో పనిచేస్తున్న పోలీసులు సరఫరాకు సహాయం చేయమని చెప్తున్నారని వేము ఏం చేయలేకపోతున్నామని సమాధానం చెబుతున్నారు

పోలీసు వారి తనిఖీలు కూడా చూసి చూడనట్టుగా ఉండడం గమనార్ధం అధిక లోడుతో రవాణా జరగకుండా రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడవలసిన బాధ్యత సంబంధిత అధికారుల పైన ఉందని కోరుతున్నారు

# కుర్మగూడెంలో సీతా రాముల కల్యాణం.

సంస్థాన్ నారాయణపురం. ఏప్రిల్18. ప్రజా కలం.

సంస్థాన్ నారాయణపూర్ మండలం కుర్మగూడెం లో శ్రీరామనవమి సందర్భంగా బుధవారం రాత్రి సీతారాముల కళ్యాణం మహొత్సవ కమిటీ ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణ మహొత్సవం ఘనంగా జరిగింది కుర్మగూడెం లోని ఆంజనేయస్వామి దేవాలయం నుండి సీతారాముల ఉత్సవ విగ్రహాలు ఊరేగింపుగా గ్రామ సెంటర్లోని బొడ్రాయి వద్ద ఏర్పాటు చేసిన కళ్యాణ వేదిక వద్దకు డబ్బు చప్పులతో నృత్యాలతో ఆట పాటలతో తీసుకురావడం జరిగింది. కళ్యాణ మహొత్సవ కార్యక్రమాకి ముందు సంప్రదాయ పద్ధతిలో గణపతి పూజ. కంకణ ధారణ. యజ్ఞోపవీత పూజ. నూతన ఉత్సవ విగ్రహాలకు పట్టు వస్త్రలంకరణ. మాంగల్య పూజ. నిర్వహించి శ్రీరాములచే సీతాదేవికి మాంగల్య ధారణ జరిగింది. అనంతరం తలంబ్రాలు మొదలైన కార్యక్రమాలతో వేదమంత్రాలతో సీతారాముల కళ్యాణం మహొత్సవం వైభోగంగా జరిగింది. స్త్రీలు నివాళులతో తలంబ్రాలు తీసుకొచ్చి స్వామి వార్లకు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించి తమ మొక్కలు చెల్లించుకున్నారు. కురుమ గూడెంలో మొదటిసారి సీతారాముల కళ్యాణం మహొత్సవం జరగడం వల్ల గ్రామంలో బంధుమిత్రులతో కోలాహలంగా కనిపించింది. కళ్యాణ మహొత్సవం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సీతారాముల కళ్యాణం మహొత్సవానికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ కురుమ లక్ష్మీ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఎడ్ల సీతయ్య యాదవ్. నీళ్ల లింగస్వామి కురుమ. చెరుకుపల్లి బీరయ్య కురుమ. వల్లపు శ్రీశైలం. మర్ల గణేష్. శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం చైర్మన్ మాజీ ఉపా సర్పంచ్ రాచకొండ రామచంద్రయ్య. కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ నారాయణపూర్ మండల అధ్యక్షులు గణం అంజయ్య కురుమ. మాజీ సర్పంచ్ చేరుకుపెల్లి నర్సింహ్మ కురుమ. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రాచకొండ శ్రీనివాస్. కాంగ్రెస్ పార్టీ నాయకులు చేరుకుపెల్లి సత్తయ్య కురుమ. కోడూరి నరసింహ కురుమ. బీ ఆర్ స్ పార్టీ నాయకులు చేరుకుపెల్లి లింగస్వామి కురుమ. బీజేపీ నాయకులు చేరుకుపెల్లి రమణ కురుమ. కోడూరి బీరయ్య కురుమ. కందాల నర్సింహ్మ కురుమ. తదితరులు పాల్గొన్నారు



# ముంబైలో మణిపూర్ దారుణంపై పుస్తకావిష్కరణ



ముంబై:(ప్రజా కలం ప్రతినిధి) ఏప్రిల్ 18

ప్రఖ్యాత రచయిత డాక్టర్ సయ్యద్ హమీద్, క్లిఫ్టన్ డిసోజా లు రచించిన "కొనసాగుతున్న మణిపూర్ సంఘర్షణ మరియు సంక్షోభంపై సంగ్రహం" అనే ఇంగ్లీష్ పుస్తకావిష్కరణ సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సొసైటీ అండ్ సెక్యులరిజం, సిటిజన్స్ ఫర్ పిస్ అండ్ జస్టిస్ లచే గురువారం ముంబై ప్రెస్ క్లబ్ లో జరగింది. ఇందులో నగరం లోని ప్రముఖులైన డాక్టర్ ప్రకాశ్ లూయిస్, ఫాదర్ ఫ్రజెర్ మస్కరేహన్స్, తీస్తా సెతాల్వాడ్, నేహా దబాడే, డాల్ఫీ డిసోజా, కల్పన శర్మ తదితర్లు పాల్గొని ప్రసంగించారు. మణిపూర్ నరమేధానికి ఇంచుమించు సంవత్సరం కానుంది అయిన హింస కొనసాగడం దౌర్భాగ్యం. దీని పరిణామాలు దేశంలోని ఇతర ప్రాంతాల్లో కూడా కొద్దోగొప్పో అదే తీరులో కనిపించడం కూడా దౌర్భాగ్యంగా ఉందని మేధావులు వాపోయారు. ఈ పుస్తకం ప్రముఖ్యంగా మణిపూర్ లోని గ్రౌండ్ ఘటనలపై ఆధారపడి ఉందన్నారు.

అక్కడ కూకీ నాగా మెయితీల సమస్య కాదని ముమ్మాటికీ మానవ హక్కుల ఉల్లంఘన జరిగిందని వారన్నారు. పీడిత సముదాయాల మధ్య సంవాదం (చర్చ) జరగాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఈ పుస్తకాన్ని అందరు చదవాలి చదవించాలని కోరారు. మణిపూర్ బయట వున్న ప్రపంచం బాధితులకు అన్ని రకాల మద్దతును కూడగట్టేందుకు కృషి చేయాలని వక్తలు కోరారు. మెయిన్ స్ట్రీమ్ మీడియా మణిపూరీల గోస పట్టించుకోక పోవడం దుర్మార్గమని అన్నారు. ప్రస్తుతం "సోషల్ మీడియా" ప్రజల పక్షాన నిలిచి అట్టి దారుణాన్ని బయటి ప్రపంచానికి అందించిదన్నారు.

# ప్రతి ఉపాధి కూలికి జాబ్ కార్డ్ ఇవ్వాలి

మోర్తాడ్:(ప్రజా కలం ప్రతినిధి ఏప్రిల్ 18

జిల్లా నిజామాబాద్ బాల్కొండ నియోజకవర్గంలోని తేదీ 18-4-2024 రోజున మోర్తాడ్ మండలం దొనకల్ గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలతో సమావేశం నిర్వహించడం జరిగింది. కూలీలను ఉద్దేశించి అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు సారా సురేష్ ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జి.కిషన్ జిల్లా కోశాధికారి బి.అశోక్ మహిళా సంఘం నాయకురాలు వి.సత్య అక్క మాట్లాడుతూ ప్రతీ కూలికి జాబ్ కార్డు ఇవ్వాలని అట్లాగే గుర్తింపు కార్డు ఇవ్వాలని ప్రతి మనిషికి 200 రోజులు పని కల్పించాలని నిత్యవసర వస్తువులు రోజురోజుకు పెరుగుతున్న ధరల్ని దృష్టిలో పెట్టుకొని నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా రోజువారి కూలి పెంచాలని కొలతలతో నిమిత్తము లేకుండా మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని రోజుకు 600 రూపాయలు ప్రతి కూలికి ఇవ్వాలని పాత జాబు కార్డులో స్థానంలో కొత్తగా ప్రతి వ్యక్తికి జాబు కార్డ్ ఇవ్వాలని గడ్డపారలు సరి పెంచుకోవడానికి అదనంగా డబ్బులు ఇవ్వాలని పరలో తట్టలు సమకూర్చాలని ఆటో చార్జీలు పెంచి ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం ఫీల్డ్ ఆఫ్ ఫీల్డ్ అసిస్టెంట్లకు జీతాలు పెంచాలని కనీసం 20 వేలకు తగ్గకుండా నెల జీతం ఉండాలని మెట్లకు కూడా నెలకు పదివేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# మహాత్మ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

- **అధ్యక్షులుగా వసంతాల శివకుమార్ (సాక్షి)**
- **ప్రధాన కార్యదర్శిగా ఎస్కే.షబ్బీర్ (ఆంధ్రజ్యోతి)**
- **కోశాధికారిగా అంబోజి రామ్ (విశ్వంవాయిస్) ఎన్నిక**






**ఎటపాక ఏప్రిల్ 18 ప్రజాకలం ప్రతినిధి**

ఎటపాక మండలం సీనియర్ పాత్రికేయుల ఆత్మీయ సమ్మేళనం లక్ష్మీపురం ముత్యాలమ్మ గుడి వద్ద గురువారం జరిగింది. ఈ సందర్భంగా మహాత్మ ప్రెస్ క్లబ్ నూతన కమిటీని సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులుగా వి.వి.ఎస్. టీ.శ్రీనివాస్ వ్యవహరించగా క్లబ్ అధ్యక్షులుగా వసంతాల శివకుమార్ (సాక్షి) , ప్రధాన కార్యదర్శిగా ఎస్కే. షబ్బీర్ (ఆంధ్రజ్యోతి) , కోశాధికారిగా అంబోజి రామ్ (విశ్వంవాయిస్) ఎన్నిక అయ్యారు. అయితే ఉపాధ్యక్షులుగా అగ్నిపర్తి వెంకట్ , సహాయ కార్యదర్శిగా గంటా రవికుమార్ , న్యాయ సలహాదారులుగా ఇసంపల్లి శ్రీనివాస్ , తిరువీధుల మల్లికార్జునరావు , ప్రచార కార్యదర్శిగా మర్లపాటి అజయ్ తో సహ 13 మందితో కమిటీ ఎన్నిక కాబడ్డారు. ఈ ఎన్నిక నేపథ్యంలో సభ్యులందరూ హర్షం వ్యక్తం చేశారు. మండల నాయకులు , ప్రముఖులు ప్రెస్ క్లబ్ ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నర్సా రెడ్డి



**గజ్వేల్ :18 ఏప్రిల్ (ప్రజా కలం ప్రతినిధి)**

గజ్వేల్ పట్టణానికి చెందిన మంగలి శ్రీరాం నరసింహులు గత కొంతకాలం నుండి అనారోగ్యంతో బాధపడదు ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట డిసిసి అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించాడు.

కాంగ్రెస్ నాయకులు జంగం బలరాం గౌడ్, జంగం రమేష్ గౌడ్ వారి తల్లిదండ్రులు కీ "శే జంగం నారాయణ గౌడ్ కిష్టమ్మ జ్ఞాపకార్థం మంగలి శ్రీరాం నరసింహులు కుటుంబానికి తన వంతు సహాయంగా బియ్యాన్ని సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ మునగారి రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, సర్దార్ ఖాన్, మతిన్, ఆజర్, పంజలా శ్రీకాంత్ గౌడ్, జంగం వెంక టేష్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు పాలొగొన్నారు.

# స్కూటి అదుపుతప్పి ఇద్దరికి తీవ్ర గాయాలు

వలిగొండ ఏప్రిల్ 19 ప్రజాకలం: స్కూటి ఆదుపుతప్పి కింద పడి ఇద్దరు గాయపడ్డ ఘటన మండల పరిధిలోని ఆరుర్ గ్రామ శివారులో చోటు చేసుకుంది. 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని లోతుకుంట కస్తూర్బా గాంధీ పాఠశాలలో పనిచేస్తున్న ఇద్దరు మహిళ టీచర్లు విధులు ముగించుకొని ఇంటికి వెలుతుండగా మండల పరిధిలోని అరూరు గ్రామ వేదశ్రీ వెంచర్ సమీపంలో స్కూటి అదుపుతప్పి కింద పడిన ప్రమాదంలో బద్దుల అనూష,గంట్టేపాక శైలజలు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదంలో గాయపడిన ఇద్దరు టీచర్లను మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు 108 సిబ్బంది తెలిపారు.



## మెదక్ ఎంపీ గా వెంకట్రాంరెడ్డి గెలుపు ఖాయం - రిప్పల స్వామి ముదిరాజ్

గజ్వేల్ నియోజకవర్గం:18 ఏప్రిల్ 2024( ప్రజా కలం ప్రతినిధి )

రాబోయే ఎంపీ ఎన్నికల్లో మెదక్ ఎంపీ అభ్యర్థి గా ఎమ్మెల్సీ వెంకట్రామి రెడ్డి గెలుపు ఖాయమని ముద్దపూర్ బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు రిప్పల




స్వామి ముదిరాజ్ అన్నారు గురువారం గజ్వేల్ నియోజకవర్గం కుకునూర్ పల్లి మండలం ముద్దాపూర్ లో రిప్పల స్వామి మాట్లాడుతూ రాబోయే ఎంపీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి అఖండ విజయం ఖాయమని బిజెపి కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని మోసపూరిత హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని బిజెపి మాటలకే పరిమితమైందని ఆ రెండు పార్టీలు ఓటమి ఖాయమని వెంకట్రాంరెడ్డి సిద్దిపేట కలెక్టర్ గా విధులు నిర్వహించి ఈ ప్రాంత వాసుల కష్టసుఖాల్లో పాలుపంచుకున్న వెంకట్రామిరెడ్డి గెలుపు కోసం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కృషి చేయాలని, అలాగే ఎన్నికల్లో గెలుపొంది డబ్బులు సంపాదించే కోరిక తోటి వెంకట్రామిరెడ్డి రావడంలేదని సేవాభావంతో రాజకీయాల్లోకి వస్తున్న మనమంతా అండగా ఉండి వారిని గెలిపించే బాధ్యత మనపై ఎంతైనా ఉందని అన్నారు

## బిజెపిలో చేరిన బద్దం భాస్కర్ రెడ్డి

### - తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన భాస్కర్ రెడ్డి

వలిగొండ ఏప్రిల్ 19 ప్రజాకలం: మండల పరిధిలోని కంచనపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం భాస్కర్ రెడ్డి గురువారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు,కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు.భాస్కర్ రెడ్డి వలిగొండకు టీఆరెస్ జండా తెచ్చిన మొదటి వ్యక్తి,ఆయన 2001 నుండి



టీఆరెస్ లో కొనసాగుతూ తెలంగాణ ఉస్యమంలో చురుకైన పాత్ర పోషించారు.మండలంలోని బునాదిగాని కాలువ మంజూరు కోసం అహర్నిశలు కష్టపడి పాదయాత్ర చేశారు.భాస్కర్ రెడ్డి టీఆరెస్ లో మండల అధ్యక్షుడిగా,ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులుగా,రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా పదవులు నిర్వహిస్తూ కేసీఆర్ ఆదేశాల మేరకు పనిచేశారు.కేసీఆర్ ఉద్యమ కారులను పక్కకు పెడుతూ కొత్తగా వచ్చిన వారిని అందలం ఎక్కిస్తున్నారని నీరసంగా బిఆర్ఎస్ కు రాజీనామా చేసి బిజెపిలో చేరినట్లు ఆయన తెలిపారు.

## వాటర్ ప్లాంట్ ను సీల్ చేసిన రెవెన్యూ ఇన్స్పెక్టర్ యాదగిరి

**మహేశ్వరం, ఏప్రిల్ 18, (ప్రజా కలం)**

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రం శ్రీ వెంకటరమణ కాలనీ పేస్ వన్ పక్క కాలనీ లో గత ఐదు సంవత్సరాల నుండి



మహేష్ అనే వ్యక్తి ఎక్కడి నుండో వచ్చి వాటర్ ప్లాట్ స్థాపించి రోజుకు వేల లీటర్ల నీళ్లు అమ్ముకుంటున్నాడని ఆరోపణ రావడంతో రెవెన్యూ అధికారులు వచ్చి విచారణ జరిపారు. భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయని ఎన్నోసార్లు మూసివేయాలని చెప్పిన వినడం లేదని అధికారులకు ఎన్నోసార్లు ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. చివరకు శ్రీ వెంకటరమణ కాలనీ అధ్యక్షుడు బాలాజీ రావు, కాలనీ ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ విజ్ఞప్తి మేరకు సరూర్నగర్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ యాదగిరి వచ్చి కాలనీ సభ్యుల ఎదుట పంచనామ చేసి వాటర్ ప్లాంట్ సీల్ చేయడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి, మోహన్ నాయక్, రాజశేఖర్, గాలయ్య, ఆంజనేయులు, గౌతమ్,వివేక్, ప్రవీణ్, రామచంద్ర,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

వలిగొండ ఏప్రిల్ 19 ప్రజాకలం: మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన పత్తెపు లలిత అనారోగ్యంతో మృతి చెందగా,ఆమె అంత్య క్రియల ఖర్చుల నిమిత్తం పహిల్వాన్ పురం గ్రామానికి చెందిన ఏజెఆర్ ఫౌండేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో 5000వేల రూపాయల ఆర్థిక సాయాన్ని మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ కొమిరెల్లి సంజీవ రెడ్డి,దంతురి నరేష్,శ్రీశైలం,ఏజెఆర్ టిం సభ్యులు ఉన్నారు



## నమ్మకద్రోహులకు ప్రజలే బుద్ధి చెప్తారు

### -జడ్పిటిసిలు అనురాధ పత్యానాయక్, జర్పుల దశరత్ నాయక్



**కల్వకుర్తి, ఏప్రిల్ 18, (ప్రజా కలం)**

తెలంగాణ రాష్ట్రంలో గడిచిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు, ఆచరణకు సాధ్యం కానీ హామీలతో ప్రజలను మోసం చేసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని ఆమనగల్ జడ్పిటిసి అనురాధ పత్యానాయక్, కడ్తాల్ జడ్పిటిసి దశరథ్ నాయక్ ధ్వజమెత్తారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి సాధారణ సగటు మనిషి జీవన విధానంపై ఎంతో ప్రభావం చూపుతోందని తెలిపారు. రాష్ట్రంలో త్రాగునీటికి, సాగునీటికి ఒకవక్క ఇబ్బందులు తలెత్తుతుంటే వాటిని పట్టించుకోకుండా ప్రతిపక్ష పార్టీలపై బురద జల్లే ప్రధాన ఎజెండాతో మాయమాటలు చెప్పి కాలం కొనసాగిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలలో పార్లమెంటుకు పోటీ చేసే అభ్యర్థులు లేక బీఆర్ఎస్ పార్టీ లోని మెజారిటీ అభ్యర్థులను బెదిరించి, మభ్యపెట్టి మాయ మాటలు చెప్పి కాంగ్రెస్,బిజెపి పార్టీ తరఫున అభ్యర్థులుగా ప్రకటించుకోవడం వారి నీచ రాజకీయాలకు నాంది అని తెలిపారు. అబద్ధపు మాటలు చెప్పి, ఇచ్చిన హామీలు నెరవేర్చని కాంగ్రెస్ పార్టీని, కేంద్రంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉండి తెలంగాణలో పది పైసల పని చేయని బిజెపి పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పడా నికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ తరఫున అనేక పదవులు అనుభవించి, బీఆర్ఎస్ పార్టీకి నమ్మకద్రోహం చేసి వ్యక్తిగత స్వార్థం కోసం పార్టీలు మారి కాంగ్రెస్,బిజెపి పార్టీ తరవున పార్లమెంటు అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వారికి ప్రజలు ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేసే అభ్య ర్థులు భారీ మెజార్టీతో గెలవబో తున్నారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో కడ్తాల్ వైసీపీ ఆనంద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహా రెడ్డి, వెల్దండ మాజీ ఎంపీపీ వెంకటయ్య గౌడ్, బీఆర్ఎస్ పార్టీ ఆమనగల్ మున్సి పల్ కన్వీనర్ పత్యానా యక్,మాజీ సర్పంచ్ సోనాశ్రీను నాయక్, మార్కెట్ డైరెక్టర్ రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## కాలనీల్లో ఆట స్థలాలు ఉండాలి

### -నందిహిల్స్ లో నూతన క్రికెట్ బాక్స్ ను ప్రారంభించిన అందెల శ్రీరాములు యాదవ్



**మహేశ్వరం, ఏప్రిల్ 18, (ప్రజా కలం)**

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రం మీర్పేట్ కార్పొరేషన్ నందిహిల్స్ బస్టాండ్ సెంటర్ లో డీటీఆర్ క్రికెట్ బాక్స్ ను మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ ప్రారంభించారు. బీజేపీ నాయకులు ద్యాసని సుష్మా తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాక్స్ క్రికెట్ ను ప్రారంభించి.. కాసేపు క్రికెట్ ఆడారు. వేసవిలో చిన్నారులకు మంచి ఉల్లాసంతో పాటు ఆరోగ్యంగా ఉండేందుకు ఉపయుక్తంగా ఉంటుందని శ్రీరాములు యాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఆట స్థలాలు లేక టీవీలు, స్మార్ట్ ఫోన్ లకు పరిమితం కాకుండా మానసికంగా, శరీరకంగా చిన్నారులు ధృడంగా ఉండేందుకు ఇలాంటి క్రీడా ప్రాంగణాలు ఉపయోగపడతాయని అందెల శ్రీరాములు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్, కన్వీనర్ ఎల్మేటి దేవేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, రాఘువేందర్, రాజేందర్ రెడ్డి, కాశీరామ్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి సహా బీజేపీ, బీజేవైఎం, నందిహిల్స్ కాలనీ వాసులు పాల్గొన్నారు.



## సిపిఎం అభ్యర్థి యండి జహంగీర్ గెలిపించాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పాలడుగు భాస్కర్



**భువనగిరి, ఏప్రిల్ 18, (ప్రజా కలం)**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టమును పోరాడి సాధించిన సిపిఎం ను, చట్టాన్ని ఎత్తివేయాలని కుట్రలు చేస్తున్న మోడీ బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా చట్ట పరిరక్షణ కోసం పోరాడుతున్న సిపిఎం భువనగిరి పార్లమెంటు అభ్యర్థి యండి. జహంగీర్ గారిని అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పాలడుగు భాస్కర్ నర్సింహ్మ పిలుపునిచ్చానారు. గురువారం భువనగిరి మండల పరిధిలోని పెంచికల్ పహాడ్, అనాజిపురం గ్రామాలలో సిపిఎం పార్లమెంట్ అభ్యర్థి యండి.జహంగీరి గారిని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పెంచికల్ పహాడ్ గ్రామంలో పని చేస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి కూలీల పని ప్రదేశాన్ని సందర్శించి వారి సమస్యలు తెలుసుకున్న అనంతరం భాస్కర్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటుపరం చేస్తూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న పరిస్థితి ఉన్నదని విమర్శించారు.అనాడు వామపక్షాలు, ప్రజా సంఘాలు పోరాడి సాధించిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామీణ నిరుపేదలకు, వ్యవసాయ కూలీలకు ఉపాధికి ఉపయోగపడుతూ రెండు పూటల తిండి తినడానికి ఉపయోగపడుతుందని, గ్రామీణ పేదలు వ్యవసాయ కూలీలు గౌరవంగా జీవించడానికి ఉపాధి హామీ పనులు తోడ్పడుతున్నాయని అన్నారు. కానీ నేడు అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని ఎత్తివేయాలనే కుట్ర కోణం నుండి ప్రతి బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ కార్మికుల పైన అనేక భారాలు మోపుతూ చట్టంలో ఉన్న సౌకర్యాలు అన్నింటినీ ఎత్తివేస్తున్నదని మొత్తమే చట్టం లేకుండా చేయాలనే ఆలోచనలో బిజెపి ఉన్నదని ఈఎన్నికల్లో బిజెపి నీ ఓడించకపోతే ఉపాధి చట్టం ఉండదని పేదలందరూ ఐక్యంగా బిజెపిని చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. మరోవక్క నిత్యవసర వస్తువుల ధరలు పెంచుతూ పేదల పైన భారాలను మోపుతున్నదని కార్మిక చట్టాలను కాలరాస్తూ పనివారాన్ని పెంచుతూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న పరిస్థితి ఉన్నదని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో బిజెపితో పాటు కాంగ్రెస్, బిఆర్ఎస్ పూర్తిగా విఫలమయ్యాయి అని ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే ప్రజా ఉద్యమాల సారధి సిపిఎం సిపిఎం అభ్యర్థి ఎండి. జహంగిర్ ని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని వారు తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జే. వెంకటేష్ , కొండమడుగు నర్సింహ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు, మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, కమిటీ సభ్యులు సిలువేరు ఎల్లయ్య, అబ్దుల్లాపురం వెంకటేష్, శాఖ కార్యదర్శి ఏదునూరి వెంకటేశం, నాయకులు బిక్షపతి బాలయ్య, స్వామి, బాలరాజు, శ్రీకాంత్, వెంకటేశు, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.





## కమనీయం... రాములోరి కళ్యాణం

తుర్కపల్లి(ప్రజాకలం)

తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామంలోని హనుమాన్ టెంపుల్ ఆవరణలో మంగళవారం రాత్రి సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. శ్రీ సీతారాముల వారిని పంచామృతాలతో అభిషేకం, పట్టు వస్త్రాలంకరణ స్వామి వారికి ప్రత్యేక పూజ నిర్వహించి భక్తులు ఉత్సవ మూర్తులను ఊరేగింపుగా కళ్యాణమండపానికి ఎదుర్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం హెూమాన్ని నిర్వహించారు. వేదమంత్రోచరణాలతో వేద బ్రాహ్మణులు కళ్యాణ తంతును కమనీయంగా నిర్వహించారు.అనంతరం అమ్మవారికి భక్తులు ఒడిబియ్యాన్ని సమర్పించుకొని మొక్కులు చెల్లించుకున్నారు .అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ పురోహితుడు అప్పల గోపాల శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. కళ్యాణంలో సింగం వెంకటేశం ,కొంద్ర ముత్యాలు, గోధుమ కుంట నవీన్ దంపతులు కళ్యాణ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయ స్వామి గుడి నిర్మాణ దాత కోల ఆంజనేయులు సుగుణమ్మ , పందిరి నిర్మాణ దాత సంఘనబోయిన విజయ ఆనంద్ తొలిచుక్క కుమారస్వామి, గోధుమ కుంట పోచయ్య, గోధుమ కుంట మురళి, గోధుమ కుంట వెంకటేష్, గోధుమ కుంట గురునాథం, కొన్నే పాండు, తూటి లచ్చయ్య, కొన్నే కరుణాకర్, కొంద్ర శ్రీశైలం, మద్దూరి మల్లేశం ,బండారి శ్రీశైలం, ఓర్సు బిక్షపతి, వల్లపు మహేందర్, దాసరి పెంటయ్య, తూటి రవి కిరణ్ గ్రామస్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## వాటర్ క్యాన్లు పంపిణీ చేసిన మధుకర్ గౌడ్

తుర్కపల్లి(ప్రజాకలం)

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు తునికి మధుకర్ గౌడ్ వాటర్ క్యాన్లు గురువారం అందజేశారు



.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు ప్రాథమిక పాఠశాలకు వాటర్ సరఫరా చేయనున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో తునికి మల్లికార్జున్ ,కోట నాగరాజ్, గడ్డమీద క్రాంతి , బానోత్ రఘు, తదితరులు పాల్గొన్నారు

## శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే మందుల సామేలు

అడ్డగూడూర్ /ఏప్రిల్ 18(ప్రజాకలం ప్రతినిధి


అడ్డగూడూర్ మండల పరిధిలో ని వెల్దేవి గ్రామంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని గురువారం రోజున ఘనంగా నిర్వహించడం జరిగింది. గ్రామ గౌడ కులస్తులు, గ్రామస్తుల సమక్షంలో నిర్వహించిన పూజా కార్యక్ర మానికి ఎమ్మెల్యే మందుల సామేల్ ముఖ్య అతిథిగా పాల్గొని . భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామస్తులు ఐకమత్యంతో శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి పూనుకోవడం అభినందనీయం అన్నారు. అనుకున్నట్టుగానే ఆలయ నిర్మాణం జరగాలని ఆకాంక్షించారు. ఈ ఆలయ నిర్మాణానికి భూదాతలు తీపిరెడ్డి కరుణాకర్ రెడ్డి S/O ఇంద్రసేనారెడ్డి, తీపిరెడ్డి మల్లారెడ్డి S/O పిచ్చిరెడ్డి గార్లని గౌడ సంఘం కులస్తులు సన్మానించారు. ఈ కార్యక్రమం లో గౌడ సంఘం నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## పేదింటి ఆడపడుచు వివాహానికి ఆర్థిక సహాయం అందజేసిన బిజెపి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్

అడ్డగూడూర్ /ఏప్రిల్ 18(ప్రజాకలం ప్రతినిధి

అడ్డగూడూరు మండల కేంద్రానికి చెందిన సుతారపు సునిత భర్త కీ. శే. వెంకన్న కుమార్తె వివాహం సందర్భంగా బహుమతిగా భువనగిరి బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ 10,000 రూపాయలు బహుమతి గా పంపించడం జరిగింది.ఈ నగదు ను తుంగతుర్తి అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ కూరాకుల వెంకటేశ్వర్లు అడ్డగూడూరు మండల పార్టీ అధ్యక్షుడు ననుబోతు సైదులు ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు ఏనుగు బీరమల్లు మండల ఓబీసీ అధ్యక్షులు మరాటి కుమారస్వామి తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.



## రంజిత్ రెడ్డి గెలుపు కోసం

# కలిసి కట్టుగా పని చేయాలి

### -బూత్ సాయి పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి






**మహేశ్వరం, ఏప్రిల్ 18, (ప్రజా కలం)**

రంజిత్ రెడ్డి గెలుపు కోసం కలిసి కట్టుగా పని చేయాలని మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెల్ గూడా లో దుర్గ కన్వెన్షన్ హాల్లో రాబోయే పార్లమెంట్ ఎన్నికలపై మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బూత్ సాయి ఆత్మీయ సమ్మేళన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మహేశ్వరం మాజీ శాసనసభ్యుడు తీగల కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మన పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించే దిశగా బూత్ స్థాయి కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసి వారి వారి బూతులలో అధిక మెజార్టీ వచ్చే విధంగా పనిచేయాలని ప్రతి బూత్ స్థాయి నాయకుడు కార్యకర్త కలిసి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి వాళ్ళని ఓటు వేయించే విధంగా ప్రతి ఒక్కరు పని చేయాలని కోరారు.

ముఖ్యంగా పాత కొత్త అనే తేడా లేకుండా నేను కూడా మీలో ఒక్కటి వాడిగా వచ్చే నెల 13వ తారీకు వరకు పగలనకా రాత్రి అనక నిర్విరామంగా కష్టపడి మన పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డి ని గెలిపించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇద్దామని తీగల కృష్ణ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జ్ లు నేరెళ్ల శారద, నిజాముద్దీన్, రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్పర్సన్ హరినాథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి, మాజీ జెడ్పిటిసి మీర్పేట్ ఎన్నికల ఇంచార్జ్ బంగారు సత్యనారాయణ, బడంగ్పేట్ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి, సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి మాజీ జెడ్పిటిసినరేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు సిద్ధాల పాండుగౌడ్, సామిడి గోపాల్ రెడ్డి, చల్ల బాల్రెడ్డి,మహిళా కార్పొరేటర్లు పోరెడ్డి పద్మ భాస్కర్ రెడ్డి, అక్కి ఈశ్వర్, మాధవి, గజ్జల రామచందర్, ప్రమీల యాదగిరి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బూత్ స్థాయి నాయకులు పాల్గొన్నారు.




## అన్ని లోక్ సభ స్థానాల్లో

# ధర్మ సమాజ్ పార్టీ పోటీ

### - ధర్మ సమాజ్ పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గా కండెల సుమన్

నిజామాబాద్ ఏప్రిల్ 18


(ప్రజా కలం ప్రతినిధి)



జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో దాదాపు అన్ని స్థానాల్లో ధర్మ సమాజ్ పార్టీ పోటీ చేస్తుంది (డి ఎస్ పి) నిజామాబాద్ పాలరమెట్ అభ్యర్థిగా కండల సుమన్‌ని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.విశారదన్ మహరాజ్ హైదరాబాద్ లో (డి ఎస్ పి) రాష్ట్ర కార్యాలయంలో ప్రకటించడం జరిగింది. సుమన్ మాట్లాడుతూ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గా నియమించిన డా.విశారద న్‌కి కృతజ్ఞతలు తెలియజేస్తూ, బిజెపి,కాంగ్రెస్, బీఆర్ఎస్ ఈ మూడు పార్టీల రెడ్డి వెలమ అగ్రకులాలు కలిసి మూడు కోట్ల మంది బీసీ,ఎస్సీ, ఎస్టీలను ముంచటానికి, మోసగించడానికి మళ్లీ సిద్ధమయ్యాయి దీన్ని అంతే బలంగా దీటుగా ఎదుర్కోవడానికి బిసి, ఎస్సీ, ఎస్టీ సమాజాన్ని అప్రమత్తం చేసి సమాయత్తం చేయడానికి ధర్మసమాజ్ పార్టీ సిద్దపడిందని అన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలంతా ధర్మ సమాజ్ పార్టీ చెప్పుల గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు.

# రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

### - బూత్ స్థాయి కార్యకర్తలు సమావేశంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి



**మహేశ్వరం, ఏప్రిల్ 18, (ప్రజా కలం)**

రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజవర్గం పరిధిలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లాగూడ కానుకదుర్గ కన్వర్షన్ హాల్ లో బూత్ స్థాయి ఆత్మీయ సమ్మేళన సమావేశానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి పాల్గొన్నారు.

అనంతరం చల్లా నరసింహారెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే ప్రజలు దేశవ్యాప్తంగా గత 10 ఏళ్లలో బిజెపి, బిఆర్ఎస్ దోపిడి పాలన తో విసిగిపోయారని అన్నారు.

అదే క్రమంలో గడిచిన 100 రోజుల్లోనే కాంగ్రెస్ ఇచ్చిన మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు మహాలక్ష్మి, రైతు భరోసా, ప్రతి కుటుంబానికి 200 ఉచిత విద్యుత్,యువ వికాసం హామీలను మొన్న జరిగిన తెలంగాణ జన జాతర సభలో 5 నాయ మేనిఫెస్టో విడుదల చేశారు.

ప్రజలు గుర్తించాలని రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహా రెడ్డి అన్నారు. అదేవిధంగా చేవెళ్ల పార్లమెంట్ నుంచి గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణ రెడ్డి, రంగారెడ్డి జడ్పీ చైర్మన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి, టీపీసీసీ మెంబర్ దీప భాస్కర్ రెడ్డి, బడంగ్పేట్ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి, మహేశ్వరం ఇంచార్జి శారదా ,మీర్పేట్ ఇంచార్జి బంగారు సత్యనారాయణ, మాజీ జటీపీసీ జిల్లాల నరేందర్ రెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ చల్లా కవిత బాల్ రెడ్డి , కార్పొరేటర్ సిద్ధాల మౌనిక శ్రీశైలం, కర్మాంఘాట్ మాజీ హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ ఎరుకల వెంకటేష్ గౌడ్ , మాజీ ఎంపీటీసీ నిమ్మల వెంకటేష్ గౌడ్, వార్డ్ మెంబర్ యాదిరెడ్డి, మాజీ ఎంపీటీసీ సిద్దాల దశరథ్,పల్లె పండు గౌడ్, మహిళా అధ్యక్షురాలు గంగమ్మ, మీర్పేట్ మహిళా ప్రెసిడెంట్ పద్మ, పైల శేఖర్ రెడ్డి, విజయ రెడ్డి,సురేందర్ రెడ్డి, మురులేష్ గౌడ్, సుభాష్ రెడ్డి, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

# రంజిత్ రెడ్డి గెలుపు కోసం ఇంటి ఇంటి ప్రచారం

### -కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకి ఈశ్వర్

### -మాజీ సర్పంచ్ కూన యాదయ్య

**మహేశ్వరం, ఏప్రిల్ 18, (ప్రజా కలం)**

మహేశ్వరం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకి ఈశ్వర్,మాజీ సర్పంచ్ కూన యాదయ్య మద్దతుగా డోర్ టు డోర్ ప్రచారం



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కూన యాదయ్య, ఒత్తుల రఘుపతి, గ్రామ అధ్యక్షులు లాజర్,ఆలయ కమిటీ అధ్యక్షులు అల్లే కుమార్, గడగూటి,జంగయ్య, స్వర్ణగంటి సుభాష్ ,ఎపురి నర్సింహ, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ చైతన్య స్కూల్ పై చర్యలు తీసుకోవాలి


### -ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు లిఖిత్ కుమార్

**మహేశ్వరం, ఏప్రిల్ 18, (ప్రజా కలం)**

కందుకూరు మండల కేంద్రంలో శ్రీ చైతన్య స్కూల్ యజమాన్యం అధిక ఫీజులు వసూలు చేస్తుందని ఆ స్కూల్ యజమాన్యంపై ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోవాలని కందుకూరు మండలం ఎస్ ఫ్ ఐ జిల్లా నాయకులు లిఖిత్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రోజున భారతవిద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో కొంతమంది నాయకులు చైతన్య స్కూల్ పై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కందుకూరు మండలంలో ప్రైవేటు విద్యా సంస్థలు విద్యార్థుల నుంచి అనేక రకాలుగా ఫీజులను వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను విద్యార్థులను వేధిస్తున్నారని వాటి స్కూల్ యజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేనిచో జిల్లా కలెక్టర్ కి డిఇఓ కి మరొక వినతి పత్రం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతవిద్యార్థి ఫెడరేషన్ నాయకులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరాలి

### - కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న టీపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి



**మహేశ్వరం, ఏప్రిల్ 18, (ప్రజా కలం)**

చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరాలని టీపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజవర్గం రామకృష్ణ పురం డివిజన్ తెలంగాణ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ముఖ్య నాయకుల ఆత్మీయ సమ్మేళన సమావేశంలో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు టీపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, రామకృష్ణ పురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్ నేత పాల్గొన్నారు. అనంతరం టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే ప్రజలు దేశవ్యాప్తంగా గత 10 ఏళ్లలో బిజెపి వారు బిఆర్ఎస్ దోపిడి పాలన తో విసిగిపోయారని తెలిపారు, అదే క్రమంలో గడిచిన 100 రోజుల్లోనే కాంగ్రెస్ ఇచ్చిన మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు మహాలక్ష్మి, రైతు భరోసా, ప్రతి కుటుంబానికి 200 ఉచిత విద్యుత్,యువ వికాసం హామీలను ప్రజలు గుర్తించాలని అన్నారు, అదేవిధంగా చేవెళ్ల పార్లమెంట్ నుంచి గడ్డం రంజిత్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపిపిసి ఎన్నికల ఇన్చార్జి నిజాంముదిన్, నేరేల్ల శారద, నందిగామ నరసింహ,యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ నేత, యాదయ్య, లింగస్వామి గౌడ్, పగడాల ఎల్లయ్య, జ్ఞానేశ్వర్ యాదవ్,రాజు నాయక్, , అక్బర్, కల్యాణ్, సురేష్, విజయ్, కృష్ణ, మణికంఠ,రఫీ, కిరణ్, హరీ, జాంగిర్, శివ,సురేష్ ఇస్మాయిల్, పింటు, శ్రీకాంత్ రెడ్డి సలీం, శ్రవణ్,కాళిదాస్, శ్రీధర్, శ్రీనాథ్,శ్రీశైలం, లక్ష్మి, రేణుక, సరస్వతి, సుజాత రెడ్డి, శైలజ రెడ్డి, సంతోష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# కేఎల్ఆర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన వైస్ ఎంపీపీ గంగుల శమంతా ప్రభాకర్ రెడ్డి



**మహేశ్వరం, ఏప్రిల్ 18, (ప్రజా కలం)**

మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రం నేదునూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీఅధ్యక్షుడు బొర్ర సురేష్, వైస్ ఎంపీపీ గంగుల శమంతా ప్రభాకర్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు బోయ భాస్కర్, ఎస్సి సెల్ అధ్యక్షులు అంకగాళ్ల జగన్, గ్రామ నాయకులు, కార్యకర్తలు, కమిటీ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి కేఎల్ఆర్ ని మర్యాద పూర్వకంగా కలిసి త్వరలో జరుగు పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేస్తామని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కలిసి పని చేద్దాం

### - బూత్ స్థాయి పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న జెడ్పి చైర్మన్ డాక్టర్ తీగల అనిత హరినాథ్ రెడ్డి

**మహేశ్వరం ,ఏప్రిల్ 18, (ప్రజా కలం)**

కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కలిసి పని చేద్దాం అని జెడ్పి చైర్మన్ డాక్టర్ తీగల అనిత హరినాథ్ రెడ్డి అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మీర్పేట్ జిల్లెల్ గుడా లోని కనకదుర్గ కన్వెన్షన్ హాల్లో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బూత్ స్థాయి ఆత్మీయ సమ్మేళన సమావేశానికి రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్పర్సన్ డాక్టర్ తీగల అనిత హరినాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తీగల అనిత రెడ్డి మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మన పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని గెలిపించుకోవాలంటే మనమందరం కష్టపడి పని చేయాలని బూత్ కమిటీ ఇన్చార్జులు, కార్యకర్తలు, వార్డ్ ఇన్చార్జిలు ఏకమై పార్టీని బలోపేతం చేయాలని కోరారు. పార్టీలో జాయిన్ అయిన కొత్త పాత కార్యకర్తలని కలుపుకొని పోవాలని ,రాహుల్ గాంధీ ప్రవేశపెట్టిన గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకు వెళ్లే బాధ్యత బూత్ కమిటీ ఇంచార్జి దే అని అన్నారు. మహిళలందరూ పార్టీ కోసం కష్టపడి పనిచేసే విధంగా ఉండాలని, పార్టీ కార్యక్రమాలకు హాజరుకావాలని పార్టీ పథకాలను విస్తృతంగా ప్రచారం చేసి ప్రజల్లోకి వెళ్లే విధంగా చూడాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ మహేశ్వరం ఎన్నికల ఇంచార్జ్ లునేరెళ్ల శారద ,నిజాముద్దీన్,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి ,మహేశ్వరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి బడంగ్పేట్ మేయర్ పారిజాత నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, మాది జెడ్పిటిసి నరేందర్ రెడ్డి, సిద్దాల పండు గౌడ్, కార్పొరేటర్లు సామిడి గోపాల్ రెడ్డి, అక్కి మాధవి, పద్మ భాస్కర్ రెడ్డి, అక్కి ఈశ్వర్ మాధవి, గజ్జల రామచంద్ర ప్రమీల యాదగిరి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com